



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★

నింగికేగిన ఉద్యమ కెరటం.. సురవరం

కష్టజీవుల పోరాట యోధుడు **06**

సంపుటి 08, సంచిక: 269 | శనివారం | 30-08-2025 | మహబూబ్‌నగర్ Published from: **Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar** పేజీలు: 12+8 | వెల రూ. 5.00




## జిఎస్‌టి సంస్కరణలతో రాష్ట్రాలకు నష్టం..

# పరిహారం చెల్లించండి

● ఐదు సంవత్సరాల పాటు ఇవ్వాలని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు డిమాండ్
● ఏటా రూ. 2 లక్షల కోట్ల ఆదాయం నష్టపోయే ప్రమాదముందని ఆర్థికమంత్రుల తీవ్ర ఆవేదన

**న్యూఢిల్లీ :** కేంద్రం ప్రవేశపెట్టిన జిఎస్‌టి సంస్కరణల ప్రతిపాదన వల్ల సంవత్సరానికి రూ.2 లక్షల కోట్ల ఆదాయం నష్టపోయే ప్రమాదముందని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాయి. దీనికి ఐదు సంవత్సరాల పాటు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశాయి. హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కర్ణాటక, కేరళ, పంజాబ్, తమిళనాడు, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ ఎనిమిది ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల మంత్రులు పన్ను రేటు తగ్గింపు తర్వాత వ్యాపారాలు లాభదాయకంగా మారకుండా నిరోధించడానికి, ప్రయోజనాలు సామాన్యులకు చేరేలా ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుత పన్ను రేటును కొనసాగించడానికి ప్రతిపాదిత 40 శాతం రేటుతో పాటు విలాసవంతమైన వస్తువులపై అదనపు సుంకం విధించాలని రాష్ట్రాలు సూచించాయి. ఈ లెవీ నుండి వచ్చే ఆదాయాన్ని రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలని తెలిపాయి. ఈ 8 రాష్ట్రాలు సెప్టెంబర్ 3, 4 తేదీలలో జరిగే సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రి అధ్యక్షతన మరియు అన్ని రాష్ట్ర మంత్రులతో కూడిన జీఎస్టీ కౌన్సిల్ ముందు తమ ప్రతిపాదనలను సమర్పించనున్నాయి. ప్రస్తుత 5, 12, 18, 28 శాతం 4 స్లాబ్ నిర్మాణం కాకుండా, జిఎస్‌టిని 5, 18 శాతం 2టైర్ పన్ను నిర్మాణంగా మార్చాలని కేంద్రం ప్రతిపాదించింది. అంతేకాకుండా పరిహార సెస్సు కూడా ఉంటుంది. కేంద్రం ప్రతిపాదన ప్రకారం... వస్తువులు, సేవలను మెరిట్, స్టాండర్డ్‌గా వర్గీకరిస్తారు. 5, 18 శాతం పన్ను విధిస్తారు. అల్ట్రాలగ్జరీ వస్తువులు వంటి కొన్ని ఎంపిక చేసిన వస్తువులకు 40 శాతం స్లాబ్ ప్రతిపాదించబడింది. రేటు హేతుబద్ధీకరణ కారణంగా ఆదాయ నష్టం అంచనాను కేంద్రం ఇవ్వలేదు. ఎనిమిది రాష్ట్రాల మంత్రుల సమావేశం తర్వాత వారు విలేకరులతో మాట్లాడారు. కర్ణాటక ఆర్థిక మంత్రి కృష్ణ బైరే గౌడ మాట్లాడుతూ ప్రతి రాష్ట్రం దాని ప్రస్తుత వస్తువులు, సేవల పన్ను (జిఎస్‌టి) ఆదాయంలో 15–20 శాతం కోల్పోతుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. రేటు తగ్గింపు తర్వాత పన్ను ఆదాయ వృద్ధి పెరుగుతుందనే వాదనను తోసిపుచ్చారు. '20 శాతం జిఎస్‌టి ఆదాయ నష్టం దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక నిర్మాణాన్ని తీవ్రంగా అస్థిరపరుస్తుంది' అని బైరే గౌడ తరువాయి 2లో

### జిఎస్‌టి రేటు హేతుబద్ధీకరణతో తెలంగాణకు రూ.7వేల కోట్లు నష్టం

జిఎస్‌టి ఆదాయంలో దాదాపు 15శాతం : డిప్యూటీ సిఎం భట్టి

ప్రజాపక్షం/హైదరాబాద్

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రతి రాష్ట్రం ముఖ్యమైనదేనని, సహకార సమాఖ్యవాద స్ఫూర్తితో కేంద్రం నేరుగా, లేదా కౌన్సిల్ ద్వారానైనా రాష్ట్రాలను సంప్రదించి ఉండాల్సిందని కానీ, అందుకు భిన్నంగా దురదృష్టవశాత్తు 'రేటు హేతుబద్ధీకరణ' ప్రకటన ఏకపక్షంగా జరిగిందని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రతిపాదిత 'రేటు హేతుబద్ధీకరణ' కారణంగా తెలంగాణ రాష్ట్రం కనీసం రూ.5,100 కోట్లు నష్టపోతుందనే అంచనా అని, విభజనతో పాటు, నష్టం దాదాపు రూ.7,000 కోట్లుగా ఉంటుందని, ఇది జిఎస్‌టి ఆదాయంలో దాదాపు 15 శాతమని, తద్వారా రాష్ట్ర ఆర్థిక తరువాయి 2లో

# నేటినుంచి అసెంబ్లీ



● వర్షాకాల సమావేశాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై స్పీకర్, చైర్మన్ సమీక్ష ● సభలు సజావుగా జరిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సహకరించాలని గడ్డం ప్రసాద్‌కుమార్, గుత్తా సుఖేందర్‌రెడ్డి విజ్ఞప్తి

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉభయ సభల సమావేశాల నిర్వాహణ, భద్రతా ఏర్పాట్లపై తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. శాసన సభ భవనంలోని స్పీకర్ ఛాంబర్‌లో శుక్రవారం జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ లెజిస్లేటివ్ సెక్రటరీ డాక్టర్ వి.నరసింహా చార్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, జిఎడి సెక్రటరీ రఘునందన్ రావు, అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్) రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్) శివలింగయ్య, హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా, తరువాయి 2లో

## విద్యార్థులు, బోధనా సిబ్బందికి

# ఫేషియల్ రికగ్నిషన్ తప్పనిసరి

● విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు పెంచాలి ● ఒకే విభాగం పరిధిలోకి విద్యా శాఖ నిర్మాణాలు ● గ్రీన్ ఛానల్‌లో మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు
● విద్యా శాఖ సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి



ప్రజాపక్షం/హైదరాబాద్

పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని, విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషనల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నిషన్ తప్పనిసరి చేయాలని సిఎం ఆదేశించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు ప్రొఫెషనల్ విద్యా సంస్థల్లో లోటుపాట్లను అరికట్టవచ్చన్నారు. విద్యా శాఖపై ఐసిసిసిలో సిఎం ఎ.రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. విద్యా శాఖ పరిధిలో మౌలిక సదుపాయాల నిర్మాణాలను వివిధ విభాగాలు చేపట్టడం సరైంది కాదని, ఈ నిర్మాణాల నాణ్యతప్రమాణాలు, నిర్మాణ పర్యవేక్షణ, నిధుల మంజూరు, తరువాయి 2లో

## రెండురోజుల్లో రాష్ట్రానికి

# 21,325 మెట్రిక్ టన్నులు

● సెప్టెంబర్ మొదటివారంలో మరో 27,950 మెట్రిక్ టన్నుల యూరియా రాక
● రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి
● అదనపు యూరియా కేటాయించాలని కేంద్రమంత్రి నడ్డాకు లేఖ



ప్రజాపక్షం/హైదరాబాద్

రానున్న రెండు రోజులలో రాష్ట్రానికి ఐఎఫ్ఎఫ్‌సి ఒపుల్‌పూర్, ఎన్ఎఫ్ఎల్, ఎంసిఎఫ్ఎల్, క్రిబ్‌కో, సిఐఎల్, పిపిఎల్ కంపెనీల నుండి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. ఈ యూరియా రాష్ట్రంలోని గద్వాల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, వరంగల్, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లి ప్రాంతాలకు చేరుకుంటుందని, అక్కడి నుండి డిమాండ్ మేరకు జిల్లాలకు సరఫరా చేస్తామని వెల్లడించారు. సెప్టెంబర్ మొదటి వారంలోపు ఐపిఎల్, సిఐఎల్ కంపెనీల నుండి దామ్ర, గంగవరం, కరాయికల్ పోర్టుల ద్వారా మరో తరువాయి 2లో



## రాజ్యాంగ రక్షణకు పోరాటం

● ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కేందుకు యత్నిస్తున్న నిరంకుశ శక్తులను ప్రతిఘటించాలి
● రాహుల్ 'ఓట్ అధికార్ యాత్ర'లో సిపిఐ జాతీయ కార్యదర్శి అన్నీరాజా

**బెట్టియా :** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ బీహార్‌లో 'ఓట్ చోర్ గద్దీ ఛోడ్' అనే నినాదంతో చేపట్టిన 'ఓటర్ అధికార్ యాత్ర'కు అడుగడుగునా ప్రజలనుంచి ఆదరణ లభిస్తోంది. ఈ యాత్ర శుక్రవారం వెస్ట్ చంపారన్ జిల్లా కేంద్రం బెట్టియాకు చేరుకుంది. సిపిఐ జాతీయ కార్యదర్శి అన్నీ రాజా... తరువాయి 2లో

## భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక

● 43 అడుగులకు చేరిన వరద
● మరింత పెరిగే అవకాశం

ప్రజాపక్షం/భద్రాచలం

భద్రాచలం వద్ద గోదావరి వరద మళ్లీ పెరుగుతోంది. శుక్రవారం 43 అడుగులకు చేరుకోవడంతో అధికారులు మొదటి ప్రమాదహెచ్చరికను జారీ చేశారు. దీంతో గోదావరి పరీవాహక ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వరద పరిస్థితులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌తో ఫోన్‌లో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ప్రాణ, తరువాయి 12లో

## ఎసిబి వలలో 'రెవెన్యూ' తిమింగలాలు

● ఖిలావరంగల్ తహసీల్దార్‌కు రూ.5కోట్ల ఆస్తులున్నట్లు గుర్తింపు ● చల్లూరు పంచాయతీ కార్యదర్శి పట్టుబడటంతో టపాసులు పేల్చి గ్రామస్తులు సంబరాలు



ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ /వీణవంక

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులు దాడులు ఉధృతం చేస్తున్నా కొందరు ప్రభుత్వ అధికారులకు చీమకుట్టినట్లయినా లేదు. 'నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు' అన్న చందంగా తమ పనులకోసం సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లిన వారిని డబ్బు డిమాండ్‌చేస్తున్నారు. తాజాగా శుక్రవారం తరువాయి 12లో

## ప్రభుత్వ కార్యాలయాలు

# పైరవీకారుల అడ్డాలు



● సామాన్యుడికి దొరకని పరిష్కారం ● కాసులిస్తేనే పనులు ● ఆరు బయటే సెటిల్‌మెంట్లు
● ఎసిబికి చిక్కినా మారని తీరు

ప్రజాపక్షం/ ఖమ్మం


ప్రభుత్వ కార్యాలయాల్లో చేయి చాపడం ఈనాటిది కాకపోయినా నిరభ్యంతరమైన పనులను చేసేందుకు మాత్రం అప్పటి అధికార యంత్రాంగం వెనకడుగు వేసేది కాదు. సామాన్యుల బాధలను అడిగి తెలుసుకుని పరిష్కారం చూపేవారు. ఇక రాజకీయ నేతలు సైతం సామాన్యులకే దన్నుగా నిలిచే వారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పేద, మధ్యతరగతి ప్రజలకు సంబంధించిన పనుల పరిష్కారానికి జాప్యం జరుగుతుంటే ప్రజల పక్షాన అప్పటి నాయకులు వకాల్తా పుచ్చుకునే వారు. ఏదో ఒక రకంగా సామాన్యులకు న్యాయం చేసే వారు. కానీ ఇప్పుడు పరిస్థితి తారుమారైంది. అవినీతి అధికారులు, రాజకీయ పైరవీకారులు కలగలిసి పోయారు. ప్రజల దగ్గర పీల్చిపిప్పి చేసి అధికారులకు ముట్టజెప్పే ఓ తరం ఇప్పుడు రాజకీయాల్లో చెలామణి అవుతుంది. ప్రతి పనికి ఓ రేటు కట్టి దానిని బజాప్తగా అప్పగించడమే కొందరి రాజకీయ నాయకులకు పనిగా మారింది. ముఖ్యంగా అధికార పార్టీ నాయకులైతే ఇక కార్యాలయమే సాగిలపడుతుంది. ఈ నేపథ్యంలో తరువాయి 12లో

## భారత్‌లో జపాన్ భారీ పెట్టుబడులు



● షిగెరు ఇషిబాతో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు ● వచ్చే పదేళ్లలో 10 ట్రిలియన్ యన్‌లు పెట్టుబడులు పెట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని జపాన్ వెల్లడి

**టోక్యో:** భారత్‌లో భారీ పెట్టుబడులకు జపాన్ అంగీకారం తెలిపింది. జపాన్ ప్రధాని షిగెరు ఇషిబాతో శుక్రవారం భేటీ అయిన భారత ప్రధాని నరేంద్ర మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అనంతరం అధికారికంగా విడుదల చేసిన ఒక ప్రకటనలో భారత్‌లో పెట్టుబడుల అంశాన్ని జపాన్ ప్రస్తావించిది. వచ్చే పదేళ్ల కాలంలో 10 ట్రిలియన్ యన్‌లు (సుమారు రూ. 5,98,841 కోట్లు) పెట్టుబడులు పెట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్టు తెలిపింది. భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై అమెరికా 50 శాతం పన్నులు విధించిన నేపథ్యంలో, ఇషిబాతో మోదీ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. స్వేచ్ఛాయుతమైన, శాంతియుతమైన, గుణాత్మకమైన, నిబంధనలతో కూడిన ఇండో–పసిఫిక్‌ను ఇరు దేశాలు కోరుకుంటున్నాయని మోదీ పేర్కొన్నారు. చర్చలు అర్థవంతంగా జరిగాయని ఇషిబాతో సమావేశమైన తర్వాత విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. పది సంవత్సరాల రోడ్‌మ్యాప్ తయారైందని ఆయన అన్నారు. అత్యంత కీలకమైన ఖనిజాలు, రక్షణ, సాంకేతిక పరిజ్ఞానం వంటి వివిధ రంగాల్లో పరస్పర సహకారానికి ఇరు దేశాలు అంగీకరించాయని తెలిపారు. అనేక రంగాల్లో, ఇరు దేశాల మధ్య దశాబ్దాలుగా ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యం భవిష్యత్తులోనూ కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముంబయి–అహ్మదాబాద్ హైస్పీడ్ రైల్ ప్రాజెక్టు భారత్, జపాన్ దేశాల మధ్య జరిగే ఒప్పందాల్లో అత్యంత కీలకమని భారత ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సుమారు 7,000 కిలోమీటర్ల పొడవైన ఈ ప్రాజెక్టు తర్వాత, దేశంలో హైస్పీడ్ ప్యాసింజర్ రైలు సేవలు ఊపందుకుంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.





# ప్రపంచం
WORLD NEWS

## 18 మంది బంగ్లాదేశ్ విముక్తి ఉద్యమకారులకు జైలు

**ఢాకా:** బంగ్లాదేశ్ కోర్టు మొత్తం 18 మంది బంగ్లాదేశ్ విముక్తి ఉద్యమకారులకు జైలు శిక్ష విధించింది. 1971 పాకిస్తాన్ నుంచి విడిపోవడానికి అప్పటి తూర్పు పాకిస్తాన్‌లో ముజిబుర్ రెహమాన్ నేతృత్వంలో ఉద్యమం కొనసాగింది. బంగ్లాదేశ్ అవతరించిన తర్వాత ముజిబుర్ రెహమాన్ కుటుంబీకులే ఎక్కువ కాలం అధికారం చెలాయించారు. ఆయన కుమార్తె, ప్రధాని షేక్ హసీనా ఇటీవల ప్రజల తిరుగుబాటు కారణంగా పదవిని విడిచిపెట్టి, దేశం వదలి పరారైన విషయం తెలిసిందే. ఆమెతోపాటు, ఆమె సార్థ్యంలోని అవామీ లీగ్‌కు సంబంధించిన పలువురు నాయకులు, కార్యకర్తలను ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం అరెస్టు చేసి, వివిధ సెక్షన్ల కింద కేసులు పెట్టారు. కాగా, నాటి ఉద్యమంలో పాల్గొన్న 16 మందికి జైలు శిక్ష విధించిన కోర్టు, ఆ తర్వాత మరో ఇద్దరిని కూడా జైలుకు పంపింది. వీరందరిపైనా దేశద్రోహం, అరాచకవాదం వంటి సెక్షన్ల కింద కేసులు ఉన్నాయి. ఇప్పుడు జైలు శిక్ష పడిన వారిలో కనీసం ఆరుగురి వయసు 70 సంవత్సరాల కంటే ఎక్కువే.

## అంతర్గత వ్యవహారాల్లో జోక్యం తగదు


### అమెరికా సెనెటర్ల తైవాన్ పర్యటనపై చైనా ఆగ్రహం



**తైపీ:** అమెరికాకు చెందిన ఇద్దరు సెనెటర్లు తైవాన్ పర్యటనకు వెళ్లడంపై చైనా అభ్యంతరం వ్యక్తం చేసింది. తైవాన్ ద్వీపం తమదేనని, దీనిపై సర్వాధికారాలు తమవేనని పునరుద్ఘాటించింది. తమ ప్రమేయం లేకుండా తైపీతో అమెరికా చేసుకునే ఎలాంటి ఒప్పందాలకైనా విలువ ఉండదని స్పష్టం చేసింది. మిసిసిపి రిపబ్లికన్ సేనెట్ ఆర్మ్డ్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ రొజర్ వికర్, నెబ్రాస్కా రిపబ్లికన్ డెబ్ ఫిషర్ శుక్రవారం తైపీ చేరుకున్నారు. ప్రాంతీయ భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు వంటి పలు అంశాలపై తైవాన్ ఉన్నతస్థాయి నాయకులు, అధికారులతో సమావేశమై, పలు రంగాల్లో పరస్పర సహకారంపై ఒప్పందాలు కుదుర్చుకోనున్నారు. అయితే, ఈ పర్యటన తమ సార్వభౌమత్వానికి భంగం వాటిల్లేదిగా ఉందని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి గుఓ జియాకున్ వ్యాఖ్యానించారు.

తమ దేశ సమగ్రతకు, భూభాగ సంబంధిత హక్కులకు హాని కలిగించే ప్రయత్నమేనని అన్నారు. వేర్పాటు వాదులను రెచ్చగొట్టి, వారిని తప్పుతోవ పట్టించడమే అవుతుందని పేర్కొన్నారు. తైవాన్‌కు అస్త్రాలు సరఫరా చేసే అతిపెద్ద దేశం అమెరికా కావడం గమనార్హం. తైవాన్‌కు అత్యాధునిక ట్యాంకులు, వాయుసేన సంరక్షణ రాకెట్లు, ఆధునిక ఎఫ్ 16 జెట్ యుద్ధ విమానాలను అమెరికా సమకూర్చింది. ఇప్పుడు మరిన్ని రంగాల్లో తైవాన్‌తో ఒప్పందాలు కుదుర్చుకోనున్నట్టు వికర్, డెబ్‌ఫిషర్ తైపీ చేరుకోవడం చైనా ఆగ్రహానికి ప్రధాన కారణం.

## జిన్‌పింగ్‌తో రెండు పర్యాయాలు భేటీ కానున్న భారత ప్రధాని!




**బీజింగ్:** చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండు పర్యాయాలు సమావేశమై, ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరపనున్నారు. పిటిఐ కథనం ప్రకారం, షాంఘై కోపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సిఒ) శిఖరాగ్ర సమావేశానికి హాజరుకానున్న మోదీ, ఆ క్రమంలోనే జిన్‌పింగ్‌తో భేటీ అవుతారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న భారీ సుంకాలు, మొదలు పెట్టిన వాణిజ్య సుంకాలు అంతర్జాతీయంగా గందరగోళ పరిస్థితులు సృష్టిస్తున్న నేపథ్యంలో, మోదీ, జిన్‌పింగ్ భేటీ ఆసక్తి రేపుతున్నది.

రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక, ఆర్థిక సంబంధాలను మెరుగుపరచుకోవడం కోసం జరిగే వీరి చర్చలు ఫలవంతమైతే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఊతం దొరుకుతుందని అంటున్నారు. కాగా, ప్రస్తుతం జపాన్‌లో ఉన్న మోదీ, అక్కడి నుంచి శనివారం సాయంత్రానికి తియాంజిన్ (చైనా) చేరుకుంటారు. ఆదివారం మధ్యాహ్నం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యే అవకాశం ఉంది. అదే విధంగా, ఎస్‌సిఒ సమావేశం అధికారిక భోజనానికి ముందు మరోసారి వీరిద్దరు భేటీ ఉండవచ్చు. మోదీ సోమవారం ఎస్‌సిఒ సదస్సులో పాల్గొంటారు. ఆ క్రమంలోనే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మోదీ ద్వైపాక్షిక సమావేశం జరుగుతుంది. పది సభ్యదేశాలు ఉన్న ఎస్‌సిఒ ఒక రకంగా భారత్, చైనా సంబంధాలను బలోపేతం చేయడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తున్నది. ప్రత్యేకించి భారత్ ఉత్పత్తులపై అమెరికా 50 శాతం పన్నులు విధించిన నేపథ్యంలో, ఈ మోదీ, జిన్‌పింగ్ సమావేశం అత్యవసరంగా మారింది. కాగా, చైనాకు ప్రధాని మోదీ వెళ్లడం ఏడు సంవత్సరాల తర్వాత ఇదే మొదటిసారి. ఈ పర్యటన అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. అదే సమయంలో పుతిన్‌తోనూ మోదీ భేటీ కావడం ఆశాజనక పరిణామాలను ఊహించడానికి కారణమవుతున్నది. లడాఖ్‌లో పరస్పర దాడుల తర్వాత, మోదీ, జిన్‌పింగ్ పలు సందర్భాల్లో కలుసుకోవడంతో ఉద్రిక్తతలు తగ్గుతున్నాయి. గత ఏడాది బ్రిక్స్ సమావేశ సమద్వైటీ అయిన వీరిద్దరి చర్చలు సరిహద్దు వద్ద శాంతి స్థాపనకు మార్గాలను సుగమం చేసింది. ఇలావుంటే, ఎస్‌ఒసి సదస్సుకు 20 ఇతర దేశాల నేతలను కూడా ఆహ్వానించడంపైన కూడా చర్చ జరుగుతున్నది. అమెరికా విధిస్తున్న ఆంక్షల నేపథ్యంలో, బాధిత దేశాల మధ్య సయోధ్య అత్యవసరంగా మారిన తరుణంలో, ఇలాంటి సదస్సుల అవసరం ఉందని పరిశీలకులు అంటున్నారు. మొత్తం మీద భారత్, చైనా మధ్య ద్వైపక్షిక సంబంధాల మెరుగుకు ఎస్‌సిఒ సదస్సు వేదిక కానుంది.

## ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి భారత్ – చైనా కలిసి పనిచేయాలి

### భారత ప్రధాని నరేంద్ర మోదీ




**టోక్యో:** ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి భారత్, చైనా కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జపాన్ పర్యటనకలో భాగంగా 'ది యొమిరి షింబన్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ పరస్పర గౌరవం, నమ్మకం, సహకారం, సున్నితత్వం ఆధారంగా వ్యూహాత్మక, దీర్ఘకాలిక ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపర్చేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఇరుగుపొరుగు దేశాలైన భారత్, చైనా ప్రపంచంలోనే అతిపెద్ద దేశాల జాబితాలో ఉన్నాయని, వీటి మధ్య స్థిరమైన, స్నేహపూర్వక సంబంధాలు మరింత బలోపేతమైతే, ప్రాంతీయ, అంతర్జాతీయ శాంతి, అభివృద్ధిపై సానుకూల ప్రభావం పడుతుందని మోదీ పేర్కొన్నారు. చైనాతో సంబంధాలను మెరుగుపరచుకోవడానికి ఇప్పుడే ఎందుకు సానుకూల వైఖరి ప్రదర్శిస్తున్నారన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు, తాను ఇక్కడినుంచి తియాన్జిన్‌కు వెళ్లి షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నానని అన్నారు. ఇరు దేశాల మధ్య మైత్రీ సంబంధాలను పటిష్టం కావాల్సిన అవసరం ఉందన్నారు. గత ఏడాది కజాన్‌లో జిన్‌పింగ్‌తో సమావేశమైన తర్వాత ద్వైపాక్షిక సంబంధాలపై స్థిరమైన, సానుకూల పురోగతి చోటు చేసుకుందని తెలిపారు. ప్రపంచ ఆర్థిక శ్రేణిలో ప్రస్తుత అస్థిరత దృష్ట్యా, రెండు పెద్ద ఆర్థిక వ్యవస్థలుగా భారత్, చైనా కలిసి పనిచేయడం అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకి స్థిరత్వానికి అత్యంత కీలకమని మోదీ అన్నారు. భారత్ తన అభివృద్ధి సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వ్యూహాత్మక విషయాల్లో వివిధ దేశాలతో చర్చలు జరుపుతున్నదని తెలిపారు. చైనా వంటి దేశాలతో సంబంధాలు ఆర్థిక పరిపుష్టికి తోడ్పడతాయని పేర్కొన్నారు. మరో ప్రశ్నకు సమాధానమిస్తూ, భారత్, జపాన్ దేశాలు శాంతిని, అభివృద్ధిని, స్థిరత్వాన్ని, జాతీయ, ప్రాంతీయ సమగ్రతను గౌరవించే ఇండోపసిఫిక్ ఒప్పందాలకు కట్టుబడ్డాయని ప్రధాని అన్నారు. రష్యా, ఉక్రేన్ నాయకులతో ఇటీవల జరిపిన సంభాషణలపై అడిగిన ప్రశ్నపై స్పందిస్తూ, భారత సైద్ధాంతిక, మానవత్వ దృష్టిని ఇరు దేశాలు అభినందిస్తుంటాయని వ్యాఖ్యానించారు. పెరుగుతున్న ప్రపంచ దక్షిణభాగం ప్రాధాన్యతను గమనిస్తూ, 2030 నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించడం ద్వారా సమానత్వంతో కూడిన అంతర్జాతీయ సమాజాన్ని నిర్మించడానికి మార్గం ఏర్పడుతుందని మోదీ తెలిపారు.

గ్లోబల్ సౌత్ సభ్యులుగా, వారు ఎదుర్కొంటున్న సవాళ్లను బాగా అర్థం చేసుకుంటామని అన్నారు. బ్రిక్స్, క్వాడ్ వంటి వేదికలపై గ్లోబల్ సౌత్ ప్రయోజనాల కోసం భారత్ ప్రయత్నాలు చేసిందని మోదీ అన్నారు.

## పాకిస్తాన్ పంజాబ్ ప్రావిన్స్‌లో వరద బీభత్సం

### 22 మంది మృతి.. మునిగిపోయిన జనావాసాలు



**లాహోర్:** పాకిస్తాన్ పంజాబ్ ప్రావిన్స్‌లో వరద బీభత్సం కొనసాగుతున్నది. వరదనీటి కారణంగా లాహోర్ నగరంలో కనీసం 22 మంది మృతి చెందారని, తొమ్మిది నివాస ప్రాంతాలు నీట మునిగాయని అధికారులు శుక్రవారం ప్రకటించారు. కాగా, పంజాబ్ లో కనీసం 1,700 గ్రామాలు నీటి మునిగిపోయాయని, వేల ఎకరాల్లో ధాన్యం పంటలు ముంచిపోయాయని ప్రభుత్వం అధికారిక ప్రకటనలో తెలిపింది. విభిన్న సంస్థలకు చెందిన రెస్క్యూ బృందాలతోపాటు, సైన్యం కూడా రంగంలోకి దిగి, లక్షలాది మందిని రక్షించి, సురక్షిత ప్రాంతాలకు తీసుకువచ్చినట్టు ఆ ప్రకటనలో వివరించింది. అధికారిక ప్రకటనలను అనుసరించి, సట్లేజ్, రావి, చినాబ్ వంటి తూర్పు నదుల్లో తీవ్ర వరదలు చోటుచేసుకున్నాయి. రావి నది వరద నీరు లాహోర్‌లోని పలు ప్రాంతాల్లోకి ప్రవహించాయి. దీనితో రహదారులు మునిగిపోయాయి. వందలాది ఇళ్లు పూర్తిగా లేదా పాక్షికంగా ధ్వంసమయ్యాయి. ప్రస్తుతం రావి నదిలో వరదనీటి ప్రవాహం 220,000 క్యూసెక్స్‌గా ఉంది. కానీ ఈ నది డిజైన్ చేసిన సామర్థ్యం 2,50,000 క్యూసెక్స్ మాత్రమే. దీనితో లోతట్టు ప్రాంతాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయాందోళనలు పెరుగుతున్నాయి. భారత్‌లో రుతుపవనాలు, అల్పపీడనం వంటి కారణాలతో కురుస్తున్న భారీ వర్షాలకు నదులు పొంగిపొర్లుతున్నాయి. వీటిలో కొన్ని పాకిస్తాన్ మీదుగా ప్రవహిస్తాయి కాబట్టి, అక్కడి పలు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకున్నాయి.

## రూ.7వేల కోట్లు నష్టం

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీలోని కర్నాటక భవన్‌లో శుక్రవారం వివిధ రాష్ట్రాల సంప్రదింపుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క 15 కీలక అంశాలను సమావేశంలో ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న రేట్ల హేతుబద్ధీకరణకు మద్దతు ఇవ్వడానికి అందరూ సిద్ధంగా ఉన్నప్పటికీ,సంక్షేమ పథకాలపై ప్రతికూల ప్రభావం చూపే నష్టం విషయంలో తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయన్నారు. రాష్ట్రాలకు పన్ను విధించడంలో స్వేచ్ఛ లేనప్పుడు, అంతరాన్ని తగ్గించడానికి అదనపు ఆదాయానికి తగిన విధానాన్ని ప్రవేశపెట్టకపోతే ఆర్థిక భారం భారీగా ఉంటుందన్నారు. రాష్ట్రాల ఆదాయాలను రక్షించడం, సంక్షేమం, అభివృద్ధి, మౌలిక సదుపాయాల కార్యక్రమాలను కొనసాగించేలా తగిన పరిహార విధానాన్ని రూపొందించాలని సూచించారు. పన్ను తగ్గింపు / మినహాయింపు నిజంగా సమాజంలోని పేద, మధ్యతరగతి వర్గాల సమూహాలకు చేరేలా ఉండాలని భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు. రాష్ట్రాలకు ఆదాయం తగ్గుతుందని, దానికి పరిహారం చెల్లిస్తామని జిఎస్‌టి విధానాన్ని ప్రవేశపెట్టారని, ఐదు సంవత్సరాల కాలంలో జిఎస్‌టి ద్వారా ఆదాయాలు గణనీయంగా పెరుగుతాయని అంచనా వేశారని, తద్వారా పరిహార సెస్సును నిలిపివేయవచ్చు అని అన్నారు. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రమని, తెలంగాణకు చాలా నిధులు అవసరం. చాలా ఆకాంక్షలు ఉన్నాయని, తాము దశాబ్దాలుగా ఆందోళనకు దిగి, చివరకు ఒక ప్రత్యేక రాష్ట్రాన్ని పొందామని భట్టి వివరించారు. రాష్ట్రాన్ని బాగు చేయడానికి నిధులు అవసరమని, సరైన పన్ను విధించడం తో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి సహాయపడుతుందన్నారు. తెలంగాణ జిఎస్‌టి ఆదాయం 2024-25 వరకు 10 శాతం మాత్రమే సిఎజిఆర్‌ను సాధించినట్టు గుర్తించామని, కానీ ఇది వ్యాట్‌లో 18 శాతం సిఎజిఆర్‌గా ఉన్నదని భట్టి వివరించారు.ఈ సమావేశంలో భట్టి విక్రమార్కతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి కర్నాటక కృష్ణ బైరేగౌడ (రెవెన్యూ మంత్రి), పంజాబ్ హర్‌పాల్‌సింగ్ చీమా (ఆర్థిక మంత్రి), కేరళ కె.ఎన్. బాలగోపాల్ (ఆర్థిక మంత్రి), జార్ఖండ్ రాధాకృష్ణ కిషోర్ (ఆర్థిక మంత్రి), తమిళనాడు తంగం తెన్నరసు (ఆర్థిక మంత్రి), హిమాచల్‌ప్రదేశ్ రాజేష్ ధర్మాని (సాంకేతిక విద్యామంత్రి), పశ్చిమబెంగాల్ ఉజ్జయిని దత్తా (రెసిడెంట్ కమిషనర్) పాల్గొన్నారు.

**జిఎస్‌టి అమలుతో తెలంగాణకు తగ్గిన ఆదాయం**

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక చర్యల స్వేచ్ఛతో వ్యాట్‌ను కొనసాగించి ఉంటే 2024–25 సంవత్సరానికి ఆదాయం రూ.69,373 కోట్లు ఉండేదని, కానీ జిఎస్‌టి ద్వారా ఆదాయం రూ.42,443 కోట్లు మాత్రమే వచ్చిందని భట్టి విక్రమార్క వివరించారు. రాష్ట్ర సొంత పన్ను ఆదాయంలో జిఎస్‌టి వసూళ్లు 39 శాతమేనని, అందుకే జిఎస్‌టి రేట్లలో ఏవైనా తగ్గింపులు ఉంటే, కేంద్ర ప్రభుత్వం కంటే రాష్ట్ర ఆదాయంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆదాయంలో 80 శాతం కంటే ఎక్కువగా సంక్షేమ వ్యయం కోసమే ఉద్దేశించిందన్నారు. తెలంగాణలో విలాసవంతమైన వస్తువులపై సెస్ వాటా రాష్ట్రానికి వచ్చే జిఎస్‌టిలో 15 శాతం మాత్రమేనన్నారు. తెలంగాణ జిఎస్‌టి ,జిఎస్‌డిపి నిష్పత్తి 2022–23ఆర్థిక సంవత్సరంలో 3.07 శాతం నుండి 2024–25లో 2.58 శాతానికి క్రమంగా తగ్గుతోందని, 'రేటు హేతుబద్ధీకరణ' దీనిని మరింత తగ్గిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

**సెప్టెంబర్ 3న 'బ్రేక్‌ఫాస్ట్ సమావేశం' : భట్టి**

'జిఎస్‌టి రేట్ల హేతుబద్ధీకరణ' అంశంపైన సెప్టెంబర్ 3వ తేదీన న్యూఢిల్లీలోని తమిళనాడు భవన్‌లో బ్రేక్‌ఫాస్ట్ సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు భట్టి విక్రమార్క వెల్లడించారు. సమావేశనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పలు కీలక అంశాలపై చర్చించి, కేంద్రానికి నివేదిస్తామని, త్వరలోనే జరగబోయే జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాలను ప్రస్తావిస్తామని చెప్పారు. చాలా రాష్ట్రాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని, ఎన్‌డిఎ పాలిత రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొన్నదని, అందుకే కేంద్రం జిఎస్‌టి హేతుబద్ధీకరణ అంశంపై ఆలోచన చేసి, సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని వరదలకు సంబంధించి అంశంపైన త్వరలోనే కేంద్ర ప్రభుత్వానికి నివేదికను సమర్పించి, తగిన ఆర్థిక సాయాన్ని కోరుతామని భట్టి విక్రమార్క తెలిపారు.

## నేటినుంచి అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్, ఎడిజి (శాంతిభద్రతలు) మహేష్ భగవత్, అడిషనల్ సిపి విక్రమ్ సింగ్‌మాన్, సైబరాబాద్,రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ ఐజి కార్తికేయ, అసెంబ్లీ చీఫ్ మార్షల్ కరుణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ్‌రెడ్డితో పాటు పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలు సజావుగా జరగడానికి రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సహకారం అందించాలన్నారు. ఉభయ సభల సభ్యులు అడిగిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలన్నారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ మంత్రులకు, సభ్యులకు తగిన సమాచారం అందిస్తూ సహకరించాలన్నారు. శాసనసభ, శాసనమండలి సమావేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరగడానికి పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జనం జరుగుతున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే భారీ వర్షాలు కురిసి కొన్ని రూట్లలో రోడ్లు దెబ్బతిన్నాయని, ట్రాఫిక్ అధికారులు సమన్వయం చేసుకుని సభ్యులు సరైన సమయానికి సభకు చేరుకునే విధంగా సహకరించాలి. సభ జరుగుతున్న సమయంలో ధర్నాలు, ఆందోళనలు జరగకుండా ముందస్తుగానే సమాచారం అందుకుని అడ్డుకోవాలని, తద్వారా సమావేశాలు సజావుగా జరుగుతాయన్నారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ శాసనమండలి సమావేశాలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాలి. అవసరమైన నోడల్ అధికారులను, లైజనింగ్ ఆఫీసర్లను నియమించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రశ్నలకు వెంటనే సమాధానాలు పంపించాలన్నారు. చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు మాట్లాడుతూ సభ సజావుగా జరగడానికి, ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని, అన్ని శాఖలను సమన్వయం చేస్తూ అవసరమైన అధికారులను అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ సందర్భంగా పదవీకాలం పొడగింపు పొందిన చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావుకు స్పీకర్, చైర్మన్, డిప్యూటీ చైర్మన్‌లు శుభాకాంక్షలు తెలిపారు.

## ఫేషియల్ రికగ్నిషన్ తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)

జవాబుదారీతనానికి గానూ ఒకే విభాగం కింద ఉండాలన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ (ఈడబ్ల్యుడిసి) కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని సిఎం ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని, ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని సిఎం అన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సిఎం ఆదేశించారు. కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని, కంటైనర్లపై సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సిఎం తెలిపారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. 'అమ్మ ఆదర్శ పాఠశాలల' కింద పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులకు సంబంధించిన బిల్లులు తక్షణమే విడుదల చేయాలని సిఎం ఆదేశించారు. సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని బాలికలకు వివిధ అంశాలపై కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న వారిలో 90 శాతానికి పైగా బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీలే ఉన్నారని, ఈ విషయాన్ని నిర్ధారించేందుకు గత పదేళ్లలో ప్రభుత్వ విద్యాసంస్థలలో చదివిన వారి వివరాలపై నివేదిక రూపొందించాలని సిఎం ఆదేశించారు. సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సిఎం ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, సిఎం ఓఎస్‌డి వేముల శ్రీనివాసులు, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితారాణా, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ పాల్గొన్నారు.

## పరిహారం చెల్లించండి

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. రాష్ట్రాలకు 5 సంవత్సరాలు పరిహారం చెల్లించాలని, ఆదాయాలు స్థిరీకరించే వరకు దీనిని మరింత పొడిగించవచ్చని అన్నారు. జిఎస్‌టి అమలు చేసినప్పుడు ఆదాయతటస్థ రేటు (ఆర్‌ఎన్‌ఆర్) 14.4 శాతంగా ఉంది. కానీ తదుపరి పన్ను రేటు హేతుబద్ధీకరణ నికర పన్ను రేటును 11 శాతానికి తగ్గించిందని, జిఎస్‌టి రేట్లను, స్లాబ్‌లను తగ్గించాలనే కేంద్రం ప్రస్తుత ప్రతిపాదన నికర పన్ను రేటును 10 శాతానికి తగ్గిస్తుంది అని గౌడ చెప్పారు. జిఎస్‌టి ప్రవేశపెట్టిన సమయంలో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని, పెరిగిన ఆర్థిక కార్యకలాపాలు ఆదాయంలో పెరుగుదలకు దారితీస్తాయని ప్రస్తావించారని, కానీ గత 7–8 సంవత్సరాల జిఎస్‌టి థియరీ సిద్ధాంతాన్ని పూర్తిగా తప్పుగా నిరూపించిందన్నారు. ప్రతి రౌండ్‌లో రేటు తగ్గింపు ఫలితంగా అన్ని రాష్ట్రాలకు నికర ఆదాయ నష్టం జరిగిందన్నారు. సహేతుకమైన అంచనాలు ప్రతిపాదిత రేటు హేతుబద్ధీకరణ నుండి రూ. 1.52 లక్షల కోట్ల ఆదాయ నష్టాన్ని సూచిస్తాయని చెప్పారు. ఈ నష్టంలో 71 శాతం రాష్ట్రాలు భరిస్తాయని గౌడ పేర్కొన్నారు. రాష్ట్రాల ఆదాయ ప్రయోజనాలను కాపాడుకోవాలని సూచించారు. 'రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలకు తీవ్రమైన నష్టం జరిగితే, ప్రజలు ప్రభావితమవుతారు. అభివృద్ధి పనులు ప్రభావితమవుతాయి. తగినంత ఆదాయం రాష్ట్ర స్వయంప్రతిపత్తిని కూడా దెబ్బతీస్తుంది' అని బైరే గౌడ అన్నారు. ప్రతిపాదిత జిఎస్‌టి రేటు హేతుబద్ధీకరణతో, తెలంగాణ ఏటా రూ. 7,000 కోట్లు కోల్పోతుందని అంచనా వేయబడిందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. కొత్త పన్ను చర్య వల్ల రాష్ట్రాలకు కలిగే నష్టాలకు తగిన పరిహారం చెల్లించాలని కేంద్రాన్ని కోరారు. హిమాచల్ ప్రదేశ్ సాంకేతిక విద్య మంత్రి రాజేష్ ధర్మాని మాట్లాడుతూ 'రేటు హేతుబద్ధీకరణ ప్రతిపాదనకు మేము అంగీకరిస్తున్నాము. కానీ మాకు కూడా పరిహారం చెల్లించాలి. పర్యావరణంపై ప్రతికూల ప్రభావం చూపే రెడ్ కేటగిరీ తయారీ కంపెనీలకు ప్రత్యేక స్లాబ్ ఉండాలి' అని ధర్మాని అన్నారు. కేరళ ఆర్థిక మంత్రి కె ఎన్ బాలగోపాల్ మాట్లాడుతూ రేటు హేతుబద్ధీకరణ జరగాలి కానీ రాష్ట్రాల ఆదాయం కాపాడలని, ప్రయోజనాలు సామాన్యులకు చేరాలన్నారు. పంజాబ్ ఆర్థిక మంత్రి హర్పాల్ సింగ్ చీమా కూడా లాభాపేక్షను గుర్తించడానికి ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా రేటు హేతుబద్ధీకరణ ప్రయోజనాలు సామాన్యులకు చేరుతాయని చెప్పారు. '2017లో జిఎస్‌టి అమలులోకి వచ్చినప్పటి నుండి పన్ను రేట్లను 15 సార్లు సవరించారు. కానీ అన్ని రాష్ట్రాలు ఆదాయ నష్టాన్ని ఎదుర్కొంటున్నాయి' అని చీమా అన్నారు. తమిళనాడు ఆర్థిక మంత్రి తంగం తెన్నరసు హేతుబద్ధీకరణ ప్రక్రియ వల్ల కలిగే నష్టాలకు అన్ని రాష్ట్రాలకు పరిహారం ఇవ్వాలన్నారు. రాష్ట్రాల ఆదాయ వృద్ధిని కాపాడుకోవాలన్నారు. సెప్టెంబర్ 2న మళ్లీ సమావేశమయ్యే ఎనిమిది రాష్ట్రాలు, ఆదాయ రక్షణను లెక్కించడానికి బేస్ సంవత్సరాన్ని 2024–25గా నిర్ణయించాలనిష రాష్ట్రాల ఆదాయాలను ఏటా 14 శాతంగా రక్షించాలని డిమాండ్ చేశాయి. ఇది గత 3 సంవత్సరాల సగటు వృద్ధి రేటు. 'ప్రతిపాదిత అదనపు లెవీ విధించిన తర్వాత కూడా లోటు ఉంటే, కేంద్ర ప్రభుత్వం అదనపు లెవీ భవిష్యత్తు రసీదులకు వ్యతిరేకంగా సెక్యూర్ చేయబడిన రుణాలను సేకరించాలి' అని రాష్ట్రాల ప్రతిపాదన పేర్కొంది.

## 21,325 మెట్రిక్ టన్నులు

(మొదటి పేజీ తరువాయి)

27,950 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని, ఈ యూరియాను ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్‌నగర్, గజ్వేల్, జగిత్యాల, నాగిరెడ్డిపల్లి ప్రాంతాలకు చేరుకోనుందని మంత్రి వివరించారు.

**అదనంగా 2.38 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించండి: కేంద్ర మంత్రి నడ్డాకు మంత్రి తుమ్మల లేఖ...**

రైతుల అవసరాలను తీర్చే విధంగా సెప్టెంబర్‌లో అదనపు యూరియాను తక్షణమే కేటాయించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంత్రి తుమ్మల కేంద్రమంత్రి నడ్డాకు శుక్రవారం లేఖ రాశారు. వరి పంటకు మొదటి, రెండవ విడతల యూరియా వేస్తున్నారని, త్వరలో మూడవ విడతతో పాటు ఎం.ఒపి వాడకం కూడా ప్రారంభమవుతుందని ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో కేవలం వరి పంటకే సెప్టెంబర్ నెలలో 2.81 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందన్నారు. ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు రాష్ట్రానికి 2.38 లక్షల మెట్రిక్ టన్నుల లోటు ఏర్పడిందని వివరించారు. ఈ లోటు రైతులపై తీవ్ర ప్రభావాన్ని చూపిందని, ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న యూరియా స్టాక్ కేవలం 30,000 మెట్రిక్ టన్నులు మాత్రమేనని, రోజుకు 9,000 నుండి 11,000 మెట్రిక్ టన్నుల వరకు అమ్ముతున్నారని మంత్రి తుమ్మల వివరించారు. కేంద్ర ఎరువుల శాఖ రాష్ట్రానికి అదనంగా 2.38 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించాలని, అలాగే సెప్టెంబర్ నెలకు ఇప్పటికే ఆమోదించిన 1.50 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరాకు తోడుగా అదనపు కేటాయింపును మంజూరు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కేంద్ర మంత్రిని విజ్ఞప్తి చేశారు. కాకినాడ పోర్టుకు చేరనున్న ఒబిఇ లోటస్, నౌకలోని 47,500 మెట్రిక్ టన్నులు, గంగవరం పోర్టుకు చేరనున్న రెండు నౌకల (ఎంవిఎఎం ఒషియన్ ఫ్రైట్ 45,000 మెట్రిక్ టన్నులు, మెగ్డా 44,000 ఎం.టి) నుండి 20,000 మెట్రిక్ టన్నుల యూరియా చొప్పున రాష్ట్రానికి మంజూరు చేయాలని కోరారు.


## రాజ్యాంగ రక్షణకు పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ గాంధీ, బీహార్ అసెంబ్లీలో ప్రతిపక్షనేత తేజస్వీ యాదవ్, వీఐపీ నాయకుడు ముకేశ్ సహాని, కాంగ్రెస్ బీహార్ అధ్యక్షుడు రాజేష్ రామ్‌లతో కలిసి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనీరాజా మాట్లాడుతూ... ఈ యాత్ర రాజ్యాంగాన్ని రక్షించడానికి, ఓటు హక్కును కాపాడుకోవడానికి, మన ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కడానికి ప్రయత్నిస్తున్న నిరంకుశ శక్తులను ప్రతిఘటించడానికి ఒక పోరాటమని పేర్కొన్నారు. ఈ యాత్ర ద్వారా ప్రజాస్వామ్యం, ప్రజల హక్కులను కాపాడాలనే పిలుపును ముందుకు తీసుకువెళుతున్నామన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, ఎన్నికల సంఘం తీరును తప్పుబడుతూ రాహుల్ గాంధీ ఓటర్ అధికార్ యాత్రను చేపట్టిన సంగతి తెలిసిందే. ఈనెల 17న ప్రారంభమైన యాత్ర.. 16 రోజుల పాటు 1,300కి.మీ మేర సాగనుంది. వచ్చే నెల 1న పట్నాలో నిర్వహించే భారీ సభతో ముగుస్తుంది.

## శభాష్ అగ్నిమాపక శాఖ..

### మూడు రోజుల నుంచి నీళ్లలోనే విధులు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల మూడు రోజుల నుంచి అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది సహాయ చర్యల్లో నిమగ్నమయ్యారు. వీరి సేవలను ప్రత్యక్షంగా చూసిన ప్రజలు శభాష్ అంటూ కొనియాడారు. రాత్రిబవళ్లు అధికారులు, సిబ్బంది నీళ్లలోనే ఉండి విధులు నిర్వహిస్తున్నారని తెలంగాణ అగ్నిమాపక శాఖ డిజి వై.నాగిరెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలోని ఆరు జిల్లాలు కామారెడ్డి, మెదక్, నిజామాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేటలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. నదులు, వాగులు, నీటిపారుదల చెరువులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రాజెక్టుల నుండి బ్యాక్ వాటర్స్ రావడం, కొన్ని చెరువులు తెగిపోవడం వల్ల ఈ జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాలు, వ్యవసాయ క్షేత్ర ఇసుక నివాస కాలనీలు ముంపునకు గురయ్యాయి. వరదల కారణంగా వంతెనలు మరియు రోడ్లు తెగిపోయాయి, ప్రభావిత ప్రాంతాలకు చేరుకోవడం కష్టమైంది. ఈ ప్రాంతాల్లోని ప్రజల ప్రాణాలను, ఆస్తులను రక్షించడానికి, తెలంగాణ అగ్నిమాప, విపత్తు ప్రతిస్పందన విభాగం పరిస్థితిని పరిష్కరించడానికి గరిష్టంగా అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించిందని నాగిరెడ్డి తెలిపారు. రైతులు, గొర్రెల కాపరులు, విద్యార్థులు, నివాసితులు, అధికారులు, పిల్లలు, వృద్ధులు మరియు గర్భిణులు, పశువులు వంటి వివిధ రంగాలకు చెందిన 1,646 మంది వరద బాధితులను వివిధ జిల్లాల్లో 31 వేర్వేరు సహాయ చర్యలలో ఈ వరదల నుండి రక్షించామని తెలిపారు. కామారెడ్డి పట్టణంలోని జిఆర్ కాలనీ, పరిసర ప్రాంతాలలో చిక్కుకున్న ప్రతి ఒక్కరినీ చేరుకోవడానికి అగ్నిమాపక శాఖ సిబ్బంది అన్ని అవకాశాలను ధైర్యంగా ఎదుర్కొన్నామన్నారు.



# జనరల్
STATE & REGIONAL NEWS



మిలాద్ ఉన్ నబీ సందర్భంగా పురాతన మసీదులు, దర్గాలను అలంకరించాలని, ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని సిఎం ఎ.రేవంత్‌రెడ్డిని హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఒవైసి, ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఓవైసి, మర్కజీ మిలాద్ జులూస్ కమిటీ సభ్యులు కలిసి విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 14న రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలకు అనుమతి ఇవ్వాలని కోరిన కమిటీ సభ్యులు.

## తెలంగాణ క్రీడా కార్యక్రమాలు
# దేశానికే మార్గదర్శకం



### మంత్రి వాకిటి శ్రీహరి ఉద్బోధ
### క్రీడాకారులకు నగదు పురస్కారాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ క్రీడా కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలవాలని.. భారత క్రీడలకు చిరస్థాయిగా ప్రేరణ నిచ్చిన మహానుభావుడు ధ్యాన్ చంద్ స్ఫూర్తితో క్రీడా సమాజం ముందుకెళ్లాలని తెలంగాణ రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో శుక్రవారం జరిగిన జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో ఒలంపిక్స్ క్రీడలు నిర్వహించడమే కాదు ఒలంపిక్స్ పతకాలు సాధించడంలో కూడా తెలంగాణ క్రీడాకారులు ముందుండాలని మంత్రి అన్నారు. నూతన క్రీడా విధానం ఇస్తున్న ప్రోత్సాహంతో క్రీడాకారులు తమ ప్రతిభను చాటి తెలంగాణ రాష్ట్రానికి వన్నె తేవాలని ఆయన కోరారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రం నిర్వహించనంత ఘనంగా తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది రోజులపాటు, అత్యంత ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు నిర్వహించి క్రీడాస్ఫూర్తిని చాటుతున్న తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుతున్నాయని అన్నారు. ఒక ఏడాదికాలంలోనే అనేక క్రీడా కార్యక్రమాలు నిర్వహించి క్రీడా విధానం ప్రకటించి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్రంగా తెలంగాణను క్రీడా ప్రముఖులు ప్రశంసిస్తున్నారని ఆయన తెలిపారు. మరిన్ని క్రీడా కార్యక్రమాలతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ క్రీడాభివృద్ధికి దోహదం చేస్తుందని ఆయన తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఎపి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోనే వినూత్నమైన విభిన్నమైన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, హైదరాబాద్ నగరంలోనే కాకుండా అన్ని జిల్లా కేంద్రాల్లో క్రీడా శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయని 41 మంది క్రీడాకారులకు రూ.ఒక కోటి 29 లక్షల వరకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. వరల్డ్ ఆర్చరీ అండర్ 21 బంగారు పతకం సాధించిన చికితా తానిపర్తికి రూ.5 లక్షల నగదు పురస్కారాన్ని, పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిని శృతికి ఐదు లక్షల రూపాయల నగదు పురస్కారాన్ని షూటింగ్ క్రీడాకారిని ఇషా సింగ్‌కు రూ.4 లక్షల నగదు పురస్కారాన్ని పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిని తుడి శ్రీ చందనకు రూ.5 లక్షల నగదు పురస్కారాన్ని ఇండియన్ క్రికెట్ టీం ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్‌కు రూ.5 లక్షల నగదు పురస్కారాన్ని, జులై 2025 సౌత్ కొరియా జీ చైన్‌లో జరిగిన 20వ ఆసియన్ రోలర్ స్కేటింగ్ సీనియర్ ఛాంపియన్ షిప్‌లో పతకాలు సాధించిన తేజేష్, కాంతి శ్రీ, శ్రియా మురళి, ఎండూరు ఆకాంక్ష, చలంచర్ల జోహిత్, జియా జయేష్ పటేల్, రక్షిత్ మురళి ఎండూరు సంచిత చౌదరి, ప్రతీక్‌లకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల నగదు పురస్కారాలను అందజేశారు. జూనియర్ ఓల్డ్ కెన్యా లో జరిగిన జూనియర్ వరల్డ్ రోల్‌బాల్ పోటీలో నెగ్గిన ఎం. శ్రీశాంకు రూ.5 లక్షలు, రూరల్ స్కేటింగ్‌లో మాకన్ సౌరవ్ సింగ్, ఆర్. కావ్యశ్రీలకు రూ.4 లక్షల చొప్పున నగదు పురస్కారాలను, మోక్షిత్ రామ్‌రెడ్డికి రూ.2 లక్షల నగదు పురస్కారాన్ని, ఉమెన్స్ సాఫ్ట్‌బాల్ ఆసియా కప్‌లో పాల్గొన్న ప్రవల్లికకు రూ.2లక్షలు, రోలర్ స్కేటింగ్ క్రీడాకారిని నయనశ్రీకి రూ.75 వేల పురస్కారం, షూటింగ్ క్రీడాకారుడు లీలా ప్రసాద్ రాజుకు రూ.75 వేలు నగదు పురస్కారం, షూటింగ్ క్రీడాకారిని కర్ణికకు రూ.50 వేల నగదు పురస్కారం, చెస్ క్రీడాకారులు శివంశికకు రూ.50 వేల నగదు పురస్కారం, చెస్ క్రీడాకారుడు ఆకాశకు రూ.75 వేల నగదు పురస్కారం అందజేశారు.

## పారదర్శక పాలన కోసమే
# సమాచార హక్కు చట్టం





### ఆర్‌టిఐ కమిషనర్‌లు బోరెడ్డి అయోధ్యరెడ్డి, పివి శ్రీనివాస్‌రావు

**ప్రజాపక్షం/వరంగల్ :** ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికార యంత్రాంగంలో జవాబుదారీతనమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్‌లు బోరెడ్డి అయోధ్యరెడ్డి, పీవీ శ్రీనివాసరావులు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం 2005పై రాష్ట్ర సమాచార కమిషన్ ఆధ్వర్యంలో పిఐఓ అప్పిలేట్ అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి విచ్చేసిన రాష్ట్ర సమాచార కమిషనర్లకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యుఎంసీ కమిషనర్ చాహేత్ బాజ్‌పాయి, డీసీపీలు షేక్ సలీమా, అంకిత్ కుమార్‌లు పూలమొక్కలు, పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర సమాచార కమిషనర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలో వారు మొక్కలు నాటారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పీవీ శ్రీనివాసరావులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పౌరులకు పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన అందించడంలో కీలకమైన సాధనమని తెలిపారు. అవినీతి నిర్మూలనే లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. ఇందులోని అంశాలపై అధికారులు సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఆర్‌టిఐ దరఖాస్తులు, ఫిర్యాదులు తక్కువ అందిన జిల్లాల్లో వరంగల్ జిల్లా ఒకటన్నారు. పీఐవో అధికారులు ప్రజలకు సకాలంలో పూర్తి సమాచారాన్ని అందించాలని సూచించారు. ఆర్టీఐ దరఖాస్తుల పరిష్కారం ఆలస్యం కాకుండా, చట్టంలో ఉన్న సమయపరిమితి లోపల సమాధానమివ్వాలని ఆదేశించారు. గత మూడు సంవత్సరాల నుండి 17వేల ఆర్‌టిఐ కేసులో పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లాల పర్యటనలు చేపట్టి కేసులను అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతోందన్నారు. ఆర్‌టిఐ చట్టాన్ని సక్రమంగా అమలు చేస్తే అవినీతి తగ్గిపోతుందని, ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. అన్ని శాఖల అధికారులు 41బి, సిటిజన్ చార్టర్‌ను పక్కాగా అమలు చేస్తే సమస్యలు తగ్గుతాయి అన్నారు. జిల్లాస్థాయిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి అధికారులకు చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యేలా అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఆర్‌టిఐ యాక్ట్‌లో 31 సెక్షన్లు 6 చాప్టర్లు ఉన్నాయని, సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్క అధికారి అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం సమాచార హక్కు చట్టంపై పిఐఓ, జిల్లా అధికారుల నుండి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కరణ, పెండింగ్ గురించి తెలుసుకొని, పిఐఓ, అధికారులలో ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కమిషనర్లను వరంగల్ ప్రఖ్యాతి గాంచిన చేనేత దర్రి బహుకరించి శాలువ, మెమొంటోలతో సన్మానించారు. జిడబ్ల్యుఎంసీ కమిషనర్ చాహేత్ బాజ్‌పాయి, డిసిపి షేక్ సలిమా, అంకిత్ కుమార్‌లు శాలువాలతో సత్కరించారు. సమావేశ అనంతరం పెండింగ్‌లో ఉన్న ఆర్‌టిఐ దరఖాస్తులపై ఆర్‌టిఐ కమిషనర్లు విచారణ నిర్వహించారు. సంబంధిత పీఐవో అధికారులు, దరఖాస్తుదారుల నుండి వివరాలు స్వీకరించి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ శుభం, డిఆర్‌ఓ విజయలక్ష్మి, ఆర్డిఓలు, వివిధ శాఖల పిఐఓలు, అప్పిలేట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



భద్రకాళి ప్రొడక్షన్స్ తరపున సిఎం సహాయనిధికి రూ.10 లక్షల విరాళాన్ని సినీ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా, ప్రణయ్‌రెడ్డి వంగాలు శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి అందజేశారు.


**తెలంగాణ ప్రభుత్వం**
**రెవెన్యూ (భూసేకరణ) శాఖ**

**ఫారం-C**
**నోటిఫికేషన్**

(10ఎ మినహాయింపు ఇవ్వబడిన చట్టంలోని సెక్షన్ 11 క్రింద) (రూల్ 6/12 చూడండి)

గెజిట్ నెం. GHMC-13 తేది: 25-06-2025
నెం. సి/332/2025 తేది: 25-06-2025

రంగారెడ్డి జిల్లాలోని శేరిలింగంపల్లి మండలం, గచ్చిబౌలి గ్రామంలో మొత్తం 5430.75 చ.గజాల విస్తీర్ణం గల భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా, హెచ్.సిటీ ప్రతిపాదిత 65.0 మీ మరియు 36.0 మీ. వెడల్పు రోడ్డు క్రింద IIIT జంక్షన్ వద్ద ప్రతిపాదిత మల్టీలెవల్ ఫ్లైఓవర్ నిర్మాణం కొరకు రివైజ్డ్ జంక్షన్ ఇంప్రూవ్‌మెంట్ ప్లాన్ కొరకు అవసరమై ఉన్నదని తెలంగాణ ప్రభుత్వం/స్పెషల్ కలెక్టర్ (భూ.సే.) మరియు కమిషనర్, GHMC వారు భావిస్తున్నారు.

అందువలన రంగారెడ్డి జిల్లాలోని శేరిలింగంపల్లి మండలం, గచ్చిబౌలి గ్రామంలోని కొంచెం హెచ్చుతగ్గులతో 5430.75 చ.గజాల ప్రామాణిక కొలతలుగల భూమి పై సదరు ప్రాజెక్టు కొరకు అవసరమై ఉన్నదని ప్రకటించడమైనది. సేకరణ కొరకు ప్రతిపాదించబడిన భూమి యొక్క సవివరమైన వివరణ దిగువ ఇవ్వబడినది.

| క్రమ సంఖ్య | సర్వే నెంబర్ | [illegible] | [illegible] | [illegible] | ప్రయోజనం గల వ్యక్తి పేరు మరియు చిరునామా | సరిహద్దులు | | | | చెట్లు | | కట్టడాలు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | రకము | సంఖ్య | రకము | [illegible] |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | ప్లాట్ నెం.2, సర్వే.నెం 124 &125 | - | - | 316.67 | శ్రీ చింతమనేని వెంకటశివ రామకృష్ణప్రసాద్ | | | | | - | - | - | - |
| 2 | ప్లాట్ నెం.3, సర్వే.నెం 124 &125 | - | - | 316.67 | శ్రీమతి వెల్లంకి దేవకి దేవి భర్త: భరద్వాజ రావు | | | | | - | - | - | - |
| 3 | ప్లాట్ నెం.158, సర్వే.నెం 124 &125 | - | - | 316.66 | శ్రీమతి ఝాన్సీ | స్కెచ్ ప్రకారం | | | | - | - | - | - |
| 4 | బిట్‌నెం.1 సర్వే.నెం 124 | - | - | 1124.44 | శ్రీ కె. శ్రీనివాస్ రావు తండ్రి: కె. పుల్లయ్య చౌదరి | | | | | - | - | - | - |
| 5 | ఖాళీస్థలం సర్వే.నెం 124/పార్ట్ | - | - | 440.33 | శ్రీ జి. రమణయ్య నాయుడు, తండ్రి: కీ.శే. వెంకటయ్య నాయుడు | | | | | - | - | - | - |
| 6 | బిట్‌నెం.4 సర్వే నెం. 124 | - | - | 446.88 | మెస్సర్స్ శ్రీ అగ్రి వెంచర్స్ ప్రై.లి., ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ అనిల్‌కుమార్ | | | | | - | - | - | - |
| 7 | ఖాళీస్థలం సర్వే.నెం 93 | - | - | 2227.59 | 1.శ్రీమతి కె. లక్ష్మిదేవి 2. శ్రీ కె. అరవింద్ రెడ్డి 3. శ్రీ కె. యం. అభిలాష్ రెడ్డి | | | | | - | - | - | - |
| 8 | ప్లాట్‌నెం.1/ HIG-A సర్వేనెం 181 | - | - | 89.44 | శ్రీ కె. కోమల వదన్ | | | | | - | - | - | - |
| 9 | ప్లాట్‌నెం.20/ HIG-A సర్వేనెం 181 | - | - | 152.07 | శ్రీ బువలీ మహబూబ్ | | | | | - | - | - | - |
| | | | మొత్తం | 5430.75 | | | | | | | | | |

భూసేకరణ, పునరుపాధి మరియు పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్టపరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (యాక్ట్ నం.21 ఆఫ్ 2017) ద్వారా సవరించబడిన విధంగా భూసేకరణ, పునరుపాధి మరియు పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్టపరిహారాన్ని పొందే హక్కుచట్టం, 2013లోని సెక్షన్ 11(1) (కేంద్ర చట్టం నం. 30/2013) నిబంధనల ప్రకారం సంబంధితులందరికీ తెలియజేయుటకు గాను ఈ ప్రకటన చేయడమైనది.

ఈ భూమి ప్లానును స్పెషల్ కలెక్టర్ (LA) & కమిషనర్ కార్యాలయం, GHMC, హైదరాబాద్లో ఏ పనిరోజునైనా కార్యాలయ పనివేళలలో తనిఖీ చేసుకోవచ్చును. సదరు చట్టంలోని సెక్షన్-12లో ఏర్పాటుచేసిన మరియు నిర్దిష్టపరిచిన విధంగా తమ పనిని తగువిధంగా నిర్వహించేందుకు భూమిలో ప్రవేశించి, సర్వేచేసి, ఏవేని భూమి స్థాయిలను తీసుకొనుటకు సబ్సాయిల్ త్రవ్వుటకు లేదా బోర్ వేయుటకు మరియు అవసరమైన అన్ని ఇతర చర్యలు తీసుకొనుటకు అధీకృత అధికారి అంటే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ, GHMC, హైదరాబాద్ వారికి మరియు వారి సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం/స్పెషల్ కలెక్టర్(LA) & కమిషనర్, GHMC, హైదరాబాద్-సహిత-సముచిత ప్రభుత్వం అధికారం ఇస్తోంది.

చట్టంలోని సెక్షన్ 11(4) క్రింద, స్పెషల్ కలెక్టర్ (LA) & కమిషనర్, GHMC, హైదరాబాద్ వారి ముందస్తు ఆమోదం లేకుండా అట్టి ప్రకటన ప్రచురణ తేదీ నుండి ఏ వ్యక్తి అట్టి భూమిపై ఎటువంటి వ్యవహారములు చేయరాదు లేదా వ్యవహారములకు కారణం కారాదు అంటే అమ్మకం/ కొనుగోలు మొ.నవి చేయరాదు లేదా అట్టి భూమిపై ఎటువంటి తాకట్టు రుణభారాలు కల్పించరాదు.

సేకరణకు అభ్యంతరాలు ఏవైనా ఉంటే మరియు నష్టపరిహారం కోసం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ప్రయోజనంగల/ ప్రభావిత వ్యక్తులందరు వారి క్లెయిములను చట్టంలోని సెక్షన్ 15 క్రింద ఏర్పాటుచేసిన విధంగా ఈ ప్రకటన ప్రచురణ తేదీనుండి 60 (అరవై రోజుల)లోగా భూమిలో ప్రయోజనం గలవారు స్పెషల్ కలెక్టర్ (LA) & కమిషనర్, GHMC, హైదరాబాద్ / అధీకృత అధికారి సమక్షంలో వాటిని దాఖలు చేయవచ్చును.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (LA), GHMC, హైదరాబాద్
సం/- స్పెషల్ కలెక్టర్ (LA) & కమిషనర్, GHMC, హైదరాబాద్

DIPR R.O.No. 336/LA/PP/ADVT/AGENCY/2025-26








భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మధ్యప్రదేశ్ 21వ రాష్ట్ర మహాసభల ప్రారంభాన్ని పురస్కరించుకుని శుక్రవారం గ్వాలియర్ జిల్లాలోని డబ్రా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సిపిఐ జాతీయ కార్యదర్శులు డా.కె.నారాయణ, గిరీష్ చంద్ర శర్మ, రాష్ట్ర కార్యదర్శి అరవింద్ శ్రీవాస్తవ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు హరిద్వార్ సింగ్, శైలేంద్ర శైలి, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. ర్యాలీ సందర్భంగా పట్టణంలోని కూడళ్లను పార్టీ జెండాలతో అలంకరించారు. సిపిఐ కార్యకర్తలు పార్టీ జెండాలను చేతబూని ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు.

## నేడు సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ



**ప్రజాపక్షం/హైదరాబాద్:** సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ మాజీ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ శనివారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించనున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జరగనున్న ఈ సంస్మరణ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హిమాచల్‌ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, సిపిఐ(ఎం) పోలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వి.రమణ, బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, రాష్ట్ర మంత్రులు, వివిధ రాజకీయ పార్టీల, వామపక్ష పార్టీల నాయకులు, మేధావులు హాజరు కానున్నారని సాంబశివరావు తెలిపారు. సభలో రాష్ట్ర వ్యాపితంగా ఉన్న పార్టీ శ్రేణులు, సురవరం సుధాకర్‌రెడ్డి అభిమానులు పాల్గొనాలని కూనంనేని సాంబశివరావు విజ్ఞప్తి చేశారు.

# బత్తాయి సాగు రైతులకు భారం

### రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్‌కు రైతుల మొర



**ప్రజాపక్షం/నిడమనూరు:** చీడ పీడలు అధిక పెట్టుబడులు అనుకూలించని వాతావరణం గిట్టుబాటు ధర లభించకపోవడం తదితర కారణాల మూలంగా బత్తాయి సాగు చేయడం భారంగా మారిందని రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డికి రైతులు మొరపెట్టుకున్నారు. శుక్రవారం రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మండల పరిధి ఎర్రబెల్లి గుంటుపల్లి తదితర గ్రామాలలో బత్తాయి తోటలను సందర్శించి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ నర్సరీలలో నాణ్యమైన బత్తాయి మొక్కలు లభించడం లేదని, నాటి బత్తాయి మొక్కలు చీడపీడలను తట్టుకోలేకపోతున్నాయని క్రిమిసంహారక మందులు కూడా పనిచేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బత్తాయి తోటలలో సాగుకు బిందు సేద్యానికి సబ్సిడీపై పరికరాలు అందజేయాలని, జిల్లాలో బత్తాయి మార్కెట్‌ని ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని రైతుల విజ్ఞప్తి చేశారు. దళారుల మూలంగా రైతులు గిట్టుబాటు ధర లభించక తలడిల్లుతున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు, బత్తాయికి గిట్టుబాటు ధర రాకపోవడంతో అనేక మంది రైతులు పండ్ల తోటలు పీకి వేసి వరి సాగు వైపు మొగ్గుచూపుతున్నారని రైతులు వివరించారు. రైతు సమస్యల్ని సావధానంగా విన్న రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ శనివారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే సమీక్ష సమావేశంలో నివేదికను ప్రభుత్వానికి సమర్పించి బత్తాయి రైతుల సమస్యల పరిష్కారానికి మార్గాన్ని సూచించడంతోపాటు రైతులకు గిట్టుబాటు ధర అందించే దిశలో ప్రయత్నాలు చేస్తామని ఆయన రైతులకు హామీ ఇవ్వడం జరిగింది. అంతకుముందు ఆయన మల్లెపల్లి వద్దగల ఉద్యాన పరిశోధన కేంద్రాన్ని సందర్శించి వచ్చారు. ఆయన వెంట రైతు కమిషన్ కమిటీ సభ్యులు జాయిన్ డైరెక్టర్ బాబు, జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారిని సుభాషిని, నిడమనూరు తాసిల్దార్ కృష్ణయ్య, వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు సరిత, వ్యవసాయ అధికారి ముని కృష్ణయ్య, మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు అంకతి సత్యం, బుసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉద్యానవన శాఖ అధికారులు అనంతరెడ్డి, మురళి, రిషిత, శ్వేత, విద్యాసాగర్, నసీమా, ఏఈఓ మహేష్, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం వైస్ చైర్మన్ సిరిగిరి శ్రీనివాసరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నూకల వెంకటరెడ్డి, రైతులు మోసాల శ్రీనివాస్, నరోత్తం రెడ్డి, మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఎక్స్‌గ్రేషియా విడుదల చేయాలి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** కల్లుగీత వృత్తిలో నిమగ్నమై వృత్తి నిర్వహణలో భాగంగా చెట్ల పైనుంచి పడి మరణించిన గీత వృత్తిదారుల కుటుంబాలకు, గాయపడిన వారికి సుమారు 700 మంది కుటుంబాలకు సుమారు రూ.13 కోట్ల ఎక్స్‌గ్రేషియా మంజూరై ఏడాది గడిచినప్పటికీ నేటి వరకు ఎక్స్‌గ్రేషియా అందించకపోవడం గర్హనీయమని గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రూ.13 కోట్ల ఎక్స్‌గ్రేషియా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మరణించిన కల్లు గీతవృత్తిదారుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాను రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచాలని ఆయన కోరారు. అర్హులైన వృత్తిదారులకు కాటమయ్య కిట్లను తక్షణమే అందించి గీత కార్మికులకు శిక్షణనిచ్చి ప్రమాదాల నుండి కాపాడానికి చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పిల్లలపై డిజిటల్ మాధ్యమాల ప్రభావం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** టిసాట్ ద్వారా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమం, పాఠశాల విద్యాశాఖ ఆధ్వరంలో పలు కార్యక్రమాలు నిర్వహించాలని చైల్డ్ రైట్స్ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీతాదయాకర్‌రెడ్డి అన్నారు. టిసాట్ సిఇఒ బోదనపల్లి వేణుగోపాల్‌రెడ్డిని చైల్డ్ రైట్స్ కమిషన్ చైర్‌పర్సన్, సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా సీతాదయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. పిల్లల కోసం కూడా ప్రత్యేకమైన కార్యక్రమాలు భవిష్యత్‌లో కమిషన్ నుండి టిశాట్ ద్వారా చేయనున్నామని తెలిపారు. డిజిటల్ మాధ్యమాల ప్రభావం పిల్లలపై చాలా ఉందని తెలిపారు. బాలలపై జరుగుతున్నా అఘాయిత్యాలు, సామాజిక దురాచారాలు, డిజిటల్ మీడియా ప్రభావం, జేజే యాక్ట్, ఇతర చట్టాల అవగాహన కల్పించడం కోసం కమిషన్ టిసాట్ ద్వారా పిల్లలకు, పిల్లల తల్లిదండ్రులకు చేరువయ్యే విధంగా కార్యక్రమాలు చేయనున్నట్లు చైల్డ్ రైట్స్ కమిషన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యులు వచన్ కుమార్, వందన గౌడ్, చందన, అపర్ణ, సరిత, ప్రేమలత అగర్వాల్ పాల్గొన్నారు.

# అత్యవసర విభాగాల మధ్య సమన్వయం అవశ్యం

### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**ప్రజాపక్షం/హైదరాబాద్:** గాంధీ, ఉస్మానియా, నిమ్స్, ఇతర ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్ల మధ్య సమన్వయం ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఆపరేషన్ల తర్వాత, చికిత్స మధ్యలో పేషెంట్లను డిశ్చార్జ్ చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్‌పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ఒక ఆస్పత్రిలో ఎమర్జెన్సీ వార్డులో పేషెంట్లు ఎక్కువగా ఉండి బెడ్స్ ఖాళీ లేకపోతే, ఆ పేషెంట్‌ను మరో ఆస్పత్రికి రిఫర్ చేసి, అక్కడ అడ్మిట్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, పేషెంట్‌ను రిఫర్ చేయడానికి ముందే అవసరమైన ప్రాథమిక చికిత్స అందించి, స్టేబుల్ చేయాలని సూచించారు. నిమ్స్ పేషెంట్లకు అందుతున్న వైద్య సేవలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో నిమ్స్ డైరెక్టర్ బీరప్ప తదితర ఉన్నతాధికారులతో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్స్‌లో చికిత్స, పేషెంట్లు, తదితర అంశాలను మంత్రి దామోదర రాజనర్సింహకు డాక్టర్ బీరప్ప వివరించారు. ఈ ఏడాది తొలి ఏడు నెల్లలో (జనవరి నుంచి జులై) 5 లక్షల 44 వేల మందికి వైద్య సేవలు అందించామని, ఇందులో సగానికిపైగా ఆరోగ్యశ్రీ, ఇజెహెచ్‌ఎస్ వంటి ప్రభుత్వ పథకాల కింద ఉచితంగా చికిత్స పొందినట్టు వివరించారు. మెరుగైన వైద్య సేవలు అందుతుండడంతో నిమ్స్‌కు వచ్చే పేషెంట్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని బీరప్ప వివరించారు. ఈ ఏడాది ఇప్పటికే వందకుపైగా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలు చేశామన్నారు. ప్రస్తుతం నిమ్స్ ఎమర్జెన్సీకి రోజుకు 80 నుంచి వంద మంది పేషెంట్లు వస్తున్నారని డైరెక్టర్ డాక్టర్ బీరప్ప వివరించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో నిమ్స్‌కు వస్తున్న పేషెంట్ల విషయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వీలైనంత త్వరగా పేషెంట్లను అడ్మిట్ చేసుకుని, ట్రీట్‌మెంట్ అందించాలని సూచించారు. ఎమర్జెన్సీ వార్డులో అవసరమైన చికిత్స అందించి, సంబంధిత వార్డుకు పేషెంట్‌ను షిఫ్ట్ చేయాలన్నారు. ఒక ఆస్పత్రి నుంచి మరో ఆస్పత్రికి పేషెంట్‌ను తరలించే సమయంలో ఆ పేషెంట్‌తో పాటు అవసరమైతే అంబులెన్స్‌లో ఒక డాక్టర్‌ను కూడా పంపించాలని మంత్రి సూచించారు. పేషెంట్ల అడ్మిషన్, రిఫరల్ విషయంలో డ్యూటీ డాక్టర్లు, ఆర్‌ఎంఒలు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జడ్ చొంగ్తూ, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, మెడికల్ ఎడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టర్ వాణి, ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారావు, డాక్టర్ వాణి తదితరులు పాల్గొన్నారు.


**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ :: ఎల్.బి.నగర్ సర్కిల్-4**

NIT No. 21/EEC-4/LBNR/GHMC/2025-26 షార్ట్ టెండర్ ప్రకటన తేది: 29.08.2025

**పని పేరు:** నిర్వహణ పనులు - 1 నెం.లు, **అంచనా విలువ:** రూ.2.90లక్షలు, **బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది/ ఆఖరి తేది & సమయం:** 30.08.2025న మ.03.00గం.ల నుండి 02.09.2025న మ.03.00గం.ల వరకు, **అధికారి పేరు & చిరునామా:** శ్రీ వి.కార్తీక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్.బి.నగర్ సర్కిల్-4, జిహెచ్ఎంసి. మొబైల్: 9701365519. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.telangana.gov.inలో చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్.బి.నగర్ సర్కిల్-4, జిహెచ్ఎంసి.

DIPR R.O. No. : 7291-PP/CL/ADVT/1/2025-26, Date: 29-08-2025



**మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం:: కల్వకుర్తి**
**నాగర్‌కర్నూల్ జిల్లా.**

టెండర్ నోటీసు నం. E1/W-2/UGD/Ganesh/GF/2025-26, 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ నోటీసు తేదీ: 29.08.2025

కల్వకుర్తి మున్సిపాలిటీలో జనరల్ ఫండ్ కింద (1) పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారమ్‌లో టెండర్లను ఆహ్వానించడమైనది.

| | |
|---|---|
| అంచనా విలువ | రూ.07.00 లక్షలు |
| పని పేరు | 2025-26 జనరల్ ఫండ్ కింద కల్వకుర్తి మున్సిపాలిటీలో గణేష్ విగ్రహ నిమజ్జనం కోసం ఎర్రకుంట ప్రాంగణంలో ఏర్పాటు |
| బిడ్ సమర్పణ ప్రారంభ తేదీ మరియు సమయం | 30.08.2025. ఉదయం 11:30 గంటలకు |
| బిడ్ సమర్పణ ముగింపు తేదీ మరియు సమయం | 02.09.2025 @ సాయంత్రం 04:30 గంటలకు |
| అంచనా విలువ | రూ.03.60 లక్షలు |
| పని పేరు | జనరల్ ఫండ్ 2025-26 కింద కల్వకుర్తి మున్సిపాలిటీలోని వార్డు నెం: 01 వద్ద విజయ్ హౌస్ నుండి హైడ్ పిడబ్ల్యుడి రోడ్డు వరకు అండర్ గ్రౌండ్ డ్రెయిన్ నిర్మాణం |
| బిడ్ సమర్పణ ప్రారంభ తేదీ మరియు సమయం | 30.08.2025. ఉదయం 11:30 గంటలకు |
| బిడ్ సమర్పణ ముగింపు తేదీ మరియు సమయం | 06.09.2025 సాయంత్రం 04:30 గంటలకు |

మరిన్ని వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా 'www.eprocurement.gov.in' లో చూడవచ్చు. బిడ్లను ఆహ్వానిస్తున్న అధికారి కమిషనర్, కల్వకుర్తి మున్సిపాలిటీ, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, సెల్ నంబర్: 9110540243, 7331109838.

సం/- కమిషనర్ కల్వకుర్తి మున్సిపాలిటీ

DIPR R.O. No. : 7276-PP/CL/ADVT/1/2025-26, Date: 29-08-2025



# జనరల్
STATE & REGIONAL NEWS

## పత్తి దిగుమతిపై సుంకం మినహాయింపు దుర్మార్గం : డా.సుధాకర్



ప్రజాపక్షం / ఖైరతాబాద్ : కేంద్రప్రభుత్వం పత్తి దిగుమతిపై సుంకం మినహాయింపు దుర్మార్గమని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నదని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) రాష్ట్ర కన్వీనర్ డా. డిడ్డి సుధాకర్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ లిబర్టీలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ట్రంప్ దేశీయ ఎగుమతులపై 50శాతం సుంకం విధింపుతో పరిశ్రమలన్నీ మూతపడే దశలో ఉన్నాయని తెలిపారు. వెంటనే పత్తి దిగుమతి సుంకం మినహాయింపును డిసెంబర్ 31వరకు పొడిగించడాన్ని రద్దు చేయాలని కోరారు. ఆప్ అధినేత కేజ్రీవాల్ నేతృత్వంలో సెప్టెంబర్ 7న గుజరాత్‌లో జరిగే పత్తి రైతుల సభకు తెలంగాణ రైతులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆప్ రాష్ట్ర నేతలు బుర్ర రాము గౌడ్, విజయ్ మల్లంగి, హేమ జిల్లోజు, శివాజీ, దర్శనం రమేశ్, రాకేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## బిసిలకు చట్టబద్ధ రిజర్వేషన్లు కావాలి
### బిసి నేత జాజుల శ్రీనివాస్‌గౌడ్

ప్రజాపక్షం/హైదరాబాద్: బిసిలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు కావాలి.. పార్టీపరమైన రిజర్వేషన్ వద్దు అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. సచివాలయం మీడియా పాయింట్ వద్ద శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల్లో పార్టీపరంగా బిసిలకు 42 శాతం కేటాయిస్తామంటే ఊరుకునే ప్రసక్తిలేదని అన్నారు. పార్టీపరంగా టికెట్లు ఇచ్చేదానికి అయితే 20 నెలలుగా స్థానిక సంస్థల ఎన్నికలు ఎందుకు ఆపినట్టు? అని విమర్శించారు. నేడు జరిగే క్యాబినెట్ సమావేశంలో చట్టబద్ధంగా బిసిలకు రిజర్వేషన్ కల్పించడానికి నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్లపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష పార్టీలు బిసి సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. బిసి రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు న్యాయపోరాటం ఇంకొక వైపు రాజకీయ పోరాటం చేయాలన్నారు. బిసి రిజర్వేషన్లు పెంపు పై చట్టబద్ధంగా సాధ్యం కాకపోతే, ఇక చివరి అవకాశంగా మాత్రమే పార్టీ పరంగా బీసీలకు టికెట్లు కేటాయింపు పై కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించాలని తెలిపారు. బిసిలకు బిజెపి చేస్తున్న మోసంపై దేశవ్యాప్తంగా పోరాడడానికి కాంగ్రెస్ పార్టీ బీసీలతో కలిసి రావాలన్నారు. మరొకసారి రేపటి అసెంబ్లీలో భారత ప్రధాని మోదీ సమయాన్ని అఖిలపక్షాలు కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్లు పెంపుకు సహకరించని రాజకీయ పార్టీలను గుర్తించి వారిని రాజకీయంగా భూస్థాపితం చేస్తాం అని ఆయన హెచ్చరించారు.



## ఐఎన్‌టియుసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా బిజ్జుల రామకృష్ణారెడ్డి

ప్రజాపక్షం / ఖైరతాబాద్ : ఐఎన్‌టియుసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా బిజ్జుల రామకృష్ణారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డా.జి.సంజీవరెడ్డి ఆయనకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఐఎన్‌టియుసిని రంగారెడ్డి జిల్లాలో ఐఎన్‌టియుసిని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. కార్మికులకు అండగా ఉంటూ వారి హక్కుల సాధనకు పోరాడుతానని తెలిపారు. కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి ఆటోయూనియన్ అధ్యక్షులు శబాంకర్ దయానంద్, ట్వీన్‌సిటీ షాప్స్ అధ్యక్షులు ఎండి హమీద్, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు లక్ష్మ ణ్ నాయక్, తెలంగాణ క్యాబ్ యూనియన్ ఉపాధ్యక్షులు మెరుగు నగేశ్ , జిల్లాల నేతలు పాల్గొన్నారు.




## జలమండలి కార్మికుల సమస్యలు పట్టని అధికార యూనియన్
### జెఎసి చైర్మన్ మొగుళ్ల రాజిరెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్: జలమండలిలో అధికార యూనియన్ బి.ఆర్.టి.యు పదేళ్ల కాలంలో కార్మికులను, ఉద్యోగులను పట్టించుకోలేదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిందని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై, సీవరేజ్ బోర్డ్ (హెచ్ ఎం డబ్లు ఎస్ ఎస్ బి ) ట్రేడ్ యూనియన్స్ జెఎసి ఛైర్మన్ మొగుళ్ల రాజి రెడ్డి ఆరోపించారు. కార్మికులు ఎంతో నమ్మకంతో బి.ఆర్.టి.యు ను గెలిపిస్తే, ఆ యూనియన్ కనీసం ఒవర్ టైమ్ (ఒటి ) నష్టపరిహారం బకాయిలను కూడా ఇప్పించలేకపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత, తాము కార్మికులకు, ఉద్యోగులకు అండగా నిలిచామని, ఒటి నష్టపరిహారం బకాయిలను కూడా మంజూరు చేయించామని వివరించారు. జలమండలి కార్మికులు, ఉద్యోగులకు జూలై వరకు ఉన్న ఒటి నష్టపరిహార బకాయిలను ప్రభుత్వం మంజూరు చేసినందుకు హర్శం వ్యక్తం చేస్తూ (హెచ్.ఎం, డబ్లు, ఎస్, ఎస్, బి) అన్ని డివిజన్ల కార్మికులు, ఉద్యోగులు,క్యూ. ఎ. టి విభాగంలో ఏడు కొత్త పోస్టులు మంజూరు కావడంతో పదోన్నతి పొందిన వారు కూడా హైదరాబాద్, నారాయణగూడ, ఐ.ఎన్. టి.యు.సి రాష్ట్ర కార్యాలయంలో మొగుళ్ల రాజిరెడ్డిని శుక్రవారం సన్మానించారు. ఈ సమావేశం అనంతరం జెఎసి స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది. జలమండలిలోని కాంగ్రెస్ అనుబంధ సంఘాలు ఐ.ఎన్.టి.యు.సి బ్యానర్ కింద గుర్తింపు సంఘం ఎన్నికలలో పోటీ చేయాలని కమిటీ నిర్ణయించింది. జలమండలిలో వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలను నిర్వహించాలని కోరుతూ కార్మిక శాఖ, ప్రభుత్వానికి వినతిపత్రం అందజేయాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు జేఏసీ రాఘవేంద్ర రాజు, అల్లి శ్రవాన్ కుమార్, ఎండీ జాంగిర్, బి.దేవేందర్, సైద్ అక్తర్ అలీ, బి.నర్సింగ్ రావు, బి.జయ్ రాజ్, బి.మహేష్ బి. సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు

## చట్ట బద్ధతతో స్థానిక ఎన్నికలు
### మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్




ప్రజాపక్షం/హైదరాబాద్: చట్ట బద్ధతతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు నిర్వహించాలని బిఆర్ఎస్ మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రకరకాల మోసం జరుగకుండా ఉండాలంటే రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంఎల్‌సి ఎల్.రమణతో కలిసి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లకు సంబంధించి గవర్నర్‌కు పంపించిన ఆర్డినెన్స్‌పై ఇంకా స్పష్టత లేదన్నారు. జివో జారీ చేస్తామని మళ్ళీ కాంగ్రెస్ కొత్త డ్రామాను మొదలు పెట్టిం దన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లకు తమ పార్టీ వ్యతిరేకం కాదన్నారు. ఎల్ రమణ మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ లో తూతూ మంత్రంగా ధర్నా చేసిందని ఆరోపించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు కిషోర్ గౌడ్ ,శుభప్రద్ పటేల్ , గౌతం ప్రసాద్ పాల్గొన్నారు.

# 1291 గ్రామీణ ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారులు,కల్వర్టులు..

### రూ.374.71కోట్లతో పునరుద్ధరణ పనులు
### 'ప్రాథమికంగా అంచనా వేసిన అధికారులు
### హైదరాబాద్‌లో 'పంచాయతీ ఇఎన్‌సి'లో కాల్ సెంటర్ (040-3517 4352 )

ప్రజాపక్షం/హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా 1291 గ్రామీణ ప్రాంతాల రహదారులు, కల్వర్టులు దెబ్బతిన్నాయని, ఇందుకు తాత్కాలిక మరమ్మత్తుల నిమ్మితం గ్రామీణ రహదారుల పునరుద్ధరణకు రూ.374.71 కోట్లు అవసరమని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఇందులో రూ.22.71 కోట్లు, శాశ్వత మరమ్మత్తులకు రూ.352 కోట్లు అవసరమని అధికార వర్గాలు గుర్తించారు. రాష్ట్రంలో భారీ వర్షాల కారణంగా పంచాయతీరాజ్ రహదారులు దెబ్బతిన్న నేపథ్యంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా దెబ్బతిన్న రహదారుల వివరాలపై మంత్రి ఆరా తీశారు. మొత్తం 22 గ్రామాలకు రాకపోకలు దెబ్బతినగా, ఇందులో 14 గ్రామాలకు తాత్కాలికంగా రహదారులను పునరుద్ధరించగా, మిగిలిన గ్రామాలకు పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఇఎన్‌సి ఎన్. అశోక్ మంత్రికి వివరించారు. ప్రజలకు రవాణా ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా రహదారుల పునరుద్ధరణ పనులు చేపట్టాలని మంత్రి సీతక్క ఆదేశించారు. పూర్తిగా దెబ్బతిన్న గ్రామాలకు యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని, వర్షాలకు తడిచి కూలే ప్రమాదం ఉన్న పంచాయతీరాజ్ భవనాలను తక్షణమే ఖాళీ చేయించాలని మంత్రి సీతక్క ఆదేశించారు.పంచాయతీరాజ్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు వేగంగా చేపట్టాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

**పంచాయతీరాజ్ ఇఎన్‌సి కార్యాలయంలో 'కాల్ సెంటర్' (040–3517 4352 )**

అధిక వర్షాల పరిస్థితుల్లో ప్రజలకు వేగవంతమైన సహాయం అందించేందుకు పంచాయతీ రాజ్ శాఖ అన్ని ఏర్పాట్లు చేపట్టింది. హైదరాబాద్‌లోని ఇఎన్‌సి (ఇంజనీర్ ఇన్ చీఫ్) కార్యాలయంలో ప్రత్యేకంగా ఫ్లడ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ఎలాంటి రహదారి సమస్యలు, ఇంజనీరింగ్ సమస్యలు తలెత్తినా, ఎక్కడైనా రహదారులు దెబ్బతిన్నా, కల్వర్టులు కూలినా, గండ్లు పడ్డా వెంటనే 0403517 4352 నంబర్ కు సమాచారం అందిస్తే తక్షణమే చర్యలు తీసుకోనున్నట్లు పంచాయతీరాజ్ శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది.

## భారీ వర్షాలతో దెబ్బతిన్న '580 అంగన్‌వాడీ కేంద్రాలు'

### మరమ్మతులకు నిధులను మంజూరు చేయండి ..
### ప్రభుత్వానికి మహిళా శిశు సంక్షేమ శాఖ నివేదిక.....

ప్రజాపక్షం/హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల కారణంగా 580 అంగన్‌వాడి కేంద్రాలు దెబ్బతిన్నాయి.ఇందులో సొంత భవనాలో ఉన్న 440, రెంట్ ఫ్రీ భవనాలు మరో140 అంగన్‌వాడి కేంద్రాలు ఉన్నాయి. వర్షాలకు అంగన్‌వాడి భవనాలలో ఉన్న బియ్యం తదితర ఆహారపదార్థాలు కూడా తడిచిపోయాయి. పైకప్పుల లీకేజీలు, గోడలు, బేస్‌మెంట్‌లో పగుళ్లు, ఫ్లోర్ దెబ్బతినడం వంటి సమస్యలు ఎక్కువగా కనిపించినట్టు అధికారవర్గాలు గుర్తించారు. దీనికి సంబంధించిన పూర్తి నివేదికను మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రభుత్వానికి సమగ్ర నివేదికను సమర్పించారు. వర్షకాలు దెబ్బతిన్న అంగన్‌వాడి కేంద్రాల భవనాల మరమ్మత్తులకు భారీగా నిధులు అవసరమవుతాయని, సొంత భవనాల మరమ్మత్తులకు రూ.14 కోట్లు, రెంట్ ఫ్రీ భవనాల మరమ్మత్తులకు రూ. 3 కోట్లు ఖర్చు అవుతాయని అధికారులు అంచనాలు సిద్ధం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం, నిర్మల్, కామారెడ్డి, గద్వాల్, హనుమకొండ, మెదక్, వనపర్తి, ఆసిఫాబాద్, ములుగు వంటి జిల్లాల్లో వందల సంఖ్యలో అంగన్వాడీ భవనాలు దెబ్బతిన్నాయి.

**నష్టం జరిగిన అంగన్వాడి భవనాలు**

భద్రాద్రి కొత్తగూడెం 75,నిర్మల్ 100కు పైగా,కామారెడ్డి 49,గద్వాల్ 40,హనుమకొండ 25,మెదక్ 25,వనపర్తి 22,ఆసిఫాబాద్ 20, ములుగు 20.

**సమీపంలోని ప్రాంతాలకు అంగన్‌వాడీ కేంద్రాలు తరలించండి**

కొత్త సరుకులు సరఫరా చేయండి: మంత్రి సీతక్క కొన్నిఅంగన్‌వాడది కేంద్రాల్లో వర్షపు నీరు లోపలకు చేరడంతో బియ్యం, పప్పులు, పాల డబ్బులు, నూనె ప్యాకెట్లు, స్టడీ మెటీరియల్ తడిసి ముద్దయ్యాయి. దీంతో తడిసిన భవనాల్లో అంగన్‌వాడది సేవలు తక్షణం నిలిపివేయాలని, సమీపంలోని ప్రభుత్వ భవనాలు లేదా పాఠశాల ప్రాంగణాల్లో కేంద్రాలకు తాత్కాలికంగా తరలించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క అధికారులను ఆదేశించారు. అలాగే తడిసిపోయిన సరుకుల బదులుగా వెంటనే కొత్త సరుకులను సరఫరా చేయాలని స్పష్టం చేశారు. పిల్లల పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ, విద్య ఒక్కరోజు కూడా అంతరాయం లేకుండా కొనసాగాలని సూచించారు. సురక్షిత భవనాల్లో అంగన్‌వాడి సేవలు నిరంతరం కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు.

## పంట నష్టం సమగ్ర నివేదికను రూపొందించండి
### మంత్రి తుమ్మల

ప్రజాపక్షం/హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలతో జరిగిన పంట నష్టంపై సమగ్ర నివేదిక రూపొదించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టాయని, అధికారులు బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పర్యటించి, పంటనష్టంపై సమగ్ర నివేదిక రూపొందించాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల జిల్లా కలెక్టర్లతో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు శుక్రవారం మాట్లాడారు. గోదావరి వరద ప్రవాహ ఉధృతి పెరగడంతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడం జిల్లా కలెక్టర్లను మంత్రి అప్రమత్తం చేశారు. జిల్లాలలోని రిజర్వాయర్లు, నీటి ప్రాజెక్టులపై ఆరా తీశారు. వరద ఉధృతి పెరిగి వాగులు, కల్వర్టుల దగ్గర నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉందని, దిగువ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైతే లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లకు మంత్రి తుమ్మల సూచించారు.

## రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం:సిపిఆర్ఒ శ్రీధర్




ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, తీవ్రమైన తుఫాను పరిస్థితుల కారణంగా అనేక చోట్ల వరద స్థాయిలు పెరుగుతున్నందున, రైళ్ల రాకపోకలపై తీవ్ర అంతరాయాలు ఏర్పడినట్లు దక్షిణ మధ్య రైల్వే సిపిఆర్ఒ ఎ.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రయాణికులు గమనించాలని ఆయన కోరారు.హైదరాబాద్ డివిజన్‌లోని భిక్నూర్ – తలమడ్ల , అక్కన్నపేట్ మెదక్, గజ్వేల్ లకుడారం, బోల్సా కర్ణేలి రైల్వే స్టేషన్ల మధ్య ఉన్న సెక్షన్లు ఆకస్మిక వరదల కారణంగా ప్రభావితమయ్యాయన్నారు. ట్రాక్‌లపై నీరు పొంగిపొర్లుతోందని తెలిపారు. ఈ పరిస్థితుల దృష్ట్యా కొన్ని రైళ్లను రద్దు చేస్తున్నట్లు, మరికొన్ని పాక్షికంగా రద్దు చేస్తున్నట్లు, మరికొన్ని రైళ్లు రీషెడ్యూల్ చేస్తున్నట్లు, మరికొన్ని రైళ్లను దారి ఏమళ్లిస్తున్నామని శ్రీధర్ తెలిపారు. జోన్ మీదుగా నడపాల్సిన రైలు సర్వీసులను రాబోయే పరిస్థితులకు అనుగుణంగా మారవచ్చని స్పష్టం చేశారు. పరిస్థితిని బట్టి వాటిని దారి మళ్లించవచ్చు, రీషెడ్యూల్ చేయవచ్చు, పాక్షికంగా రద్దు చేయవచ్చు లేదా రద్దు చేయవచ్చునని తెలిపారు. ఈ సందర్భంలో, రైలు ప్రయాణికులు ఈ క్రింది విషయాలను గమనించాలని విజ్ఞప్తి చేశారు. రైలు ప్రయాణికులు దయచేసి భారీ వర్షాలు , తుఫాను పరిస్థితుల వంటి ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తమ రైలు ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని అభ్యర్థన. రైళ్ల రద్దు, మళ్లింపు, రీషెడ్యూల్ వంటి రైలు సేవల సరళిలో మార్పు గురించి ప్రయాణీకులకు టిక్కెట్లు బుక్ చేసుకునే సమయంలో ఇచ్చిన మొబైల్ నంబర్లకు ఎస్.ఎం.ఎస్ పంపడం ద్వారా తెలియజేయబడుతోంది. రైలు వినియోగదారులు ప్రయాణాన్ని ప్రారంభించే ముందు, సరైన సమాచారం కోసం అధీకృత రైల్వే యాప్ లు ఐ.ఆర్.సి.టి.సి, ఎన్.టి.ఈ.ఎస్. మొదలైన వెబ్‌సైట్‌ల నుండి రైళ్ల కు సంబంధించిన సరైన సమాచారాన్ని తెలుసుకోగలరు లేదా విచారణ నంబర్ 139కి డయల్ చేయగలరు. రైలు సేవల సరళిలో మార్పు గురించి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు, దక్షిణ మధ్య రైల్వే ఎక్స్, ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్‌తో పాటు దక్షిణ మధ్య రైల్వే అధికారిక వెబ్‌సైట్ (https://scr.indianrailways.gov.in/) వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో రైళ్ల రాకపోకల వివరాలు పొందగలరు.

## రూ.56 లక్షలు కాజేసిన జిహెచ్‌ఎంసి మహిళా కంప్యూటర్ ఆపరేటర్



ప్రజపక్షం/శేరిలింగంపల్లి : హైదరాబాద్ జిహెచ్‌ఎంసిలో అధికారుల అవినీతి ఒక్కొక్కటిగా బయటపడుతోంది. చందానగర్ సర్కిల్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ఓ మహిళ ఒక్క ఏడాదిలోనే ఏకంగా రూ.56 లక్షలు కాజేసింది. ఈ విషయం ఇప్పుడు హైదరాబాద్‌లో సంచలనంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. సుభాషిణి అనే మహిళ శేరిలింగంపల్లి జోన్‌లోని చందానగర్ సర్కిల్ జిహెచ్‌ఎంసి కార్యాలయంలో పౌరసేవ కేంద్రాల్లో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నది. ట్రేడ్ లైసెన్స్, జనన మరణ ధృవీకరణ పత్రాలు, ఆస్తి పన్ను దరఖాస్తుల స్వీకరణ వంటి పనులకు ప్రజల నుంచి వసూలు చేసిన డబ్బులను ఆమె జిహెచ్‌ఎంసి ఖజానాలో జమ చేయాల్సి ఉంటుంది. కానీ వాటిలో చాలావరకు డబ్బును సైడ్ చేసింది. అలా 2024–25వ ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటివరకు రూ.56లక్షలు కాజేసింది. ఆడిట్‌లో ఈ విషయం బయటపడింది. ఆఫీసులో ఆడిట్ జరుగుతుందని తెలియడంతో సుభాషిణి విధులకు హాజరుకావడం మానేసింది. కానీ అనుమానం వచ్చిన ఉన్నతాధికారులు సుభాషిణిని బలవంతంగా కార్యాలయానికి రప్పించారు. కాజేసిన డబ్బుపై ఆరా తీయగా సుభాషిణి నేరాన్ని ఒప్పుకుంది.

## గాంధీ ఆసుపత్రిలో తప్పిపోయిన మూడేళ్ల చిన్నారి



ప్రజపక్షం/హైదరాబాద్: సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో శుక్రవారం మధ్యాహ్నం మూడేళ్ల చిన్నారి తప్పిపోయింది. ఆసుపత్రి సెక్యూరిటీ సిబ్బంది చేరదీసిన పాప పేరు కార్తిక అని చెబుతోంది. చిన్నారి తల్లి పాపను గాంధీ ఆసుపత్రిలో విడిచి పెట్టి వెళ్లిపోయిందని భావిస్తున్నారు. ఈ ఘటనపై ఆసుపత్రి సిబ్బంది ఆరా తీస్తున్నారు.



దిల్‌సుక్‌నగర్‌లోని సప్తగిరి బాలగణపతి, నాగోల్ బండ్లగూడలోని శ్రీ తిరుమల ఆర్కేడ్‌లో

## సిగాచి బాధితులకు అండగా రాష్ట్రం

ప్రజాపక్షం/హైదరాబాద్: సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి ఇండస్ట్రీస్ లిమిటెడ్‌లో జరిగిన ప్రమాద ఘటన బాధితులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉందని సీఎస్ హైకోర్టుకు తెలిపారు. ఆ ఘటనలో మరణించిన వారి కుటుంబానికి రూ.25 లక్షల చొప్పున చెల్లించినట్లు చెప్పారు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.10 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.5 లక్షల చొప్పున చెల్లించామన్నారు. పటాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమలో జూన్ 30న దారుణ పేలుడు ఘటనలో 46 మంది మరణించారని. 28 మంది గాయపడ్డారని. మరో 8 మంది ఆచూకీ లభ్యం కాలేదని తెలిపారు. ఈ ఘటనపై సిట్‌తో దర్యాప్తు చేయించాలని బాబురావు అనే రిటైర్డు సైంటిస్ట్ వేసిన పిల్‌ను చీఫ్ జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ డివిజన్ బెంచ్ శుక్రవారం విచారించింది. ఫ్యాక్టరీలో భద్రతా నిబంధనలను అమలు చేయకపోవడం వల్ల ఎక్కువ ప్రాణ నష్టం వాటిల్లిందని, బాధిత కార్మికుల కుటుంబాలకు పరిహారం చెల్లింపులో జాప్యం జరిగిందని పిటిషనర్ అడ్వొకేట్ వసుధ నాగరాజ్ చెప్పారు. కౌంటర్‌పై వాదనలు వినిపించేందుకు సమయం కావాలని కోరారు. దీనిపై ప్రభుత్వం తరఫున అడిషనల్ అడ్వొకేట్ జనరల్ తేరా రజనీకాంత్‌రెడ్డి వాదిస్తూ. మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి పరిహారం చెల్లించినట్లు చెప్పారు. రాష్ట్ర, కేంద్ర ఉపాధి ప్రయోజనాల చట్టాల ప్రకారం బాధితులందరికీ పరిహారం చెల్లింపులు ఉన్నాయన్నారు. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున సాయం అందిస్తామని సీఎం ప్రకటించారని, సిగాచీ, కార్మిక శాఖ భాగస్వామ్యంతో ఆ మొత్తం చెల్లిస్తామని ప్రకటించారని చెప్పారు. ఘటన జరగ్గానే ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భద్రతా లోపాలు, నియంత్రణ చర్యలు లేకపోవడం, అత్యవసర పరిస్థితుల్లో సంసిద్ధత లేకపోవడమే ప్రమాదానికి కారణమని కమిటీ ప్రాథమికంగా తేల్చిందన్నారు. సమగ్ర నివేదిక రావాల్సి ఉందన్నారు. ప్రమాదం గురించి తెలియగానే హైడ్రా నుంచి 265, ఎన్డీఆర్ఎఫ్ 25, ఎస్డీఆర్ఎఫ్ అండ్ అగ్నిమాపకశాఖ నుంచి 350, జిల్లా పోలీస్ నుంచి 200, టీజీఎస్పీ నుంచి 9 మంది సహాయక చర్యల్లో పాల్గొన్నారని వివరించారు. 43 మంది మరణ ధ్రువీకరణ పత్రాలను వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగిందని, మరో మూడు మృతదేహాలకు సంబంధించిన మరణ ధ్రువీకరణ పత్రాలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ఆచూకీ తెలియని 8 మంది మరణ ధ్రువీకరణ పత్రాల కోసం కలెక్టర్ ప్రభుత్వానికి లేఖ రాశారని వివరించారు ఘటన జరిగిన వెంటనే సీఎం ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ తక్షణ సాయం కింద మృతుల కుటుంబాలకు రూ.లక్ష చొప్పున, గాయపడిన వారి కుటుంబాలకు రూ.50 వేల చొప్పున పరిహారం అందించినట్లు చెప్పారు. కలెక్టర్, కార్మికశాఖ, విపత్తుల నిర్వహణ శాఖ, పోలీసులు, పరిశ్రమల శాఖల నుంచి నివేదికలు తెప్పించినట్లు కౌంటర్‌లో వివరించారు.

## నమిత హోమ్స్ నిర్మాణంపై హైకోర్టు స్టే

ప్రజాపక్షం/హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఇజ్జత్‌నగర్‌లో నమిత్ హోమ్స్ చేపట్టిన 25 అంతస్తుల 360 లైఫ్ బహుళ అంతస్తుల నిర్మాణాలపై హైకోర్టు స్టే విధించింది. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేయడంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. శ్రీముఖ్ నమిత హోమ్స్‌కు గత అనుమతులను నిలిపివేసిన జీహెచ్‌ఎంసీ మరో నెల రోజులకే ఎలాంటి మార్పులు చేర్పులు లేకుండా అనుమతులు ఇవ్వడంపై విస్మయాన్ని వ్యక్తం చేసింది. నమిత హోమ్స్‌కు అనుమతులను పునరుద్ధరిస్తూ జూన్ 11న జీహెచ్‌ఎంసీ జారీ చేసిన ఆదేశాలను అందులో పార్టనర్ ఎర్రం విజయ్‌కుమార్ హైకోర్టులో సవాలు చేశారు. దీనిని జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి శుక్రవారం విచారణ చేపట్టారు. ఫైర్, ఎయిర్ పోర్టు అథారిటీ తదితరుల నుంచి ఎన్వోసీలు సమర్పించలేదని, ప్లాన్‌కు విరుద్ధంగా అదనపు సెల్లార్‌లు నిర్మాణం జరుగుతున్నాయని, మేలో నోటీసు జారీ చేసిన జీహెచ్‌ఎంసీ జూన్‌లో అనుమతులు ఇచ్చిందని పిటిషనర్ న్యాయవాది చెప్పారు.


## గుడ్ల టెండరుకు గ్రీన్ సిగ్నల్

ప్రజాపక్షం/హైదరాబాద్: అంగన్‌వాడీలు, ప్రభుత్వ బడులు, హాస్టల్స్‌లోని విద్యార్థులకు గుడ్ల సరఫరా టెండర్‌ను సవాల్ చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. పిటిషనర్‌కు రూ. లక్ష జరిమానా విధించింది. సెప్టెంబరు 1 నుంచి వచ్చే ఏడాది ఆగస్టు 31వరకు ఎం.ఎ.ఫౌల్ట్రీ అండ్ ఫీడ్‌కు టెండరును ఖరారు చేయడాన్ని ఇబ్రహీంపట్నంకు చెందిన సిరిఫామ్స్ సవాల్ చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ జస్టిస్ నగేశ్ భీమపాక శుక్రవారం తీర్పు చెప్పారు. పిటిషనర్ గుడ్డు ధర రూ.6.69 పైసలకు టెండరు వేయగా, ప్రతివాది కంపెనీ రూ.6.10 కే వేసిందని ప్రభుత్వం చెప్పింది. దీనిపై హైకోర్టు, టెండరులో జోక్యం చేసుకోలేమని చెప్పింది టెండరును అడ్డుకోవడానికి పిటిషన్ వేసిన పిటిషనర్‌కు రూ.లక్ష జరిమానా విధించింది. పిటిషన్‌ను కొట్టివేసింది.



## సవాళ్లను ఎదుర్కొంటాం
### -ఆర్‌పిసిసి సమావేశంలో డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

ప్రజాపక్షం/హైదరాబాద్: ప్రస్తుతం పోలీసు యంత్రాంగం దక్షణ భారతదేశంలో ఎదుర్కొంటున్న సవాళ్ళను సంఘటితంగా ఎదుర్కొంటామని ఆంధ్రప్రదేశ్ డిజిపి హరీష్‌కుమార్ గుప్తా పేర్కొన్నారు. తిరుపతిలో శుక్రవారం ప్రాంతీయ పోలీసు సమన్వయ కమిటి (ఆర్‌పిసిసి) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దక్షిణ రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక,తెలంగాణలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్, లక్షద్వీప్, పుదుచ్చేరి లకు సంబంధించిన పోలీసు అధికారులు పాల్గొన్నారు. వీరితో పాటు కీలక విభాగాలైన కేంద్ర ప్రభుత్వ సంస్థలైన బిఎస్‌ఎఫ్, సిఆర్‌పిఎఫ్, సిఐఎస్‌ఎఫ్, సిబిఐ, ఎన్‌ఐఎ, ఎన్‌సిబి, ఇడి, ఎఫ్‌ఆర్‌ఆర్ఒ, ఐబి, డిఆర్ఐలకు సంబంధించిన పోలీసు అధికారులు కూడా పాల్గొన్నారు.ఈ సమావేశానికి అధ్యత వహించిన హరీష్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ..దక్షిణ భారతదేశంలో పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లను అన్ని రాష్ట్రాల అధికారులతో కలిసి చర్యలు తీసుకుని ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. 2015న ప్రధాని అధ్యక్షతన అన్ని రాష్ట్రాల డిజిపిల సమావేశం ఢిల్లీలో జరిగిందని, ఆ సమావేశంలో ఆర్‌పిసిసి సమావేశాల ప్రాముఖ్యత గురించి చెప్పారన్నారు. ఈ మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేసి నేరాల విషయంలో ఆయా రాష్ట్రాలు సంయుక్తంగా పనిచేసి నిందితులను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ నుంచి అదనపు డిజి అనీల్ కుమార్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్‌పి హర్షవర్దన్‌లు పాల్గొన్నారు.




# జాతీయం

NATIONAL & GENERAL NEWS

## ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉర్జిత్ పటేల్ నియామకం

**న్యూఢిల్లీ :** ఆర్‌బిఐ మాజీ గవర్నర్, ఆర్థికవేత్త ఉర్జిత్ పటేల్‌ను అంతర్జాతీయ ద్రవ్య నిధికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమించారు. కేంద్ర క్యాబినెట్‌కు చెందిన అపాయింట్స్ కమిటీ దీనికి అనుమతి ఇచ్చింది. మూడేళ్ల పాటు ఆయన ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా చేయనున్నారు. 2016 నుంచి 2018 వరకు ఆర్‌బిఐ గవర్న్‌గా ఉర్జిత్ పటేల్ బాధ్యతలు నిర్వర్తించారు. ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ బోర్డులో ఆయన భారత్ తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. అయితే ఆర్‌బిఐ గవర్నర్‌గా తన పదవీకాలం ముగియక ముందే ఉర్జిత్ పటేల్ రిజైన చేశారు. 2016, సెప్టెంబర్ 4వ తేదీన ఆయన ఆర్‌బిఐ 24వ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఐఎంఎఫ్‌కు సేవలు అందించడం ఉర్జిత్ పటేల్‌కు ఇది రెండోసారి. 1996–1997 మధ్య ఆయన ఐఎంఎఫ్ తరపున ఆర్‌బిఐకి పనిచేశారు.

## ‘రామసేతు’పై మీ స్పందన ఏంటీ?



● సుబ్రమణ్యస్వామి పిటిషన్‌పై కేంద్రాన్ని కోరిన ‘సుప్రీం’ ● నోటీసు జారీచేసిన ‘అపెక్స్’ కోర్టు ● 4 వారాల తర్వాతకు పిటిషన్ విచారణ వాయిదా

**న్యూఢిల్లీ :** ‘రామసేతు’ను జాతీయ స్మారక చిహ్నంగా ప్రకటించడానికి తన ప్రాతినిథ్యాన్ని త్వరగా నిర్ణయించాలని, ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ మాజీ రాజ్య సభ ఎంపి సుబ్రమణ్యన్ స్వామి దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంకోర్టు కేంద్రం నుంచి స్పందన కోరింది. రామ్‌సేతును ‘ఆడమ్ వంతెన’ అని కూడా పిలుస్తారు. ఇది తమిళనాడులోని ఆగ్నేయతీరంలో ఉన్న పంబన్ ద్వీపానికి, శ్రీలంక వాయవ్య తీరంలో ఉన్న మన్నార్ ద్వీపానికి మధ్య ఉన్న ఒక సున్నపురాయి గొలుసు ఒడ్డున ఉంది. సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహ్‌తాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం సుబ్రమణ్య స్వామి పిటిషన్ విచారణకు అంగీకరించి, కేంద్రానికి నోటీస్ జారీ చేసింది. ఈ అంశంపై విచారణను నాలుగు వారాల తర్వాతకు వాయిదా వేసింది. సుబ్రమణ్యస్వామి తన పిటిషన్‌లో 2023 జనవరి 19న ఈ విషయంలో సుప్రీంకోర్టు జారీచేసిన ఆదేశాలను ప్రస్తావించారు. 2023 జనవరి 19న రామసేతును జాతీయ వారసత్వ స్మారకచిహ్నంగా ప్రకటించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు కేంద్రం అత్యున్నత న్యాయస్థానానికి తెలిపింది. అప్పుడు సుప్రీం కోర్టు ఈ విషయమై సుబ్రమణ్యస్వామి పిటీషన్‌ను విచారణకు స్వీకరించింది. ‘సాంస్కృతిక మంత్రిత్వ శాఖలో ఈ ప్రక్రియ జరుగుతోందని సొలిసిటర్ జనరల్ చెప్పారు. అయితే పిటిషనర్ కోరిన పక్షంలో రెండు వారాల వ్యవధి లోపు ఏదైనా అదనపు మెటీరియల్ లేదా కమ్యునికేషన్‌ను కూడా సమర్పించవచ్చు’ అని అత్యున్నత న్యాయస్థానం తన 2023 జనవరిలో ఉత్తర్వులు జారీచేసిందని గుర్తించింది. ఈ అంశంపై నిర్ణయం తీసుకోవాలని కేంద్రాన్ని కోరిన కోర్టు అసంతృప్తి చెందినట్లయితే సుబ్రమణ్యస్వామికి తాను ముందుకు వెళ్లే స్వేచ్ఛను మంజూరుచేసి, ఈ అంశంపై ఆయన దాఖలుచేసిన మధ్యంతర దరఖాస్తును కొట్టివేసింది. స్వామి దాఖలు చేసిన తాజా పిటిషన్‌లో ఈనాటి వరకూ తనకు లేదా సుప్రీంకోర్టుకు ఎలాంటి స్పందన తెలియజేయలేదని పేర్కొన్నారు. రామసేతును ఏరూపంలోనైనా దుర్వినియోగం, కాలుష్యం, అపవిత్రం నుండి రక్షించాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని పిటిషన్ పేర్కొంది.

2023 జనవరి 19 ఉత్తర్వు తర్వాత సుబ్రమణ్యస్వామి జనవరి 27న ప్రభుత్వానికి అన్ని పత్రాలతో ప్రాతినిథ్యం చేశారని పిటిషన్ తెలిపింది. అంతేకాకుండా 2025 మే 13న పిటిషనర్ ప్రభుత్వానికి మళ్ళీ లిఖితపూర్వక తాజా వినతిపత్రాన్ని అందజేసినట్లు పిటిషన్ వెల్లడించింది. 2023 జనవరి 19నాటి సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా త్వరితగతిన, సమయానుకూల పద్ధతిలో నిర్ణయించేలా సాంస్కృతిక శాఖను దిశానిర్దేశం చేయాలని పిటిషన్ కోరింది.

## ‘ఆపరేషన్ సిందూర్’ ఒక సువర్ణ అధ్యాయం

రాష్ట్రపతి ముర్ము కితాబు



**న్యూఢిల్లీ :** ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మానవాళి పోరాటంలో ఆపరేషన్ సిందూర్ ఒక ‘సువర్ణ అధ్యాయం’ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభివర్ణించారు. భారతదేశంపాకిస్థాన్ మధ్య సైనిక వివాదంలో కీలకపాత్ర పోషించిన అ కాష్టీర్ వైమానిక రక్షణ నియంత్రణ, రిపోర్టింగ్ వ్యవస్థను నిర్మించడంలో పిఎస్‌యు(ప్రభుత్వరంగ సంస్థ)ల సహకారాన్ని ఆమె విపులీకరించారు. శుక్రవారం నాడు ఇక్కడ జరిగిన ఎస్‌సిఓపిఇ (స్కోప్) ఎమినెన్స్ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ప్రసంగిస్తూ 2047 నాటికి వికసిత్ భారత్ లేదా అభివృద్ధిచెందిన భారతదేశం అనే లక్ష్యాన్ని సాధించడంలో ప్రభుత్వరంగ సంస్థల కీలకపాత్రను ఆమె నొక్కిచెప్పారు. ప్రభుత్వ రంగసంస్థలు ఆదాయం, లాభం వంటి కీలకమైన ఆర్థిక పారామీటర్లలో బాగానే ఉన్నాయని ముర్ము సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వరంగ సంస్థలలో మూడింట ఒకవంతు అభివృద్ధి చెందలేదన్నారు. గత దశాబ్దంలో ప్రభుత్వరంగ సంస్థల నికరలాభం గణనీయంగా పెరిగిందని రాష్ట్రపతి వెల్లడించారు. ప్రభుత్వరంగ సంస్థలు శ్రేయస్సుకు ఉత్ప్రేరకాలు అని ఆమె అభివర్ణించారు. సుపరిపాలన, పారదర్శకతను ప్రభుత్వరంగ సంస్థలు నిర్దేశించుకున్నాయన్నారు. ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణం(స్వావలంభన భారతదేశం)లో ప్రభుత్వరంగ సంస్థలు అద్భుతమైన పాత్రను పోషిస్తున్నాయని, మేక్ ఇన్ ఇండియా ప్రచారంలో వారి సహకారాన్ని రాష్ట్రపతి ఎత్తిచూపారు. దేశానికి సంబంధించిన రక్షణ రంగం గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మానవ విజయంలో ఆపరేషన్ సిందూర్ ఒక సువర్ణ అధ్యాయం అని ఆమె చెప్పారు. జాతీయ భద్రతపై స్వావలంభన సాధించడంలో ప్రభుత్వరంగ సంస్థల సహకారం ఆవిష్కరణల ద్వారా జరుగుతున్నదని రాష్ట్రపతి తెలిపారు. పెరుగుతున్న సాంకేతిక నైపుణ్యం, వ్యవసాయం, మైనింగ్,అన్వేషణ, తయారీ, ప్రాసెసింగ్, సేవలు వంటి రంగాలలో ప్రభుత్వ రంగ సంస్థలు కీలకపాత్రను పోషిస్తున్నాయని వివరించారు. మహిళా నాయకులు బహుళ సవాళ్లను అధిగమిస్తున్నారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నొక్కిచెప్పారు.

## ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్

మరో 11 మంది గల్లంతు



**డెహ్రాడూన్ :** దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వాగులు, వంకలు, నదులు పొంగి పొర్లుతున్నాయి.ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కురుస్తున్న కుండపోత వర్షం పలు గ్రామాలను ముంచెత్తుతోంది. తాజాగా ఉత్తరాఖండ్‌లో మరోసారి మేఘ విస్ఫోటం సంభవించింది. ఈఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పో గా, మరో 11మంది గల్లంతయ్యారు. అనేక మంది శిథిలాల కిందే చిక్కుకున్నట్లు తెలుస్తోంది. చమోలీ జిల్లాలోని మోపాటా ప్రాంతంలో భారీ వరదల్లో ఇద్దరు కొట్టుకుపోయారు. అలాగే పశువుల కొట్టం కూలడం వల్ల దాదాపు 20 పశువులు జలసమాధి అయ్యాయి. ఓ జంట శిథిలాల కిందే చిక్కుకుపోయారని జిల్లా కలెక్టర్ సందీప్ తివారీ తెలిపారు. మరో జంటను శిథిలా నుంచి సురక్షితంగా కాపాడమని, కానీ వారికి తీవ్రంగా గాయలయ్యాయని చెప్పారు. మరోవైపు మేఘ విస్ఫోటం కారణంగా రుద్రప్రయాగ్‌లోని అలకనంద, మందాకిని నదుల నీటి మట్టాలు భారీగా పెరుగుతున్నాయి. రుద్రప్రయాగ్‌లోని హనుమాన్ ఆలయం పూర్తిగా వరద నీటిలో మునిగిపోయింది. వర్షాల కారణంగా కొండచరియలు విరిగి పడటం వల్ల 180కి పైగా రోడ్లు మూసుకుపోయాయి. జౌలాభదేత్ గ్రామంలో కూడా ఇలాంటి పరిస్థితి నెలకొంది. వరదల్లో అనేకమంది గల్లంతైనట్లు సమాచారం. అదే ప్రాంతంలోని స్యూర్ గ్రామంలో ఒక ఇల్లు దెబ్బతింది. రోడ్డుపై పార్క్ చేసిన కారు శిథిలాల్లో కొట్టుకుపోయింది. భదేత్, బగద్ధార్, తలాజ్‌మణి గ్రామాల రెండు వైపులా వాగులు ఉప్పొంగి వరద ముప్పు మరింత పెరిగింది. కేదార్‌నాథ్ లోయలోని లారా గ్రామాన్ని పట్టణంతో కలిపే వంతెన వరద ప్రవాహానికి కొట్టుకుపోయింది. దీంతో ఆ గ్రామానికి పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాల దృష్ట్యా రుద్రప్రయాగ్, బాగేశ్వర్, చమోలి, హరిద్వార్ జిల్లాల్లోని పాఠశాలలను మూసివేశారు. ప్రస్తుతం పరిస్థితులపై ఉత్తరాఖండ సిఎం పుష్కర్ సింగ్ ధామి తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు. రుద్రప్రయాగ్‌లోని బాసుకేదర్ తహసీల్, చమోలి జిల్లాలోని దేవల్ ప్రాంతంలో మేఘ విస్ఫోటం కారణంగా అనేక కుటుంబాలు వరదల్లో చిక్కుకున్నాయని తెలిపారు. నీటి ప్రవాహం ఉధృతంగా ఉండటం వల్ల సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోందని చెప్పారు. ‘స్థానిక పరిపాలన యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలును కొనసాగిస్తోంది. ఈ విషయంలో నేను ఎప్పటికప్పుడు అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నాను. విపత్తు నిర్వహణ కార్యదర్శి, జిల్లాకలెక్టర్లతో మాట్లాడి సహాయక చర్యలు సమర్థవంతంగా సాగేందుకు సూచనలు ఇచ్చా ప్రతి ఒక్కరి సురక్షిత కోసం బాబా కేదార్‌ను ప్రార్థిస్తున్నాను’ అని సిఎం ధామి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కాగా, వరద ప్రవాహ ధాటికి ప్రజలు, అడవుల్లోని మూగజీవాలు సైతం భారీస్థాయిలో మృతిచెందుతున్నట్లు అటవీ అధికారులు తెలిపారు. వరదల్లో గల్లంతైన వారి గురించి కచ్చితమైన సమాచారం లేకపోయినా చాలామంది ఆచూకీ తెలియడం లేదని అధికారులు పేర్కొన్నారు. ఆకస్మిక వరదలతో తప్పించుకొనే మార్గం లేకపోయిందని చెప్పారు. ఇటీవల ఉత్తరాఖండ్‌లోని రాంనగర్ పెద్ద కాలువలో వరద నీటి ధాటికి చిరుత పులి కొట్టుకుపోతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గ్రామాలలోని జంతువులు, పశువులు సైతం భారీ సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నాయి.

## ‘ఒక నెల, ఒక వ్యక్తి’ రెండు విరుద్ధమైన ప్రకటనలు


మోహన్ భగవత్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ విమర్శ



**న్యూఢిల్లీ :** పదవీ విరమణపై ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన భాగవత్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి కాంగ్రెస్ తీవ్రంగా మండిపడింది. తాను పదవీ విరమణ చేస్తానని లేదా మరొకరు 75ఏళ్ల వయసులో పదవీ విరమణ చేయాలని ఎప్పుడూ చెప్పలేదని మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ స్పందించింది. నెల తిరగక ముందే ఆయన విరుద్ధమైన ప్రకటనలు చేశారని ధ్వజమెత్తింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ప్రస్తావిస్తూ నాయకుల పదవీ విరమణపై భాగవత్ చేసిన వ్యాఖ్యలు పలు ఊహాగానాలకు తెరదించాయి. మోదీ, భాగవత్ ఇద్దరూ వచ్చే నెలలో 75ఏళ్లు పూర్తి చేసుకుంటున్నారు. అయితే గురువారం నాటి, జులైలో భగవత్ ప్రకటనపై మీడియా నివేదికలను ట్యాగ్ చేస్తూ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ స్పందిస్తూ ‘ఒక నెల, ఒక వ్యక్తి, రెండు విరుద్ధమైన ప్రకటనలు’ అన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా గురువారం పలు ప్రశ్నలకు భాగవత్ సమాధానమిస్తూ ‘జీవితంలో ఎప్పుడైనా పదవీ విరమణ చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము. సంఘ్ తమను పని చేయాలని కోరుకునేంత కాలం పని చేయడానికి సిద్ధంగా ఉన్నాము’ అని అన్నారు. 75 ఏళ్ల వయసులో పదవీ విరమణ చేసే అంశంపై భాగవత్ ఇటీవల నాగ్‌పూర్‌లో దివంగత ఆర్‌ఎస్‌ఎస్ నాయకుడు మోరోపంత్ పింగళేను ఉటంకిస్తూ ఆయన చమత్కారాన్ని హైలైట్ చేశానని చెప్పారు.‘అతను చాలా చమత్కారంగా ఉన్నాడు, అతని చమత్కారం మిమ్మల్ని మీ కుర్చీలో కూర్చోబెట్టింది... ఒకసారి మా కార్యక్రమంలో, మేమందరం అక్కడ అఖిల భారత కార్యకర్తలం ఉన్నప్పుడు అతను (పింగల్) తన 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాడు. కాబట్టి అతనికి ఒక శాలువా ఇచ్చి ఏదో చెప్పమని అడిగారు.. అతను లేచి నిలబడి ‘మీరు నన్ను సత్కరించారని మీరు అనుకుంటున్నారా కానీ ఈ శాలువా ఇచ్చినప్పుడు మీరు ప్రశాంతంగా కుర్చీలో కూర్చుని ఏమి జరుగుతుందో చూడండి’ అని అన్నాడు’ అని భగవత్ అన్నారు. 75 సం.ల వయస్సు వచ్చినందుకు పింగల్‌కు శాలువాతో సత్కరించారు. 75 సంవత్సరాల గురించి తన ప్రస్తావన ఏ నాయకుడి పదవీ విరమణను ఉద్దేశించి కాదని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ స్పష్టం చేశారు.75సం.ల పదవీ విరమణ చేస్తానని లేదా మరొకరు 75సం.ల వయసులో పదవీ విరమణ చేయాలని తాను ఎప్పుడూ చెప్పలేదని భగవత్ గురువారం నొక్కిచెప్పారు. ఇది ఎవరి పదవీ విరమణ కోసం లేదా తమ కోసం కాదను, తాము జీవితంలో ఎప్పుడైనా పదవీ విరమణ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

## గవర్నర్‌గా రాధాకృష్ణ హయాంలో రాజ్‌భవన్‌లోనే సిఎం అరెస్టు

అలాంటి వ్యక్తి ఉపరాష్ట్రపతి పదవికి వన్నె తెస్తారా?: పవార్



**ముంబయి :** ఎన్‌డిఎ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్‌పై ఎన్‌సిపి (ఎస్‌పి) అధ్యక్షుడు శరద్ పవార్ తీవ్ర వ్యాఖ్య లు చేశారు. ఆయన జార్ఖండ్ గవర్నర్‌గా ఉన్న సమయంలో రాజ్‌భవన్ లోపలే ఒక ముఖ్యమంత్రిని అరెస్టు చేయించారని మండిపడ్డారు. అలాంటి వ్యక్తి దేశంలోని రెండవ అత్యున్నత రాజ్యాంగ పదవికి ఎలాంటి వన్నె తెస్తారని ప్రశ్నించారు. తాను గవర్నర్ పీఠాన్ని గౌరవిస్తానని, కానీ రాధాకృష్ణన్ జార్ఖండ్ గవర్నర్‌గా ఉన్నప్పుడు గిరిజన సమాజానికి చెందిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి తనను రాజ్ భవన్ లోపల అరెస్టు చేయవద్దని వేడుకున్నప్పటికీ అరెస్టు చేయించడాన్ని ఎప్పటికీ మర్చిపోలేనన్నారు. ఈ చర్య వల్ల సంస్థలు, వాటి గౌరవాన్ని కాపాడుకోవడంపై ఆయన అభిప్రాయాలు ఏమిటో అవగతమవుతున్నాయన్నారు. ఇప్పుడు అలాంటి వ్యక్తిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్‌డిఎ ఎన్నుకున్నదని పవార్ శుక్రవారం తన ముంబయి నివాసంలో ప్రతిపక్షాల ఉపాధ్యక్షుడు బి సుదర్శన్ రెడ్డిని కలిసిన తర్వాత అన్నారు. నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డిఎ) నామినేట్ చేసిన రాధాకృష్ణన్ ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికపై ఆయవత్ దేశం మొత్తం ఆసక్తిగా ఉందని, ముఖ్యంగా మునుపటి ఉపరాష్ట్రపతి తన పదవీకాలం పూర్తి కావడానికి ముందే రాజీనామా చేసి, సమాధానం లేని ప్రశ్నలను లేవనెత్తారన్నారు. ఒక సీనియర్ పార్లమెంటేరియన్‌గా తనకు కూడా కారణాలు తెలియవని, ఆ పదవి స్థాయి, గౌరవాన్ని ప్రభుత్వం, ప్రతిపక్షాలు రెండూ కాపాడుకోవాలని సూచించారు. అందుకే ఈ ఎన్నిక చాలా కీలకం అవుతుందని స్పష్టం చేశారు. కాగా, ఇద్దరు అభ్యర్థులు దక్షిణాది రాష్ట్రాలకు చెందినవారు కాబట్టి, పోటీ దక్షిణ వర్సెస్ దక్షిణ పోరాటం అనే అభిప్రాయాలను విపక్షాల రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తిరస్కరించారు. అలా చిత్రీకరించడం తగదన్నారు. ఇది ఇద్దరు వ్యక్తుల మధ్య పోటీ మాత్రమేనని, ఒకే దేశం, ఒకే జాతి అని ఆయన పేర్కొన్నారు. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి అయిన సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వడంలో ప్రతిపక్షాలు ఏకగ్రీవంగా ఉన్నాయని పవార్ అన్నారు. న్యాయమూర్తిగా ఆయన పదవీకాలంలో తీసుకున్న నిర్ణయాలు సామాన్యుల హక్కుల రక్షణ కోసమేనని, అందువల్ల, అలాంటి వ్యక్తి ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి ముందుకు రావడం మనకు ఎంతో గర్వకారణమన్నారు. విజయం లేదా వైఫల్యం ముఖ్యం కాదని, కుర్చీ గౌరవాన్ని నిలబెట్టడమే ప్రధానమన్నారు. అయితే ఆధునిక మహారాష్ట్రను నిర్మించిన రాజనీతిజ్ఞుడి ఆశీర్వాదం కోసం తాను ఇక్కడికి వచ్చానని సుదర్శన్‌రెడ్డి విలేకరులతో అన్నారు. తాను ఏ రాజకీయ పార్టీకి చెందినవాడిని కాదని, అందులో చేరాలని కూడా అనుకోవడం లేదన్నారు. బహుశా దీని కారణంగానే, అన్ని ప్రతిపక్ష పార్టీలు తనను తమ అభ్యర్థిగా ఎంచుకుని ఉండవచ్చని చెప్పారు. ప్రతి పార్టీ, ప్రతి ఎంపి తన అభ్యర్థిత్వాన్ని యోగ్యత ఆధారంగా పరిశీలిస్తే కృతజ్ఞుడినన్నారు. పార్టీ అనుబంధంతో సంబంధం లేకుండా పార్లమెంటు సభ్యులందరికీ నే లేఖ రాస్తానని చెప్పారు. అయితే ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు కోరుతూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ నుండి తనకు ఫోన్లు వచ్చాయని పవార్ చెప్పారు.

## కొట్టుకున్న కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలు



**పాట్నా:** బిజెపి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘర్షణ పడ్డారు. పార్టీ జెండాలతో బిహార్‌లోని పాట్నాలో ఒకర్ని ఒకరు కొట్టుకున్నారు. నిరసన ర్యాలీ భారీ విధ్వంసానికి దారి తీసింది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇటీవల ఓట్ అధికార్‌యాత్ర నిర్వహించారు. ఆ ర్యాలీలో ఓ వ్యక్తి ప్రధాని మోదీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. దీనికి నిరసనగా శుక్రవారం బిజెపి ర్యాలీ చేపట్టింది. అయితే ర్యాలీని అడ్డుకునేందుకు కాంగ్రెస్ నేతలు కూడా ర్యాలీ నిర్వహించారు. ఆ రెండు పార్టీలకు చెందిన నేతలు ఎదురుపడిన సమయంలో.. ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. భారీ సంఖ్యలో కార్యకర్తలు పార్టీ జెండాలు ఉన్న కర్రలతో దాడి చేసుకున్నారు. ఓ దశలో కాంగ్రెస్ కార్యాలయం వద్ద కూడా దాడి జరిగింది. కాంగ్రెస్‌కు గట్టి బదులిస్తామని బిజెపి నేత నితిన్ నాబిన్ అన్నారు. తల్లిని దూషించిన కాంగ్రెస్ పార్టీకి బిహారీలు గుణపాఠం చెబుతారన్నారు. దీనికి ప్రతీకారం తీర్చుకుంటామని ఆయన అన్నారు. నితీశ్ కుమార్ పాలన సరిగా లేదని, ఇదంతా ప్రభుత్వ జోక్యంతోనే జరుగుతోందని కాంగ్రెస్ నేత డాక్టర్ ఆశుతోష్ ఆరోపించారు. దర్భంగా జిల్లాలో జరిగిన ర్యాలీలో రఫీక్ అలియాస్ రాజా అనే వ్యక్తి అకస్మాత్తుగా మైక్‌ను అందుకుని ప్రధాని మోదీతో పాటు ఆయన తల్లిపై దుర్భాషలాడాడు. రఫీక్ అలియాస్‌ను భోపురా గ్రామస్థుడిగా గుర్తించారు. సిమ్రి పోలీసు స్టేషన్‌లో అతనిపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. బితౌలీ వద్ద ర్యాలీ జరుగుతున్న సమయంలో ఈ ఘటన జరిగింది. చాలా తీవ్రమైన పదజాలంతో మోదీ, ఆయన తల్లిని తిట్టాడు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి అనుకూలంగా ఆ వ్యక్తి నినాదాలు చేశాడు. ప్రధాని మోదీపై దుర్భాషలాడిన వ్యక్తి రఫీక్ ను పోలీసులు అరెస్టు చేశారు.

## మరాఠా కోటా ఉద్యమ నాయకుడు జరంగే నిరాహారదీక్ష

**ముంబయి :** మరాఠా కోటాపై మహారాష్ట్రలో ఉద్యమం ఊపందుకుంది. శుక్రవారం దక్షిణ ముంబయిలోని ఆజాద్ మైదాన్‌లో మరాఠా కోటా ఉద్యమ నాయకుడు మనోజ్ జరంగే నిరవధిక నిరాహార దీక్షను ప్రారంభించారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు ఇక్కడి నుంచి కదిలేదనిలేదని ప్రతిజ్ఞ చేశారు. 43 ఏళ్ల కార్యకర్త ఉదయం 9.45 గంటల ప్రాంతంలో నిరసన వేదిక వద్దకు చేరుకున్న తర్వాత, కాషాయ టోపీలు, కండువాలు, జెండాలు ధరించి వేలాది మంది మద్దతుదారుల నుండి ఘన స్వాగతం లభించింది. తమ డిమాండ్లు నెరవేరే వరకు వెనక్కి వెళ్ళనని, తనను కాల్చి చంపినా వెనక్కి వెళ్ళను అని జరంగే తన మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వం సహకారం లేకపోవడం వల్లే మరాఠా సమాజం ముంబయికి కవాతు చేయాల్సి వచ్చిందని ఆయన అన్నారు. ప్రభుత్వం నిరసనకు అనుమతి ఇచ్చినందున పోలీసులతో సహకరించాలని, సమాజ ప్రతిష్టను దెబ్బతీసే ఏదీ చేయకుండా చూసుకోవాలి పిలుపునిచ్చారు. ముంబయి రోడ్లను దిగ్బంధించవద్దని మద్దతుదారులను కోరారు. అయితే పోలీసులు తనకు ఒక రోజు మాత్రమే అనుమతి ఇచ్చినందుకు జరంగే ఆవేదన వ్యక్తం చేశారు. తాము ముంబయికి రావాలని నిర్ణయించుకుని వచ్చామని చెప్పారు. ప్రభుత్వం, కోర్టు తమ నిరసనకు అనుమతిస్తాయని ఆశిస్తున్నామని, తాము మరొక దరఖాస్తును సమర్పిస్తామని చెప్పారు. నిరసన తెలిపేందుకు తనకు మరిన్ని రోజులు సమయం ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తమకు రిజర్వేషన్లు మంజూరు చేయాలని, డిమాండ్లన్నింటినీ అంగీకరించాలని కోరుకుంటున్నామన్నారు. మరాఠాల ఆగ్రహానికి గురికాకుండా ముఖ్యమంత్రిని హెచ్చరించాలనుకుంటున్నామని, తను కాల్చవచ్చు లేదా జైలులో పెట్టవచ్చు, జైలులో కుళ్ళిపోతాను కానీ తమ డిమాండ్లు నెరవేరే వరకు కదలబోనన్నారు. జరంగే ఇతర వెనుకబడిన తరగతుల (ఒబిసి) వర్గం కింద మరాఠాలకు 10శాతం కోటా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. మరాఠాలందరినీ ఒబిసి వర్గంలో చేర్చబడిన వ్యవసాయ కులమైన కున్బీలుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ఇది వారిని ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యలో రిజర్వేషన్లకు అర్హులుగా చేస్తుంది. కాగా, బుధవారం జల్నా జిల్లాలోని తన గ్రామం అంతర్వాలి సారథి నుండి తన పాదయాత్రను ప్రారంభించిన జరంగేకు వందలాది వాహనాలతో శుక్రవారం ఉదయం ముంబయిలోకి ప్రవేశించగానే మద్దతుదారులు వాషి వద్ద స్వాగతం పలికారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
దక్షిణమధ్య రైల్వే టెండరు నోటీసుల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడగలరు.

**E-Tender Notice No. 472/DRM/W/GNT. తేదీ 28.08.2025.** PUB/1045

ఈ కింద పేర్కొన్న పనులకు ఈ కింద సంతకం చేసినవారు 23.09.2025 15:30 గంటల వరకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తారు.

**1. టెండర్ ఐడి :** 2806 సీనియర్ **DEN/DEN** సెక్షన్ : ఉత్తర & పశ్చిమం **పని వివరణ :** SW1 : గుంటూరు డివిజన్‌లోని SJL-TEL సెక్షన్ మధ్య కి.మీ. 2/36-38 వద్ద మిడ్ సెక్షన్ LC No.228 యొక్క ప్రతిపాదిత ఇంటర్ లాకింగ్. SW2 : గుంటూరు డివిజన్‌లోని NRDP-VLG సెక్షన్ మధ్య కి.మీ. 27/3-4 వద్ద మిడ్ సెక్షన్ LC No.13 యొక్క ప్రతిపాదిత ఇంటర్ లాకింగ్. SW3 : గుంటూరు డివిజన్‌లోని NDL-PNM సెక్షన్ మధ్య కి.మీ.260/12-13 వద్ద మిడ్ సెక్షన్ LC N0.180 యొక్క ప్రతిపాదిత ఇంటర్ లాకింగ్. **సుమారు విలువ (రూ.):** 9495720.00 **బయానా: (రూ.)** 189900.00.

**2. టెండర్ ఐడి :** 2807 సీనియర్ **DEN/DEN** సెక్షన్ : ఉత్తరం **పని వివరణ :** గుంటూరు డివిజన్ 42 స్టేషన్లలో MEA మరియు దివ్యాంగజన సౌకర్యాల ప్రామాణీకరణ. **సుమారు విలువ (రూ.):** 97730165.00. **బయానా : (రూ.)** 638700.00.

1.ఇ-బిడ్‌లను ఆన్‌లైన్‌లో సమర్పించడానికి చివరితేదీ 23.0-9.2025 మధ్యాహ్నం 3.30గంటల వరకు, వివరణాత్మక సమాచారం కోసం www.ireps.gov.in ఈ-పోర్టల్ ద్వారా తెలియజేయబడుతుంది.
2.ఏదైనా తదుపరి కమ్యునికేషన్ దిద్దుబాటు ఉంటే www.ireps.gov.in ఈ-పోర్టల్ ద్వారా తెలియజేయబడుతుంది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), గుంటూరు.

**ఇ-టెండర్ నోటీసు నెం. 29-2025 తేదీ: 28/08/2025** PUB/1046

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఇంజనీర్ / కో-ఆర్డినేషన్/ గుంతకల్ ఈ కింద తెలియజేసిన ఇ-టెండర్లను ఆహ్వానించబడుతున్నది. ముగింపు తేదీ & సమయం : 24.09.2025 న 15:00 గంటలవరకు.

**1. టెండర్ నెం:** Engg-gtl-West-1916 **పని వివరణ:** గుంతకల్ డివిజన్: DMM-GY&KPD-TPTY సెక్షన్లు : DEN/West అధికార పరిధిలోని SSE/P/ATP, CTO &TPTY సెక్షన్లలో 4,700 మీటర్ల పొడవున ప్రతిపాదిత యార్డ్ డ్రైయిన్లు. **ప్రకటించబడిన విలువ (రూ.):** 4,73,23,832.48 **బయానా : (రూ.)** 3,86,600.00.

**2. టెండర్ నెం.** Engg-West-1917 **పని వివరణ :** గుంతకల్ డివిజన్ : SW-I: SSE/Pway/ATP అధికార పరిధి: వివిధ యార్డులలో ప్రతిపాదిత భద్రతకు సంబంధించిన యార్డు మెరుగుదల & అప్‌గ్రేడేషన్ పనులు. SW-II SSE/Pway/KLU అధికారపరిధి : వివిధ యార్డులలో ప్రతిపాదిత భద్రత సంబంధించిన యార్డు మెరుగుదల & అప్‌గ్రేడేషన్ పనులు. **ప్రకటించబడిన విలువ (రూ.):** 2,91,17,998,88 **బయానా (రూ.):** 2,95,600.00.

**3. టెండర్ నెం.** Engg-GTL-West-1918 : **పని వివరణ:** గుంతకల్ డివిజన్ : SW-I SSE/Pway/PAK అధికార పరిధి: వివిధ యార్డులలో ప్రతిపాదిత భద్రతకు సంబంధించిన యార్డ్ మెరుగుదల & అప్‌గ్రేడేషన్ పనులు. SW-II SSE/Pway/CTO అధికార పరిధి : ప్రతిపాదిత భద్రతకు సంబంధించిన యార్డు మెరుగుదల & అప్‌గ్రేడేషన్ పనులు. **ప్రకటించబడిన విలువ (రూ.):** 3,69,84,599.28 **బయానా (రూ.):** 3,34,900.00.

**4. టెండర్ నెం.** Engg-GTL-West-1919 **పని వివరణ :** గుంతకల్ డివిజన్ : SW-I SSE/Pway/KRY అధికార పరిధి : వివిధ యార్డులలో ప్రతిపాదిత భద్రతకు సంబంధించిన యార్డు మెరుగుదల & అప్‌గ్రేడేషన్ పనులు. SW-II SSE/Pway/MPL అధికార పరిధి : వివిధ యార్డులలో ప్రతిపాదిత భద్రతకు సంబంధించిన యార్డు మెరుగుదల & అప్‌గ్రేడేషన్ పనులు. SW-III SSE/ Pway/KCL అధికార పరిధి : వివిధ యార్డులలో ప్రతిపాదిత భద్రతకు సంబంధించిన యార్డు మెరుగుదల & అప్‌గ్రేడేషన్ పనులు : **ప్రకటించబడిన విలువ (రూ.):** 1,78,86,320.78 **బయానా (రూ.):** 2,39,400.00.

ఏదైనా కొరిజెండా ఆన్‌లైన్‌లో మాత్రమే విడుదల చేయబడుతుంది.

డివిజనల్ రైల్వే మేనేజర్ /వర్క్స్/ గుంతకల్.

**టెండర్ నం. 20_2025_26_Sr.DEE_Tr_HYB, dt : 29.08.2025** PUB/1048

భారత రాష్ట్రపతి తరపున **Sr.DEE/TR/HYB** టెండర్ నెం. **20-2025-26-Sr.DEE-Tr-HYB, dt: 29.08.2025,** ముగింపు తేదీ : **22.09.2025న 15:00గంటల** వరకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు. బిడ్డర్లు తమ ఒరిజినల్ / సవరణ బిడ్‌లను ముగింపుతేదీ మరియు సమయం వరకు మాత్రమే సమర్పించగలరు. ఈ టెండర్‌కు తిరిగి మ్యాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు. అటువంటి మ్యాన్యువల్ ఆఫర్లు ఏవైనా స్వీకరించబడితే విస్మరించబడతాయి.

**1. పని వివరణ :** హైదరాబాద్ డివిజన్ : డివిజన్‌లో OHE/PSI మౌలిక సదుపాయాల విశ్వసనీయత మెరుగుదల **సుమారు ఖర్చు (రూ.):** 2,58,70,589,40/- **బయానా (రూ.):** 2,79,400.00/- **పూర్తి కాలం:** 4నెలలు. ముగింపు తేదీ: 22.09.2025.

**వెబ్‌సైట్ వివరాలు : www.ireps.gov.in** టెండర్ పూర్తి వివరాలను చూసే నోటీస్ బోర్డు లొకేషన్ : Sr.DEE/Tr/HYB, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్-500025.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, (ట్రాక్షన్) హైదరాబాద్

**టెండర్ నం. GTL-EM-28-2025-26 తేదీ: 28.08.2025** PUB/1050

భారత రాష్ట్రపతి తరపున మరియు ఆయన తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/నిర్వహణ/గుంతకల్ కింది పనులకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

**1. టెండర్ నం:** GTL-EM-28-2025-26 **పని పేరు:** అదోని: ABS దశ-II కింద స్టేషన్ యొక్క ప్రతిపాదిత అప్‌గ్రేడేషన్. (1) stn bldg యొక్క 1వ అంతస్తు నిర్మాణం 2) Elec-M పనులు, 3) డిజిటల్ డిస్ప్లే బోర్డులు. S&T పనులు, 4) Elec-TRD పనులు 5) పూర్తి COP ని అందించడం, 6) స్థానిక కళ, 7) దివ్యాంగ మరుగుదొడ్లు- విద్యుత్ ఏర్పాట్లు
**సుమారు విలువ :** (రూ.) 5,22,15,159.65/-

**ముగింపు తేదీ మరియు సమయం: 19-09-2025 15.00 గంటలకు**
టెండర్ మరియు ఇతర వివరాల కోసం http://www.ireps.gov.in కు లాగిన్ అవ్వండి. టెండర్ యొక్క దిద్దుబాటు, ఏదైనా ఉంటే ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది. టెండర్ పత్రాన్ని టెండరుదారులు http: // www.ireps.gov.in నుండి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
**గమనిక:** ఈ ఇ-టెండర్‌లో పాల్గొనడానికి/బిడ్ చేయడానికి, టెండరు చెల్లుబాటు అయ్యే DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్) కలిగి ఉండాలి.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్వహణ, గుంతకల్

**ఇ-టెండర్ నోటీసు నం: S&T/14/2025 తేదీ:29.08.2025** PUB/1047

భారత రాష్ట్రపతి తరపున మరియు వారి తరపున, సీనియర్ డివిజనల్ సిగ్నల్ మరియు టెలికమ్యూనికేషన్ ఇంజనీర్ (నిర్వహణ) దక్షిణ మధ్య రైల్వే గుంతకల్ **23.09.2025 15.00 గంటల** వరకు కింది పనుల కోసం ఇ-టెండర్లను (ఓపెన్) ఆహ్వానిస్తుంది.

**1. టెండర్ నం:** 01-SNT-14-2025 **పని వివరణ (సిగ్నల్ మరియు టెలికాం పని):** గుంతకల్ డివిజన్ - రైల్వే స్టేషన్లలోని వివిధ ప్రదేశాలలో వీడియో సర్వైలెన్స్ సిస్టమ్ (VSS) యొక్క భర్తీ మరియు పెంపుదల మరియు రిలే రూమ్‌లు/స్టేషన్ మాస్టర్ రూమ్లలో (74 స్టేషన్లు) వీడియో రికార్డింగ్ వ్యవస్థను అందించడం. **ప్రకటించిన పని యొక్క టెండర్ విలువ:** (రూ.) 3,08,17,226.00 **బయానా:** (రూ.) 3,04,100.00 **పూర్తి కాలం:** 12 నెలలు

**2. టెండర్ నం :** 02-SNT-14-2025 **పని వివరణ (సిగ్నల్ మరియు టెలికాం పని) :** (1) (i) HX స్టేషన్‌లో ABSS పనుల దృష్ట్యా వెయిటింగ్ హాల్, లిఫ్టు, ఎస్కలేటర్లు మరియు పాత IOCL భవనం (దశ -II) నిర్మాణం కోసం ప్రతిపాదిత S&T పనులు. (ii) పూర్తి COPతో HX స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేయడానికి S&T ఏర్పాట్ల ఏర్పాటు. (2) (i) CTO స్టేషన్‌లో ABSS పనుల దృష్ట్యా స్టేషన్ భవనం, లిఫ్టు & ఎస్కలేటర్ల నిర్మాణం కోసం ప్రతిపాదిత S&T పనులు (దశ -II). (ii) CTO స్టేషన్‌లోని గూడ్స్ ఏరియాకు 12 మీటర్ల FoB విస్తరణకు సంబంధించి S&T ఏర్పాట్లు. (3) RC స్టేషన్‌లో ABSS పనుల దృష్ట్యా స్టేషన్ భవనం, లిఫ్టు & ఎస్కలేటర్ల నిర్మాణం కోసం ప్రతిపాదిత S&T పనులు (దశ-II) మరియు (4) YG స్టేషన్‌లో ABSS పనుల దృష్ట్యా స్టేషన్ భవనం, లిఫ్టు & ఎస్కలేటర్ల నిర్మాణం కోసం ప్రతిపాదిత S&T పనులు (దశ-II). పని యొక్క **ప్రకటించబడిన టెండర్ విలువ:** (రూ.) 3,25,82,544.22 **బయానా:** (రూ.) 3,12,900.00 **పూర్తి కాలం:** 12 నెలలు

**3. టెండర్ నం:** 03-SNT-14-2025 **పని వివరణ (సిగ్నల్ మరియు టెలికాం పని):** గుంతకల్ డివిజన్‌లోని మిడ్ సెక్షన్ మ్యాన్డ్ LC గేట్లు LC19 (VKI-YLK), LC21 (CCIMGB) & LC125 (ZPL-PSPY) యొక్క ప్రతిపాదిత ఇంటర్‌లాకింగ్. **ప్రకటించిన పని యొక్క టెండర్ విలువ:** (రూ.) 1,93,71,554.50 **బయానా:** (రూ.) 2,46,900.00 **పూర్తి కాలం:** 12 నెలలు

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, నిర్వహణ, గుంతకల్

**ఇ-టెండర్ నోటీసు ఆహ్వానం (http://ireps.gov.in ద్వారా)** PUB/1049

సికింద్రాబాద్‌లోని ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్‌లోని సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, సింగిల్ ప్యాకెట్ సిస్టమ్ టెండరింగ్‌లో కింది పనుల కోసం భారత రాష్ట్రపతి తరపున ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

**1. NIT నం. :** C/E.29/TRD/SC/45/2025-26 **పని పేరు:** టెండర్ నం. C/E.29/TRD/SC/45/2025-26 తేదీ: 28.08.2025 SC డివిజన్: 1. SC డివిజన్ పై పాతబడిన ఇన్సులేటర్లు మరియు తుప్పుపట్టిన కాంటిలివర్లను మార్చడం. 2. SC డివిజన్ పై భద్రతకు సంబంధించి కాంపోజిట్ ఇన్సులేటర్లను పింగాణీ ఇన్సులేటర్లతో భర్తీ చేయడం. **అంచనా ఖర్చు:** (రూ.) 6,48,25,268.40 **పూర్తి వ్యవధి:** 180 రోజులు **ముగింపు తేదీ:** 22.09.2025 15.00 గంటలకు

**2. NIT నం. :** C/E.29/TRD/SC/46/2025-26 **పని పేరు :** టెండర్ నం. C/E.29/TRD/SC/46/2025-26 తేదీ: 28.08.2025 SC డివిజన్: సికింద్రాబాద్ యార్డ్ వద్ద ఉన్న స్టెబిలింగ్ లైన్ల కోసం 25 KV OHE కేటాయింపు. **అంచనా వ్యయం:** (రూ.) 3,02,74,317.17/- **పూర్తి వ్యవధి:** 90 రోజులు **ముగింపు తేదీ:** 22.09.2025 15.00 గంటలకు

1) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం, దయచేసి http://ireps.gov.in వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వండి.
2) టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనాలి మరియు మాన్యువల్ ఆఫర్లను పరిగణించకూడదు.
3) అన్ని కాబోయే టెండరుదారులు ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే టెండర్ ఫారం & EMD ఖర్చును చెల్లించాలని అభ్యర్థించారు.
4) అన్ని కాబోయే టెండరుదారులు GSTIN గుర్తింపు నంబర్లను పొంది వారి ఆఫర్లతో పాటు సమర్పించాలని సూచించారు.
5) టెండర్ సమర్పణ వ్యవధి ప్రారంభమయ్యే తేదీ వరకు ఏదైనా కొరిజెండా (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడింది) కోసం టెండరుదారు గమనించాలి.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, /TRD/ సికింద్రాబాద్
A1301

మరిన్ని టెండర్ షరతులు / వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి, దయచేసి http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి.

**ANNOUNCEMENT SUR NAME CHANGE**

I MASHULLA LAXMI RAJAM S/O MASHULLA NARSAIAH, R/O. H No 4-97, Vilage: Badankurthi Mandal KHANAPUR, DIST NIRMAL TS. Has Declare that Change My Sur Name, Parents Sur Name & Spouse Sur Name Mentioned In my Passport BEARING NO. W7888896 'MASHULLA LAXMI RAJAM, FATHER NAME MASHULLA NARSAIAH, MOTHER NAME MASHULLA GANGAVVA, SPOUSE NAME MASHULLA VIJAYA TO "MASULA LAXMI RAJAM" Father Name "MASULA NARSAIAH MOTHER Name" MASULA GANGAVVA", SPOUSE NAME "MASULA VIJAYA" we would change our Sur name MASHULLA TO MASULA

ప్రజాపక్షం
శనివారం, 30 ఆగస్టు

# పత్తి రైతులకు శాపం

పత్తి దిగుమతులపై సుంకాన్ని డిసెంబర్ 31వరకు నిలుపుదలలో ఉంచుతూ కేంద్రప్రభుత్వం జారీ చేసిన తాజా ఉత్తర్వు అది చెప్పుకుంటున్నట్లు టెక్స్‌టైల్ రంగానికి ఎంత మేలు చేస్తుందో చెప్పలేము గాని, పత్తి పంట సాగుచేసే లక్షలాది రైతాంగానికి తీరని చేటు చేస్తుంది. పత్తి దిగుమతిపై సుంకం మినహాయింపు తొలి ఉత్తర్వు ఆగస్టు 18న జారీ అయింది. సెప్టెంబర్ 30వరకు అమలులో ఉండే ఆ ఉత్తర్వు – అమెరికా మన దేశం నుంచి దిగుమతులపై సుంకాలను 50 శాతానికి పెంచిన ఉత్తర్వు అమలులోకి రావటానికి 8 రోజులముందు జారీ అయింది. 50 శాతం సుంకాలు అమలులోకి వచ్చిన మరుసటి రోజు – ఆగస్టు 28న రెండవ మినహాయింపు ఉత్తర్వు విడుదలైంది. అంటే తొలి ఉత్తర్వును డిసెంబర్ 31వరకు పొడిగించినట్లయింది. అమెరికా వ్యవసాయోత్పత్తులకు భారత్ మార్కెట్లు గేట్లు తెరవాలని డిమాండ్ చేస్తున్న అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ – భారత ప్రభుత్వం తమ ఒత్తిడికి తలొగ్గనందున వాణిజ్య ఒప్పందంపై చర్చలు వాయిదా వేశారు. రష్యా నుంచి క్రూడ్ ఆయిలు కొనుగోలు చేయటాన్ని నిలుపు చేయాలన్న ట్రంప్ హుకుంను నిరాకరించినందుకు అప్పటికే 25 శాతానికి పెంచిన దిగుమతి సుంకాలకుతోడు మరో 25 శాతం పెనాల్టీ విధించారు. పాకిస్థాన్‌తో భారత్ యుద్ధాన్ని తానే ఆపుచేశానని పదేపదే చెప్పటం ద్వారా మన రాజకీయ సార్వభౌమాధికారంలో జోక్యం చేసుకున్న డోనాల్డ్ ట్రంప్, మన దేశం ఏ దేశంతో వ్యాపారం చేయాలో, చేయకూడదో నిర్దేశిస్తూ మన ఆర్థిక సార్వభౌమాధికారంలో జోక్యం చేసుకుంటున్నారు. తమ బెదిరింపులకు భారత్ కాళ్లబేరానికి వస్తుందని ఆశించిన ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ ఉన్నతాధికారులు నిరాశోపహతులై నిందలకు దిగారు. ఉక్రేన్–రష్యా యుద్ధాన్ని ''మోడీ యుద్ధం'' అని ఆక్రోశిస్తున్నారు. రష్యా నుంచి ఆయిలు కొనుగోలును భారత్ నిలుపుదలచేస్తే ఉక్రేన్–రష్యా యుద్ధం ముగుస్తుందని భ్రమలో ఉన్నారు వారు.

ఈ నేపథ్యంలో, చిన్న పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, రైతులు, పశుపోషకుల సంక్షేమం తమ ప్రభుత్వానికి అత్యధిక ప్రాధాన్యత అని ప్రధాని నరేంద్రమోడీ ఆగస్టు 25న అహ్మదాబాద్‌లో ఉద్ఘాటించారు. మన వ్యవసాయరంగం, పాడి పరిశ్రమ మార్కెట్‌లో ప్రవేశానుమతిని అమెరికా డిమాండ్ చేస్తున్న దృష్ట్యా ప్రధాని ఉద్ఘాటనకు ప్రాముఖ్యత ఉంది. అయితే ఆయన ప్రభుత్వం 28వ తేదీన పత్తి దిగుమతిపై ఉన్న 11శాతం సుంకం మినహాయింపును డిసెంబర్ 31 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జౌళి పరిశ్రమకు పత్తి కొరత ఉన్నందున దానికి మేలుచేసే పేరుతో ఈ ఉత్తర్వును సమర్థించుకుంటున్నది. దీన్ని అమెరికాకు మోదీ లొంగుబాటుగా ఆప్ నాయకుడు కేజ్రీవాల్ విమర్శిస్తున్నారు.

పత్తి ఉత్పత్తి, గిట్టుబాటు ధర లభ్యత, ఎగుమతి, దిగుమతి మన దేశ రైతాంగానికి చాలా సున్నితమైన అంశం. 60 లక్షలమంది రైతులు పత్తిపంటసాగుతో జూదమాడుతున్నారు. మరో 4కోట్లమందికిపైగా కార్మికులు జౌళి మిల్లుల్లో పని చేస్తున్నారు. అందువల్ల అమెరికా నుంచి పత్తి దిగుమతిపై సుంకం మినహాయించటం మన దేశంలో పత్తి ధర దిగకోసేందుకు దారితీస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. భారత్ రూ.16,710 కోట్ల విలువైన వస్త్రాలు, దుస్తులను 2024లో అమెరికాకు ఎగుమతి చేసింది. ఇప్పుడు 50 శాతం సుంకంతో ఆ ఎగుమతులు తీవ్రంగా పడిపోయి జౌళి పరిశ్రమలో సంక్షోభం తలెత్తవచ్చు. పత్తి పంట సాగు సంక్షోభాలతో 1995 నుండి లక్షలాదిమంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. జాతీయ క్రైం రికార్డు బ్యూరో డేటా ప్రకారం 1995–2014 మధ్య 2,96,438 మంది రైతులు అప్పులపాలై బలవన్మరణం పొందగా, 2014–22 మధ్య మరో 1,00,476 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఇందులో పత్తి రైతుల ప్రత్యేక గణాంకాలు లేకపోయినా, మెజారిటీ మాత్రం పత్తి రైతులే. అందువల్ల మోదీ ప్రభుత్వం రాజకీయ లబ్ధికోసం సుంకాలపై అమెరికాతో పోరాటం చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటూ, ఆచరణలో వారితో పన్నురహిత వ్యాపారం రైతులను మోసగించటమే అవుతుంది. కఠినంగా ఉండకపోతే ట్రంప్ తన 'ప్రియమిత్రునిపై' స్వారీ చేస్తారు.

## బాధిత జనరవం సురవరం



సురవరమా జోహార్!
బాధిత జనరవమా జోహార్
జనవరమా జోహార్
రూపెత్తిన కమినిజమా
జోహార్

చిరునవ్వులు చిలకరించు
మృదుస్వరమా
కోపం తాపం ఎరుగమి
మీ వరమా

సిద్ధాంత ప్రచారంలో
గుండెలు మీటే మాటలు
వాడే మర్మం తెలివిడి
సొంతమా

అనునిత్యం నినదించిన?
జనస్వనమా
దోపిడిపై పూరించిన
రణరవమా

అలుపెరుగని
అధ్యయనం
భావజాల వినిమయం
తుదివరకూ మీకబ్బిన
వ్యసనమా
నిన్నమొన్న కలిసి మనం
మాటలాడుకున్న క్షణం
ఇదే వీడుకోలన్నది
తెలియదు ఆ దినం
మీ ధ్యాసలె ఊసులై
మీ ఆశలె శ్వాసలై
కలిసెళ్తూ వెలిగిస్తాం
గుండె దీప
రగిలిస్తూ కదిలిస్తాం
ఆశల లోకం
సురవరమా జోహార్
బాధిత జనస్వరమా జోహార్

ఏటుకూరి ప్రసాద్
25.08.2025

## జనస్వరం కామ్రేడ్ సురవరం

ఎరుపెక్కిన జనస్వరం
కామ్రేడ్ సురవరం
ఎర్ర జెండ పోరాటాల్లో
సదా నీవు స్మరణీయం
సురవరం సుధాకర రెడ్డి
సదా నీవు స్మరణీయం.
॥ ఎరుపెక్కిన ॥

విద్యార్థి దశలోనే
శ్వేతారుణ జండయితీవి
శాస్త్రీయ విద్య కోసం
సమరాలను నడిపిస్తివి
అడ్డంకులు ఎన్నున్నా
కమ్యూనిస్టు పార్టీ బాట నడిచి
సిపిఐ అగ్రశ్రేణి
నేతగా నువ్వు ఎదిగితివి
కామ్రేడ్ సురవరం
సుధాకర రెడ్డి నీవు మోసిన
ఎర్రజెండ మా చేతికిచ్చి వెళ్ళితివా.
॥ ఎరుపెక్కిన ॥

మా గుండెలకు ఎర్ర జెండ
ఎరుపు నద్దిన యోధుడా
పేదోళ్ళ పోరాటానికి
గెలుపు తీగ లల్లితివా
నీ గంభీర ఉపన్యాసం
జ్ఞానం ఎంతో పంచితివి
జనములోన ఎర్రజెండ
ప్రతిష్ఠను పెంచితివి
కామ్రేడ్.. సురవరం
సుధాకర రెడ్డి నీవు చేసిన
పోరాటాలు సదామాకు స్మరణీయం.
॥ ఎరుపెక్కిన ॥

పార్లమెంటులో ప్రజల
గొంతుకగా మెరిసినావు
ప్రజా స్వామ్యం రాజ్యాంగం
విలువలను చాటినావు
ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని
సాధించగ నిలిచినావు
సాగు త్రాగు నీటి కోసం
సమరాలను నడిపినావు
కామ్రేడ్ సురవరం సుధాకర రెడ్డి
నీవు మోసిన ఎర్రజెండ స్ఫూర్తి పంచి వెళ్లితివా
॥ ఎరుపెక్కిన ॥

కవ్వించే కాంతులతో
కార్పొరేట్ మాయజాలం
మనువాద ప్రభుత్వాల
మతోన్మాద మంత్రజాలం
దోపిడోల్ల ఆగడాల
కనిపించని మోసాల
గుట్టువిప్పే అగ్ని కణం
కమ్యూనిస్టు పార్టీ అన్నావు
॥ ఎరుపెక్కిన ॥

కామ్రేడ్ సురవరం సుధాకర రెడ్డి
నువ్వెత్తిన ఎర్రజెండ
లక్ష్యసాధనకు పోరు చేస్తం
నీ ఆశయాల బాటలను సాగుచేస్తం....
॥ ఎరుపెక్కిన ॥

(కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ సురవరం సుధాకర రెడ్డి గారికి నివాళిగా...)

కె.వి.ఎల్.
9490952649

# నింగికేగిన ఉద్యమ కెరటం...సురవరం

## సంస్మరణ

సమస్యలపై ప్రశ్నించడం..నిలదీయడం.. ఉద్యమించడం హైస్కూల్ విద్యార్థిగా ఉన్నప్పుడే ఆచరణలో పెట్టి.. ఉద్యమ బాట పట్టారు. విద్యార్థి నాయకుడిగా.. యువజన నాయకుడిగా.. పార్టీ నాయకుడిగా.. రాష్ట్ర స్థాయి నుండి ఆలిండియా స్థాయి వరకు అత్యున్నత పదవులు చేపట్టి వివిధ స్థాయిలో తన ప్రత్యేకతను నిరూపించుకున్న నాయకుడు.. భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర రెడ్డి. వారు మన నుండి( 2025 ఆగష్టు 22 న) దూరమైనప్పటికీ..వారు చూపిన ఉద్యమ పోరాట పటిమను.. కార్య దీక్షను.. నేటి యువతరం ఆదర్శంగా తీసుకుందాం! అనేక క్లిష్ట పరిస్థితులలో రాష్ట్రంలో విద్యార్థి యువజనోద్యమాన్ని ఐక్యంగా ముందుకు నడపడంతో ఆయన.. ఆయనకే సాటి.. వారిని స్మరించుకుందాం!

అది 1968–69 సం.ము ప్రత్యేక తెలంగాణ ఉద్యమము నడుస్తున్న కాలం.. రాష్ట్ర విద్యార్థిసంఘం (ఎఐఎస్‌ఎఫ్) కార్యదర్శిగా, 1972–73 సం.లో జై ఆంధ్ర ఉద్యమం నడుస్తున్న కాలంలో ఎఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతల్లో ఉంటున్న కాలంలో వారి స్వరాష్ట్రమైన తెలంగాణలోనూ.. ఆంధ్రాలోను విద్యార్థి యువకులు ప్రాంతీయ ఉద్యమాల వైపు ఉద్యమిస్తుంటే చాలా చాకచక్యంగా, నేర్పరిగా, ఓర్పుతో ప్రాంతీయ విభేదాలు తీవ్రస్థాయిగా వస్తున్న వేళ సమయస్ఫూర్తితో.. విద్యార్థి యువకులు ఎదుర్కొంటున్న సమస్యలను.. వాటిని సాధించుకొనుటకు ఉద్యమం కార్యాచరణను రూపొందించడంలోను పరిష్కారం చూపించటంలో వారు చూపిన దూరదృష్టి.. మార్గం నేటికీ ఆచరణీయం..

### తెలంగాణ ఉద్యమం :

ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలలో ఉన్నారు. అదే సంవత్సరం ఉస్మానియాలో లా చేస్తున్న రోజులు. ఆకాలంలో ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి సంఘాలలో కాంగ్రెస్ పార్టీకి అనుబంధమైన ఎన్ ఎస్ యు ఐ, సిపిఐకి అనుబంధమైన ఎఐఎస్‌ఎఫ్ సంఘాలు బలంగా ఉండేవి. యూనివర్సిటీ లా కాలేజీ విద్యార్థి సంఘానికి జరుగుతున్న ఎన్నికలో ఎన్నికల్లో సుధాకర రెడ్డి అధ్యక్షులుగా ఎన్నికైనారు. వారు గెలవడానికి కారణం ఎన్నికల ముందు రోజున వారు కాలేజీ విద్యార్థులను ఉద్దేశించి చేసిన ప్రసంగం విద్యార్థులను బాగా అక్షర్షించింది. 'నేటి యువతే దేశానికి భవిష్యత్తని' దేశ,రాష్ట్ర రాజకీయాలపై అనాటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక, పారిశ్రామిక, సామాజిక విధానాలపైన పెరుగుతున్న నిరుద్యోగ సమస్యలపైన గంభీరమైన ఉపన్యాసంలో ఇచ్చిన సందేశము నేటికీ నాకు బాగా గుర్తుంది.

ఒక వైపు తెలంగాణ ఉద్యమం తీవ్రస్థాయికి చేరుకున్నది. స్కూల్స్, కాలేజీలు విద్యార్థుల ఉద్యమాలతో మూతపడినవి. రాజకీయ నాయకులు రంగ ప్రవేశం చేశారు. అప్పటివరకు విద్యార్థి జెఎసి చేతిలో ఉన్న ఉద్యమం.. రాజకీయ నాయకుల చేతిలోనికి వెళ్ళింది. ఆ సంవత్సరం అన్ని పరీక్షలు వాయిదా పడినవి. విద్యార్థి ఉద్యమంలో చీలికలు వచ్చినవి. కాలేజీలు మూతపడటంతో విద్యార్థులు గ్రామాలకు వెళ్లి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఒక వర్గం..విద్యార్థులు రాజకీయాలకు దూరంగా ఉండాలని ఒక వర్గం.. విభేదాలు తలెత్తినవి.

ఈ దశలో కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమైక్యత కోసం పిలుపునిచ్చింది. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు విలీనమైనప్పుడు.. చేసుకున్న ఒప్పందాలు అమలు చేయాలని, ముల్కీనిబంధనలను అమలు చేయాలని, వెనుకబడిన తెలంగాణ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ అమలు చేయాలని తదితర డిమాండ్లపై ఉద్యమించాలని కమ్యూనిస్టు పార్టీ పిలుపునిచ్చింది.

### ఉద్యమాలకు శ్రీకారం చుట్టిన సురవరం:

ఆనాటి పెద్ద మనుషుల ఒప్పందంలో భాగంగా ముఖ్యంగా ముల్కీ నిబంధనలకు విరుద్ధంగా తెలంగాణలో ఉద్యోగ నియామకాలు జరుగుతుండేవి, అదేవిధంగా తెలంగాణలో వెనుకబడిన జిల్లాల్లో కాలేజీలు లేవు.. విద్యా అవకాశాలు కల్పించాలని, స్కూల్స్, కాలేజీలు పెట్టాలని, వెనుకబడిన విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలని తదితర డిమాండ్లతో అసంతృప్తితో ఉన్న విద్యార్థి,యువకులను విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న సురవరం వారిని సమీకరించి సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, స్కాలర్షిప్స్, నిరుద్యోగులకు ఉపాధి, ఎంప్లాయ్మెంట్, తెలంగాణ అభివృద్ధి సమస్యలపై సెమినార్లు నిర్వహించి అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు సందర్భంగా తెలంగాణకు ఇచ్చిన హామీలు అమలులో పాలకుల వైఫల్యాలు.. పదవులు కోల్పోయిన రాజకీయ నాయకులు.. అనుసరిస్తున్న విధానాలను వివరిస్తూ.. తెలంగాణ ప్రాంతంలో ఉద్యమాలకు శ్రీకారం చుట్టారు.. ముఖ్యంగా నిరుద్యోగ సమస్య, ముల్కీ నిబంధనలు అమలు, పేద విద్యార్థులకు సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ నెలకొల్పాలని వివరిస్తూ విస్తృతంగా ప్రచారాన్ని చేపట్టారు..ఆ విధంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న యువకులు అనేకమంది కమ్యూనిస్టు పార్టీ, ఎఐఎస్‌ఎఫ్ లో చేరారు. ఆ విధంగా చేరిన వారిలో నేను ఉన్నాను.

రెండోవైపు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణలో భూస్వాముల వద్ద వారి స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను.. బయటకు తీసి పేదలకు పంచాలని.. భూ ఆక్రమణ ఉద్యమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చింది. 1970–71 ప్రాంతంలో ఈ ఉద్యమం తీవ్రంగా నడిచింది. వేలాది ఎకరాల భూములను ఆక్రమించడం, పేదలకు దున్నించటం నడిచింది. ఈ ఉద్యమంలో కూడా విద్యార్థి, యువకులు పాల్గొనే విధంగా కార్యక్రమాన్ని ఇచ్చి స్వయానా సుధా



కర రెడ్డి పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సమస్యలపై ఉద్యమాలు చేపట్టారు. ఇందులో చెప్పుకోదగినది.1971 లో అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా వేలాది మంది విద్యార్థులతో రాష్ట్ర సచివాలయం ముట్టడి జరిగింది. దీనికి ప్రత్యక్షంగా సుధాకర రెడ్డి, అజీజ్ పాషా, రాం నరసింహారావు తదితరులు నాయకత్వం వహించారు. ఆ సందర్భంగా అరెస్టులు చేసి జైల్లో పెట్టటం జరిగింది. దీనితో రాష్ట్ర ప్రభుత్వం సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కు నిధులు అధికంగా కేటాయించింది. ప్రతి జిల్లా కేంద్రంతో పాటు, కొన్ని వెనుకబడిన తాలూకాలలో సాంఘిక సంక్షేమ హాస్టల్లు నెలకొల్పడ్డాయి.

### ఉద్యోగమైనా ఇవ్వాలి.. జైల్లోనైనా పెట్టాలి:

నిరుద్యోగ సమస్యపై విద్యార్థి యువకులను సమీకరించి రాష్ట్ర వ్యాప్తంగా సైకిల్ జాతాలు.. ర్యాలీలు చేపట్టాలని ఆనాటి యువజన విద్యార్థి సంఘాలకు నాయకత్వం వహిస్తున్న కె.ప్రతాపరెడ్డి, సుధాకర రెడ్డిగారల నాయకత్వంలో వందల గ్రామాలలో పట్టణ, తాలూకా, జిల్లా కేంద్రాలలో కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఆ సందర్భంగా దేవరకొండ నుండి 36 మంది యువకులము సైకిళ్ల ద్వారా 50 కి పైగా గ్రామాల్లో నేడు పార్టీ బాధ్యతలలో ఉన్న అజీజ్ పాషా, ఉజ్జిని రత్నాకర్ రావు, పల్లా వెంకటరెడ్డి, యాదగిరి రావు, వైజైహింద్ రెడ్డి తదితరులము గ్రామాల్లో ప్రచారంలో పాల్గొన్నాము. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా వందల గ్రామాల్లో జరిగింది.

### 18 ఏండ్లకే ఓటింగ్ హక్కు:

1972లో ఎఐఎస్‌ఎఫ్ జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన సుధాకర రెడ్డి, ప్రధాన కార్యదర్శి సి కె చంద్రప్పన్ 18 ఏళ్లకు ఓటు హక్కు సాధించే ఉద్యమానికి నేతృత్వం వహించారు. ఢిల్లీ వీధులలో భారీ యువజన ర్యాలీలు నిర్వహించారు. ఆ సందర్భంగా రాష్ట్ర కేంద్రాలలో పెద్ద ఎత్తున విద్యార్థి యువకులను సమీకరించి ప్రదర్శనలు జరిగినవి.1973 అక్టోబర్లో సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు అధిక ధరలు.. భూ సంస్కరణలు తదితర సమస్యలపై లక్షలాదిమందితో ఢిల్లీ పార్లమెంటును ముట్టడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేలాది మంది యువకులను సమీకరించటంలో సుధాకర రెడ్డి పాత్ర కీలకమైనది. ఈ కార్యక్రమంలో హైదరాబాదు నుండి 50 మందికి పైగా యువకులతో నేను పాల్గొన్నాము.

### జై ఆంధ్ర ఉద్యమం:

సుధాకర రెడ్డి గారు ఎఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న కాలంలోనే 1972–73లో జై ఆంధ్ర ఉద్యమం మొదలైంది. కమ్యూనిస్టు పార్టీ, యువజన సమాఖ్య అనేక ఆటుపోట్లను ఎపిలో ఎదుర్కొన్నది. ఆ సందర్భంలో సుధాకర రెడ్డి గారు రాజకీయ నాయకులు కొంతమంది వారి స్వప్రయోజనాల కోసం ప్రత్యేక ఆంధ్ర ఉద్యమాన్ని తీసుకొచ్చి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి దెబ్బతీసే ప్రయత్నం ఉన్నదని.. దీనికి వ్యతిరేకంగా యువకులను చైతన్యం చేస్తూ..వివిధ ప్రాంతాల్లో సమావేశాలు ఏర్పాటు చేశారు. ఆ సందర్భంగా యువకులతో విజయవాడలో సమావేశం జరిగింది.

1978 నుండి రాష్ట్ర రాజకీయాల్లో సుధాకర రెడ్డి గారు క్రియాశీలకమైన పాత్ర పోషించారు. కర్నూలు, నల్లగొండ, మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాల్లో భూ పోరాటాలతో పాటు వెనుకబడిన ప్రాంతాలకు కృష్ణా, గోదావరి నదీ జలాలు అందించే ప్రాజెక్టులు చేపట్టాలని సదస్సులు, పాదయాత్రలు చేపట్టారు.

### సుధాకర రెడ్డిగారు నాయకత్వం వహించిన పోరాటాలు:

రాష్ట్ర సిపిఐ రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలో ఉన్న సందర్భంలో 2000 సంవత్సరంలో విద్యుత్ రేట్లు పెంపుదలకు నిరసిస్తూ ఉద్యమించాలని పిలుపు ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని నడిపారు. చివరికి ఆగస్టు 28 న రాష్ట్ర అసెంబ్లీని ముట్టడించాలని పిలుపునిచ్చి.. అన్ని వామపక్ష, ప్రజాతంత్ర పార్టీలను భాగస్వాములు చేసినారు. ఆ సందర్భంగా బషీర్బాగ్ లో జరిగిన కాల్పుల్లో తృటిలో ప్రాణపాయం నుంచి తప్పించుకున్నారు. తీవ్రమైన కేసులు ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా వందలాదిమందిని అరెస్టులు.. జైళ్లలో నిర్బంధించారు.

శాశ్వత కరువు నివారణ.. ఫ్లోరోసిస్ బారి నుండి రక్షించేందుకు నల్లగొండ జిల్లాకు కృష్ణా జలాలు అందించాలని, ఎస్ఎల్‌బిసి సొరంగ పథకం పూర్తి చేయాలని, గోదావరి జలాలు శ్రీరాంసాగర్ రెండవ దశ ద్వారా 2.5 లక్షలు ఎకరాలకు నల్లగొండ జిల్లాకు అందించే కాల్వ పనుల చేపట్టాలని రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శిగా 1996 97 సం. లో జిల్లాలో చేపట్టిన అనేక కార్యక్రమాలతో పాటు జిల్లా కలెక్టరేట్ ముట్టడి లో పాల్గొన్నారు. 2003 సెప్టెంబర్ లో డిండి మండలం నుండి నల్లగొండ వరకు 120 కి. మీ. పాదయాత్రకు 60 సంవత్సరాలు వయసులో స్వయంగా నాయకత్వం వహించి ఆరు రోజులు 500 మంది కార్యకర్తలతో నడిచారు. అదేవిధంగా తన సొంత జిల్లా మహబూబ్‌నగర్ జిల్లాకు చేపట్టిన ఎత్తిపోతలు పూర్తి చేయాలని అనేక ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు.

1998లో 2004లో నల్లగొండ పార్లమెంటు నుండి ఎన్నికైన అనంతరం జిల్లాలో ఫ్లోరిన్ నివారణకు, రాచకొండ భూములను మిలీట్రి స్థావరాలకు ఇవ్వకుండా, ఎత్తిపోతల పథకాలు పూర్తికి, జిల్లా కేంద్రంలో యూనివర్సిటీ స్థాపనకు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టు పనులు పూర్తికి చేపట్టిన ఉద్యమాలలో పాల్గొని వాటిని అమలు చేయించారు.

### కార్యకర్తలతో మమేకం :

కార్యకర్తలతో మమేకమై ఉత్సాహాన్ని నింపేవారు. హుందాతో కూడిన రాజకీయపంథా సుధాకర రెడ్డి ని అజాతశత్రువుగా నిలిపింది. మాటల్లో సౌమ్యత, మనసులో ఆర్ధత, ఆచరణలో నిబద్ధత, కార్యకర్తల పట్ల ఆత్మీయత, వామపక్ష ప్రజా సంఘాలతో సౌహార్ద్రత కలిగి ఉండేవారు. ఈ లక్షణాలు సురవరాన్ని పార్టీలకు అతీతంగా అందరి వాడిని చేశాయి.

సురవరం గత కొంతకాలం నుండి ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్తో బాధపడుతూ చికిత్స పొందుతూ.. రాష్ట్ర పార్టీ మహాసభలు ఆగస్టు 20–22 తో ముగిసిన రాత్రే 10.20 గం. లకు (83 వ సంవత్సరంలో) మన నుండి దూరమైనారు. వారి భౌతికకాయాన్ని పరిశోధనల కోసం మెడికల్ కాలేజీకి దానం చేయాలని, నేత్రదానం చేయాలని కోరినమేరకు చేయడం జరిగింది.

ఉజ్జిని రత్నాకర్ రావు, 9490952646

# కష్టజీవుల పోరాటయోధుడు

మార్క్సిజం వెలుగులో ఎర్రజెండా నీడలో అంతిమ శ్వాస వరకు ఎత్తిన జెండా దించకుండా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఒకే పార్టీలో కొనసాగి ఎందరికో ఆదర్శప్రాయుడుగా నిలిచి పేద ప్రజల గుండెల్లో చిరస్మరణీయమైన ముద్రవేసిన కష్టజీవుల పోరాటయోధుడు కామ్రేడ్ సురవరం సుధాకరరెడ్డి ఈ నెల 22 నాడు మరణించడం కడు విషాదకరం. విద్యార్థి దశ నుండి పోరాట స్వభావాన్ని అలవర్చుకొని అతి సాధారణ కార్యకర్త నుండి అంచెలంచెలుగా ఎదిగి జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించి తెలుగు నేల నుండి మూడు పర్యాయాలు భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ) జాతీయ ప్రధాన కార్యదర్శిగాను, రెండు పర్యాయాలు నల్గొండ పార్లమెంట్ సభ్యుడుగాను నిరుపమాన సేవలు అందించారు.

సురవరం సుధాకరరెడ్డి తన పదేళ్ల వయస్సులోనే సాహిత్యం చదవడం అలవరచుకున్నారు. విద్యార్థి దశలో ఉన్నప్పుడే ఆయనను కమ్యూనిస్టు భావజాలం ఎంతగానో ఆకర్షించింది. ఫలితంగా ఆయన విద్యార్థి దశ నుంచి ప్రశ్నించడం అలవరచుకున్నారు. సురవరం సుధాకరరెడ్డి 1957లో కర్నూలులోని మున్సిపల్ పాఠశాలలో ఎస్.ఎస్. ఎల్. సి చదువుతున్న సమయంలో 15 ఏళ్ల వయసులో పాఠశాలల్లో ప్రాథమిక అవసరాలకోసం చేపట్టిన ఆందోళన కర్నూలు జిల్లాలోని అన్ని పాఠశాలలకు విస్తరించి ఉద్యమంగా మారడంతో అది ఆయన జీవితానికి రాజకీయ బాటలు పరిచింది అని చెప్పవచ్చు.

సురవరం సుధాకరరెడ్డి 19 ఏళ్లకే అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎ.ఐ.ఎస్.ఎఫ్) కర్నూలు పట్టణ విభాగానికి కార్యదర్శిగా ఎన్నికై 1960 నాటికి కర్నూలు జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1962లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఆయా విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం 56 రోజుల పాటు ఏకధాటిగా నిర్వహించిన సమ్మెకు సురవరం సుధాకరరెడ్డి నాయకత్వం వహించి సరికొత్త చరిత్ర సృష్టించారు. ఆయన 1964లో కర్నూలులో బి.ఏ చదువుతున్న సమయంలో కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ప్రతి విద్యార్థికి చదువు,పోరాటం రెండు కళ్ళు అని ఆయన తరచుగా పేర్కొనేవారు. డిగ్రీ తర్వాత విజయవాడలోని విశాలాంధ్ర దినపత్రికలో సురవరం సుధాకరరెడ్డి పనిచేయాలనుకున్నారు. కాని పార్టీ ఆదేశం మేరకు ఆయన 1965లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్.ఎల్.బి కోర్సులో చేరి కళాశాల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఎ.ఐ.ఎస్.ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యతలు చేపట్టారు. 1967లో ఉస్మానియా విశ్వవిద్యాలయం లా కాలేజీ నుండి ఎల్. ఎల్.బి డిగ్రీని పొందారు. 1968లో ఎల్.ఎల్.ఎమ్ కోర్సులో చేరినప్పటికి ఆయన విద్యార్థి నాయకుడిగా కొనసాగుతుండటంతో దాన్ని పూర్తి చేయలేకపోయారు.

కేరళకు చెందిన చంద్రప్పన్‌తో కలసి సురవరం సుధాకరరెడ్డి '18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించాలి' అని 1969 లో పార్లమెంటు ముందు మహాప్రదర్శన నిర్వహించారు. 1970లో ఎ.ఐ.ఎస్.ఎఫ్ జాతీయ అధ్యక్షుడుగా ఎన్నికై అనేక విద్యారంగ సమస్యల పరిష్కారాల కోసం ఉద్యమించారు. అలాగే ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో విద్యార్థి సంఘాన్ని పునరుద్ధరించడంలో ఆయన ప్రముఖ పాత్ర వహించాడు. సోవియట్ యూనియన్, చెకొస్లొవేకియా, హంగేరి, ఆఫ్ఘనిస్తాన్ లాంటి దేశాల్లో జరిగిన సమావేశాల్లో ఆయన అంతర్జాతీయ విద్యార్థి సంఘం కార్యవర్గ సభ్యుని హోదాలో పాల్గొన్నారు. 1972లో ఎ.ఐ.వై.ఎఫ్ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి కాశ్మీర్ నుంచి కేరళ వరకూ విద్యార్థి, యువజనోద్యమాల బలోపేతానికి విస్తృతంగా పర్యటించారు. విద్యార్థి, యువజన ఉద్యమాల్లో నిరసనలు చేస్తున్న క్రమంలో ఆయన దేశవ్యాప్తంగా ఢిల్లీ, కలకత్తా, పాట్నా, లక్నోలతోపాటు అనేక చోట్ల నిర్బంధాలకు గురయ్యారు.

రాజమండ్రిలో 1974లో జరిగిన సి.పి.ఐ రాష్ట్ర మహాసభలో సురవరం సుధాకరరెడ్డి పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికై రెండు పర్యాయాలు 1984 వరకు ఆ బాధ్యతలు నిర్వహించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సురవరం సుధాకరరెడ్డి 1985, 1989 లలో ఎం.ఎల్.ఎ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. మళ్ళీ పార్టీ అదేశానుసారం 1994 లో కర్నూలు జిల్లాలో పార్టీ బలంగా ఉన్న డోన్ నియోజకవర్గంలో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డిపై పోటీ చేసిననూ ఆ ప్రాంతాల్లో ఫ్యాక్షన్ ముఠాలు రిగ్గింగ్‌కు పాల్పడటంతో ఆయన ఓటమి చెందారు. సురవరం సుధాకరరెడ్డి 1998 లో నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేసి 12 వ లోక్ సభకు తొలిసారిగా గెలుపొందారు. ఆ సమయంలోనే మానవ వనరుల అభివృద్ధి కమిటి, ఔషధ నియంత్రణ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. కాని 13 నెలలకే పార్లమెంటు రద్దు కావడం గమనార్హం.

సురవరం సుధాకరరెడ్డి 2000 సంవత్సరంలో సి.పి.ఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగాను, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఆ 2000 సంవత్సరంలో విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాలు చేసిన పోరాటంలో ఆయన కీలక పాత్ర పోషించారు. 2004 లో నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి 14వ లోక్‌సభకు రెండవసారి ఎన్నికయ్యారు. ఆ విధంగా ఆయన నల్గొండ నియోజకవర్గం నుండి రెండుసార్లు (1998 మరియు 2004) పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యారు. లోక్‌సభలో ప్రజా సమస్యలను లేవనెత్తడం లో సురవరం సుధాకరరెడ్డి ముందుండేవారు. పార్లమెంటు వేదికగా నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్ సమస్య, విదేశాల్లో నల్లధనం, దేశంలో రైతుల ఆత్మహత్యలు, అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం, సామాజిక భద్రత, జిల్లాలో సాగునీటి పథకాల అమలు మరియు కరువు మొదలైన అంశాలపై ఆయన ప్రజాప్రతినిధిగా ప్రజాపక్షం వహించి ప్రజాగొంతుకగా నినదించారు. 2004 లోనే ఆయన కార్మికశాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ అయ్యారు. అలాగే ఆయన ఐక్యరాజ్యసమితిలో భారత ప్రతినిధిగా ప్రసంగాలు చేశారు.

హైదరాబాద్‌లో 2008 లో జరిగిన పార్టీ జాతీయ 20 వ మహాసభలో సి.పి.ఐ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా సురవరం సుధాకరరెడ్డి ఎన్నికయ్యారు. 2012 (పాట్నాలో), 2015 (పుదుచ్చేరిలో), 2018 (కొల్లం)లలో జరిగిన జాతీయ కాంగ్రెస్ సందర్భంగా ఆయన సి.పి.ఐ జనరల్ సెక్రటరీగా వరుసగా మూడుసార్లు ఎన్నికైనారు. చంద్రరాజేశ్వరరావు తరువాత సి.పి.ఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన రెండో తెలుగు వ్యక్తి సురవరం సుధాకరరెడ్డి . చంద్ర రాజేశ్వరరావు అడుగుజాడలలో సురవరం సుధాకరరెడ్డి పురోగమించారు. ఆయన భారత కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధిగా ఆయన అమెరికా, చైనా, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, ఫ్రాన్స్, పాకిస్తాన్, ఇటలీ దేశాల్లో ఆయా కమ్యూనిస్టు పార్టీల సమావేశాలకు హాజరయ్యారు.

తెలంగాణ ఉద్యమంలో సురవరం సుధాకరరెడ్డి కీలక పాత్ర పోషించారు. గతంలో విశాలాంధ్ర కోసం ఉద్యమించిన భారత కమ్యూనిస్ట్ పార్టీ మలిదశ తెలంగాణ పోరాటంలో క్రమంగా తన నిర్ణయాన్ని మార్చుకోవడంలో ఆయన క్రియాశీలంగా వ్యవహరించారు అని నిర్దిష్టంగా చెప్పవచ్చు. ప్రత్యేక తెలంగాణ డిమాండ్‌కు మద్దతు ఇవ్వడం సరైనదే అని ఆయన సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శిగా పార్టీ కేంద్ర నాయకత్వాన్ని, ఆంధ్రలోని తన సహచరులను సురవరం సుధాకర రెడ్డి ఒప్పించగలగడం అనన్య సామాన్యం. ఆ రకంగా తెలంగాణ ప్రజాభిప్రాయం మేరకు ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ ఆకాంక్ష కు అనుగుణంగా పార్టీ నిర్ణయాన్ని ప్రకటింపజేయడంలో ఆయన ముఖ్య పాత్ర పోషించారు అని నిస్సందేహంగా చెప్పవచ్చు.

భూస్వామ్య కుటుంబంలో జన్మించిన సురవరం సుధాకర్రెడ్డి తొలిసారిగా కర్నూలు జిల్లా మొలగవల్లి గ్రామంలో మిగులు భూములపై భూపోరాటంలో పాల్గొన్నారు. అనేక పోరాటాల ఫలితంగా ఎట్టకేలకు 250 మంది పేద కుటుంబాలకు పంపిణీ చేశారు. మెదక్, నల్లగొండ, అనంతపురం జిల్లాలలో జరిగిన అనేక భూపోరాటాలలో ఆయన ముందుండి ఉద్యమించారు. ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లా పెదకొత్తపల్లి మండలంలో భూపోరాట యోధుడు చంద్ర రాజేశ్వరరావుతో కలిసి భూ ఆక్రమణోద్యమ ఫలితంగా 300 ఎకరాలను పేదలకు పంచజేయడంలో ఆయన ప్రముఖంగా ఉద్యమించారు. అలాగే పేదలకు కరువు పెన్షన్‌కోసం ఎంతగానో ఉద్యమించి విజయం సాధించారు. స్పష్టమైన అభిప్రాయాలతో అనర్గళంగా మాట్లాడగలిగే ఉపన్యాసకుడుగా సురవరం సుధాకరరెడ్డి పేరు గడించారు. రాజకీయ, సామాజిక, చారిత్రక విషయాలను విశ్లేషణాత్మకంగా వివరిస్తూ ఉపన్యసించడం ఆయన ప్రత్యేకత. ఆయన ప్రసంగా లు ఎందరినో ఆకట్టుకున్నాయి. అలా ఆయన తన వాగ్ధాటితో ఎంతోమందిని ప్రభావితం చేశారు. ఆయన వామపక్షాల ఐక్యతను ఆశించారు.

వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ అనారోగ్యంతో ఉన్నా కూడా అంతిమ శ్వాస దాకా పార్టీ ఆశయాల కోసం పరితపించిన పోరాటయోధుడు కామ్రేడ్ సురవరం సుధాకరరెడ్డి మరణం కష్టజీవులకు, భారత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు. ఆదర్శాలు అందరూ నొక్కి వక్కాణిస్తారు. కాని కొందరు మాత్రమే ఆ ఆదర్శాలను కడదాకా ఆచరించి భావి సమాజానికి ఆదర్శప్రాయులుగా నిలుస్తారు.

***ఈ రోజు ఆయన సంస్మరణ సభ సందర్భంగా ఆయనకు వినమ్ర నివాళులు అర్పించుదాం!***

**జె.జె.సి.పి.బాబూరావు, రీసెర్చ్ స్కాలర్**
94933 19690

## శాశ్వత పరిష్కార దిశగా బాక్స్ కల్వర్టు పనులు



**ప్రజాపక్షం/కాప్రా :** చిలుకానగర్ ఉప్పల్ ప్రధాన రహదారిలో బీరప్పగడ్డ, ఇతర ప్రాంతాల నుండి వచ్చే వర్షపు నీరు ఇర్రిగేషన్ నాలాలో వెళ్లే విధంగా శాశ్వత పరిష్కారంగా బాక్స్ కల్వర్టు పనులు జరుగుతున్నాయని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తెలిపారు. రూ.17 లక్షల వ్యయంతో నిర్మితమవుతున్న ఈ పనులను జిహెచ్ఎంసి ఏఈ రాధిక, వర్క్ ఇనస్పెక్టర్ కేదారీతో కల్సి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పది రోజుల క్యూరింగ్‌లో భాగంగా ద్విచక్రవాహనదారులకోసం కల్వర్టు తెరచి వెసులు బాటు కల్పించాలని ఎఇని కోరారు.

## దివ్యాంగుల సంక్షేమం కోసం పోరాటం



**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** దివ్యాంగులకు ప్రభుత్వపరంగా రావల్సిన అన్ని హక్కులు, సంక్షేమ పథకాలు లభించే లక్ష్యంగా కృషి చేస్తామని వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వినయ్‌కుమార్ తెలిపారు. పోరాట సమితి 18వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. మంద కృష్ణ మాదిగ 2007లో స్థాపించిన పోరాట సమితి ద్వారా వికలాంగులతో పాటు వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికుల పెన్షన్ల గురించి పోరాటం చేసి సత్ఫలితాలు సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, మనోహర్, షేక్ షబీనా, శాంత బాయి. లక్ష్మి, రాము, రజిత, కీర్తి,ముత్తమ్మ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



## మహిళా గురుకుల కళాశాలలో ఘనంగా క్రీడా దినోత్సవం

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** శామీర్‌పేటలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రి కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవంతో పాలు తెలుగ బాషా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ క్రీడా దినోత్సవంలో బాగంగా ఫిజికల్ డైరక్టర్ క్రీడల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అలాగే తెలుగు బాష దినోత్సవం పురస్కరించుకుని తెలుగు హెచ్‌ఒడి డాక్టర్ హర్షిత తెలుగు బాష గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఆధ్యాపకురాలు ధనవేణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### ఎఎంసి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహ్మాయాదవ్

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్దితో కృషి చేస్తుందని మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహాయాదవ్ అన్నారు. శుక్రవారం మూడుచింతలపల్లి మున్సిపాలిటి ఉద్దెమర్రిలోని అక్కన్న మాదన్న ఆలయంలో రూ. 50 లక్షలతో రాజగోపురం, పుష్కరఘాట్, పుష్కరిని, నిరాలి మండపం వంటి నిర్మాణ పనులను మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహాయాదవ్ ప్రారంబించారు. అంతకుముందు ఆలయంలో దేవతమూర్తులకు చైర్మన్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటి నిర్వాహకులు చైర్మన్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మేడ్చల్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్‌యాదవ్ ఆలయానికి రూ. 50 లక్షలు మంజూరు చేయించి అభివృద్ధి పనులకు పూనుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పవన్‌కుమార్, ఆలయ కమిటి చైర్మన్ నిర్మల, మాజి వైస్ ఎంపిపి మంద శ్రీనివాస్‌రెడ్డి, మాజి సర్పంచ్ దోసకాయల వెంకటేష్, నాయకులు జగన్నాదం, లక్ష్మారెడ్డి, యాదగిరి, వేణుగోపాల్‌రావు, బస్వారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు స్నాచర్ల అరెస్టు

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి:** టీచర్స్ కాలనీలో చైన్‌స్నాచింగ్‌కు పాల్పడిన ఇద్దరు యువకులను మల్కాజిగిరి ఎస్‌ఓటి పోలీసులు అరెస్టు చేసి స్నాచింగ్ చేసిన మూడు తులాల నాలుగు గ్రాముల బంగారు పుస్తెల తాడు, బైకు స్వాధీనం చేసుకొన్నారు. అరెస్టయిన నిందితులు మస్క ప్రోహిత్ (22), కాంద్రేగుల లక్ష్మణ్ గౌడ్‌లు గురువారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఉప్పల్‌లోని టీచర్స్ కాలనీలో నడుచు కుంటూ వెళుతున్న మండ్ల దాసమ్మ మెడలోంచి బంగారు పుస్తెల తాడును లాక్కొని పరారయ్యారు. సిసిటివి కెమెరాల్లో నిగూఢమైన దృశ్యాల ఆధారంగా మల్కాజిగిరి ఎస్‌ఓటి ఇనస్పెక్టర్ చంద్రశేఖర్ బృందం కేవలం 10 గంటల వ్యవధిలో నిందితులను అరెస్టు చేయగలిగారు.





## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని అలియాబాద్ మాజి సర్పంచ్ గుర్క కుమార్ అన్నారు. శుక్రవారం అలియాబాద్ మున్సిపాలిటిలోని ప్రాధమిక పాఠశాలకు మాజి ఉపసర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి బీరువా, టై, బెల్టులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువు కునే విద్యార్థులకు కనీస మౌళిక వసతులు కల్పిం చేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల హెచ్ఎం నిహారిక, మాజి వార్డు సభ్యుడు గోపి, గ్రామస్థులు గాదె వెంకటేష్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## హిందూ ఉత్సవ కేంద్ర సమితికి రూ.3,01,116 విరాళం

**ప్రజాపక్షం/తాండూరు:** తాండూరు హిందూ ఉత్సవ కేంద్ర సమితికి రూ. 3లక్షల వెయ్యి 116లు ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి కుమారుడు పట్నం రినీష్‌రెడ్డి విరాళంగా అందజేశారు. శుక్రవారం తాండూరులో వారి నివాసంలో ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి కుమారుడు పట్నం రినీష్‌రెడ్డిల చేతుల మీదుగా హిందు ఉత్సవ కేంద్ర సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ నర్సిములు, సమితి సభ్యులకు రూ.3లక్షల వెయ్యి 116 లు విరాళాన్ని అందజేశారు. అంతకు ముందు తాండూరు పట్టణంలో ప్రతిష్టాపించిన పలు గణనాథులను పట్నం రినీష్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్బంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ కేంద్ర సమితి సభ్యులు మాజి మున్సిపల్ కౌన్సిలర్ గడ్డలి పరిమళ రవిందర్, యువ నాయకులు బిర్కట్ రఘు, పునీత్‌కుమార్, సంకేత్, కమిటి సభ్యులు పర్యాద రామకృష్ణ, పరమటి వెంకట్, తదితరులు ఉన్నారు.

# నకిలీ పత్రాలతో ప్లాట్లు అమ్మి సొమ్ము చేసుకుంటున్న ముఠా అరెస్ట్

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** నకిలీ పత్రాలతో భూములను అమ్మి సొమ్ము చేసుకుంటున్న ఓ ముఠాను కటకటాల వెనక్కు పంపారు. తన భార్యతో సహా తాను చనిపోయాడంటూ తమ ప్లాట్‌ను అమ్మిన విషయాన్ని గుర్తించిన ఓ బాధితుడు అందించిన ఫిర్యాదుతో కొనసాగించిన దర్యాప్తు ఫలితంగా ఈ ముఠా పోలీసులకు చిక్కింది. రాంపల్లి నివాసి బైక్ మెకానిక్ బీగూడెం అరవింద్, స్థిర వ్యాపారులు సంపంగి సురేష్, ఈగ హరిప్రసాద్, రామంతాపూర్ నివాసి చెక్కల సోమనాథ్, బాలాపూర్ మండలం రాఘవేంద్రనగర్ నివాసి కోట్ల నాగేంద్రప్రసాద్, సైదాబాద్ నివాసి మహ్మద్ హుస్సేన్,ఇబ్రహీంపట్నం సమీపంలోని ముకునూర్ నివాసి శేఖర్, విజయవాడకు చెందిన వనజలు అరెస్టయిన వారిలో ఉన్నారు.



సులభంగా డబ్బు సంపాదించుకోవాలని సురేష్, హరిప్రసాద్, సోమనాథ్‌లు పథకం ప్రకారం నగర శివారు ప్రాంతాలైన కీసర, ఘట్‌కేసర్ ప్రాంతాల్లో స్థల యజమానులు దూరంగా ఉన్న ఖాళీగా ఉన్న స్థలాలు గుర్తించి వాటికి మిగిలిన నిందితులతో కల్సి సేల్ డీడ్, ఈసి, సర్టిఫైడ్ సేల్ డీడ్‌లాంటి నకిలీ పత్రాలు సృష్టించే వారు. ఆ తర్వాత కొనుగోలుదార్లను నమ్మించిన ఈ ముఠా ఇప్పటి వరకు 5 ప్లాట్లకు నకిలీ పత్రాలను సృష్టించి మూడు ప్లాట్లను అమ్మి సొమ్ము చేసుకొన్నారు. ఇదే తరహాలో వారంతా కల్సి ఓ ప్లాట్‌కు చెందిన దంపతులు చనిపోయినట్లు, కొంత డబ్బు ఆశ చూపి విజయవాడకు చెందిన వనజను వారసురాలిగా చిత్రీకరిస్తూ సృష్టించిన నకిలీ భూపత్రాలతో రూ. 75 లక్షల విలువ చేసే ప్లాట్‌ను ఈ ముఠా అమ్మేసారని ఇనస్పెక్టర్ తెలిపారు.

ప్లాట్‌కు వారసురాలిగా ఉన్న మహిళతో పాటు ముఠాలోని ఏడుగురిని అరెస్టు చేసామన్నారు.

## ధృవీకరణ పత్రాలు జాప్యం లేకుండా జారీ

### అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశం

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** ధృవీకరణ పత్రాల కోసం వచ్చే ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత వ్యవధిలో ఎలాంటి జాప్యానికి తావివ్వకుండా జారీ చేస్తుండాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఘట్‌కేసర్ మండలంలో పర్యటిస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసారు. అక్కడ వివిధ రికార్డులు పరిశీలించిన అనంతరం కులం, లోకల్(స్థానికత) ఆదాయం లాంటి ఇతరత్రా ధృవీకరణ పత్రాల నిమిత్తం విద్యార్థులు, ఉద్యోగాలకు వెళ్లే వారు, ఉపాధి రుణాలు పొందే వారు రెవెన్యూ అధికారులను ఆశ్రయిస్తుంటారని, వీటన్నింటిని ధరఖాస్తుదారులు పొందుపరచిన వివరాలు, జత పరచిన పత్రాలన్నింటిని పరిశీలించటం, అవసరమైన సందర్భాల్లో క్షేత్ర స్థాయికి వెళ్లటం చేయటం ద్వారా ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సత్వరం జారీ చేస్తుండాలే తప్ప ఎవరినీ ఇబ్బందులకు గురిచేయవద్దని సూచించారు.అదే విధంగా పరిపాలనాపరమైన ఫైళ్లను పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం రెవెన్యూ సదస్సులు, భూభారతి సదస్సుల్లో భూసంబంధిత అర్జీలు ఏ మాత్రం పరిష్కరమయ్యాయని ప్రశ్నిస్తూ సత్వరమే అపరిష్కృత ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యాలయ సిబ్బంది, శిక్షణ పొందిన సర్వేయర్ల పని తీరును అడిగి తెల్సుకొన్నారు. అనంతరం ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్ రాజేష్‌తో కల్సి ఏదులాబాద్ చెరువులో వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఘట్‌కేసర్ తహసీల్దార్ రజని, డిటి రాజేందర్, సీనియర్ అసిస్టెంట్ ఆదిత్య, సర్వేయర్ రూప, తదితర రెవెన్యూ సిబ్బంది ఈ కార్యక్రమంలో ఉన్నారు.







## నిమజ్జన ఉత్సవాలకు సకల ఏర్పాట్లు చేస్తున్నాం

### కలెక్టర్ మనుచౌదరి

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి:** ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా వినాయక నిమజ్జన ఉత్సవాలు పూర్తయ్యే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ మనుచౌదరి తెలిపారు. శుక్రవారం ఆయన అదనపు డిసిపి పురుషోత్తంతో కల్సి శామీర్‌పేట చెరువులో వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వినాయక మండపాల నుండి ప్రతిమలతో వచ్చే వాహనాల రాకపోకలకు సరిపడే విధంగా రోడ్డు నిర్మించాలని ఆర్ అండ్ బి విభాగ అధికారులను ఆదేశించారు. ఇటీవలి భారీ వర్షాలతో నిండు కుండలా మారిన చెరువులో ఎలాంటి ప్రమాదాలు వాటిల్లకుండా ఉండే విధంగా బ్యారికేడ్లు, పకడ్బందీగా నిర్మించటంతో పాటు చెరువు వద్ద రెండు పాయింట్లలో క్రేన్‌లు ఏర్పాటు చేయాలన్నారు. లైటింగ్, పారిశుధ్యం, పోలీసు బందోబస్తు, గజ ఈతగాళ్లు, వైద్య సదుపాయం, మౌలిక వసతులు కల్పించటం పట్ల శ్రద్ద వహిస్తూ తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కలెక్టర్ వెంట కీసర ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, శామీర్‌పేట తహసీల్దార్ యాదగిరి రెడ్డి, శామీర్‌పేట ఇనస్పెక్టర్ శ్రీనాథ్, ఎస్ఐ శశివర్ధనరెడ్డి, ట్రాఫిక్ ఇనస్పెక్టర్ మధుసుధన్‌లతో పాటు సంబంధిత అధికారులు ఉన్నారు.

### ప్రభుత్వ ఉద్యోగులు సేవా నిరతితో విధులు నిర్వహించాలి

అంకిత భావం, సేవా నిరతితో ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులు నిర్వహించటం ద్వారా ప్రజల మన్ననలు పొందగలుగు తారని జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు. జిల్లా స్పోర్ట్స్ అధికారి గోపాలరావు పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం జరి గిన కార్యక్రమంలో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ప్రభుత్వ ఉద్యోగిగా 35 ఏళ్ల పాటు 14 జిల్లాల్లో బాధ్యతగా సేవ లందించారన్నారు. జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా బాలికలకు సైకిళ్లు ఇప్పించే విధంగా ఆయన కృషి చేసారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, జిల్లా మైనార్టి అధికారి కాంతమ్మ, డిఎంహెచ్‌ఓ ఉమాగౌరి, బిసి వెల్ఫేర్ అధికారి ఝాన్సిరాణి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేలా కృషి

### ఎంపి ఈటల రాజేందర్



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు కట్టలేని పేద విద్యార్థులు తిరిగి ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని మేడ్చల్ మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం భారతీయ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్, మహిత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త సహకారంతో సిఎస్ఆర్ నిధులతో శామీర్‌పేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫర్నీచర్, ఆర్ఒ ప్లాంట్ ప్రారంభించారు. దాతలు ఇచ్చిన సిఎస్ఆర్ నిధులతో పాఠశాలలు, ఆస్పత్రులను అభివృద్ధి చేసుకుందామని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బిజెపి నాయకుడు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, మాజీ ఎంపిపి చంద్రశేఖర్‌యాదవ్, బిజెపి శామీర్‌పేట అధ్యక్షుడు కొరివి కృష్ణ, బిజెపి మాజీ అధ్యక్షుడు కైర యాదగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


**దుండిగల్‌లో :** జాతీయ క్రీడా దినోత్సవం అంటే భారత గడ్డమీద పుట్టిన హాకీ ఒంటి చేత్తో గెలిపించిన భరతమాత ముద్దుబిడ్డ విశ్వ విజేత ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నామని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. అనంతరం మాట్లాడుతూ, ప్రపంచంలో ఎక్కడాలేని యువసంపద కేవలం భారత దేశానికి మాత్రమే ఉన్నది. యువత వ్యసనాలకు దూరంగా ఉంటూ వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని అన్ని క్రీడల్లో రాణించి దేశానికి గొప్ప పేరు తీసుకొని రావాలని సూచించారు. ప్రస్తుతం దేశానికి ఒక గొప్ప నాయకులు నరేంద్ర మోడీ దేశాన్ని వృద్ధిలో 11వ స్థానం నుండి నాల్గవ స్థానానికి తీసుకు వచ్చారు. త్వరలో మొదటి స్థానానికి వచ్చే రోజు త్వరలో ఉంది. దానికి ప్రతి ఒక్కరు ముఖ్యంగా యువకులు మేకిన్ ఇండియాలో భాగంగా దేశంలో నైపుణ్యంతో నూతన నిర్మాణానికి నాంది పలికి, స్వదేశీ వస్తువులు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఆర్‌ఐటి చైర్మన్ మర్రి లక్ష్మారెడ్డి మల్కాజ్గిరి ఎమ్మెల్యే రాజశేఖరరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు డా.ఎస్ మల్లారెడ్డి దుండిగల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేశ్వర్ చారీ, ఉపాధ్యక్షురాలు బౌరంపేట్ మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ, రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు సెన్సార్ బోర్డు మెంబెర్ దాసరి శ్యామ్‌రావ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి, సీనియర్ నాయకులు నల్ల రామ చంద్రరెడ్డి, ఎం జంగారెడ్డి, యశ్వంత్‌రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శిలు తురాయి భానుగౌడ్, డి.సీతారాం రెడ్డి, ఉపాధ్యక్షులు ఎంబరి ఆంజనేయులు, రోజా, కార్యదర్శి రాజ్‌కుమార్, కోశాధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

### ఆర్‌టిఎ మెంబర్ జైపాల్‌రెడ్డి

**ప్రజాపక్షం/శామీర్‌పేట:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మేడ్చల్ జిల్లా ఆర్‌టిఎ మెంబర్ బీమిడి జైపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మూడుచింతపల్లి మున్సిపాలిటి పొన్నాల్‌కు చెందిన బాలనర్సింహాకు రూ. 42,500 సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం భారిన పడిన ప్రతి ఒక్కరు ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం సిఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ గడ్డం రమేష్ ఉన్నారు.





## మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై రాష్ట్ర సదస్సు

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి శివబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలో ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలపై సెప్టెంబర్ 7న నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు యాదయ్య, పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు.


## ఎన్నికల నిర్వహణకు రాజకీయ ప్రతినిధులు సహకరించాలి

### కలెక్టర్ ప్రతీక్‌జైన్

**ప్రజాపక్షం/వికారాబాద్ :** రాబోతున్న స్తానిక సంస్థ ఎన్నికలు సాజవుగా నిర్వహించేదుకు సహకరం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ శుక్రవారం జిల్లా స్థాయిలో స్తానిక సంస్థ ల ఎన్నికలపై వివిధ రాజకీయ పార్టీప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి అయా గ్రామ పంచాయతీ ఏదైనా అభ్యతరాలు ఉంటే ఈ నెల 30వ తేదీ వరకు స్వీకరిస్తామన్నారు. జిల్లాలో 2025 జులై 1న అందుబాటులో కి వచ్చిన అసెంబ్లి నియోజకవర్గం వారి ఓటరు జాబితానను సరించి గ్రామ పంచాయతీవార్డుల వారిగా ఓటరు జబితా సిద్ధం చేయడం జరిగిందని ,అభ్యంతరాలు ఉంటే మండల యంపిడిఓకు తెలియజేయాలని అన్నారు. ఈనె 30న మండలల్లో ఎంపీడీఓలు నిర్వహించే రాజకీయ పార్టీల సమావేశంలోకూడా అభ్యంతరాలను జిల్లాలోని జిల్లా పంచాయతీఅధికారులు పరిష్కరిస్తారని అన్నారు. ఈనెల 2న గ్రామ పంచాయతీలలో వార్డుల వారిగా ఫోటోలతో కూడిన తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని అయన అన్నారు.జిల్లాలో 594 గ్రామ పంచాయతీలలో 5058 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 6,98,478 ఓటర్లు నమోదు అయ్యారని ఇందులో 343672 మంది పురుషులు , ,354790 మంది మహిళలు ,16మంది ఇతరు ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.




**నానో యురియ వినియోగంతో అధిక దిగుబడిః** నానోయూరియా వినియోగంతో అధిక దిగుబడి పొదంవచ్చని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ సూచించారు. నానో యూరియా వాడకం ,కలెక్టర్ మాట్లాడుతూ నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. నానో యూరియా వాడకంపై రైతులకు తెలియజేస్తూ వారిని ప్రోత్సహించాలని అయన అధికారులకు సూచించారు. నానోయూరియ అనేది మొక్కలకు నత్రజని పోషకాలు అందించే ద్రవ పదార్ధ ఎరువులని , ఇది ఇండియాన్ అగ్రికల్చరల్ రీసర్చ్ అభివృద్ధి చేసిన విప్లవత్మక ఉత్పత్తి అని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.



## గలంతైన వ్యక్తి మృత దేహం లభ్యం

**ప్రజాపక్షం/కోట్‌పల్లి :** వికారాబాద్ నియోజకవర్గ పరిధిలో ఉన్న కోట్‌పల్లి మండల కేంద్రలో గత బుధవారం వాగులోకి వెళ్లి వ్యక్తి గల్లంతయ్యారు. గల్లంతయిన వ్యక్తి చాకలి సంగమేశ్వర్ (38) ఆచూకీ కోసం దారూర్ సిఐ రాఘు రాములు ఆదేశాల మేరకు గత రెండు రోజులుగా ఎంతగా గాలించిన దోరకాక పోవడంతో, జస్టిస్ కొండా మాధవ రెడ్డి ఫౌండేషన్ కోట్‌పల్లి బోటింగ్ లైఫ్ గాడ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో కోట్‌పల్లి వాగులో చాకలి సంగమేశ్వర్ శవం లబించడం జరిగింది. స్థానిక ఎస్ఐ శైలజ మృతదేహన్ని మర్ప ల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహన్నికుటుంబ సభ్యులకు అందజేసినట్లు పేర్కొన్నారు.

## ఉదయ్ ప్లాంట్ తిరిగి ప్రారంభించాలి

**ప్రజాపక్షం/కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్టలో ఉన్న బిజెపి నాయకుడు పున్నారెడ్డి కుమారుడు అంగవైకల్యంతో ఉన్న ఉదయ్ మరో ఉపాధి చేయలేక తన సొంతంగా ఒక వాటర్ ప్లాంట్‌ను నడుపుతున్నాడు. శుక్రవారం ఎమ్మార్వో అధికారులు, స్థానిక బిఆర్ఎస్ ఎమ్మెల్యే సహకారంతో రాజకీయ కక్ష్య సాధింపుగా సీజ్ చేయడాన్ని ఆకుల సతీష్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదే ప్రాంతంలో 40వాటర్ ప్లాంట్లు యథావిధిగా పనిచేస్తుండగా కేవలం ఉదయ్ ప్లాంట్‌ను మాత్రమే సీజ్ చేయడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. ప్రస్తుతం వినాయ చవితి నవరాత్రుల సందర్భంగా పలు మండపాలకు ఉచితంగా నీటి సరఫరా అందిస్తున్న సమయంలో రాజకీయ కారణాలతో ప్లాంట్‌ను సీజ్ చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఉవెంటనే ఉదయ్ వాటర్ ప్లాంట్‌ను తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి : ఏసిపి

ప్రజాపక్షం/షాద్‌నగర్: గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేందుకు ప్రజలు కృషి చేయాలని షాద్‌నగర్ ఏసిపి లక్ష్మీ నారాయణ సూచించారు. శుక్రవారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రతిష్టించి విఘ్నేశ్వర స్వామికి ఏసిపి లక్ష్మీ నారాయణ, సిఐ విజయ్‌కుమార్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ హిందూ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టి పడే విధంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకునేందుకు భక్తులు కృషి చేయాలన్నారు. వినాయకుల ముందు భజన కీర్తనలతోపాటు భక్తి పాటలు ఆలపించాలే తప్పా సినిమాపాటలు పెట్టి డ్యాన్స్‌లు చేయడం సరికాదని పేర్కొన్నారు. నవరాత్రులు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తేనే మోక్షం లభిస్తుందని, ఈవిషయాన్ని భక్తులు గమనించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు భరత సింహారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మధు, మురళి, నవీన్‌రెడ్డి, ప్రవీణ్ యాదవ్, గోటిక గోపాల్‌రెడ్డి, వ్యక్తి గత కార్యదర్శి నాగరాజు, మల్లేష్, సాయి పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణిస్తే ప్రత్యేక గుర్తింపు

ప్రజాపక్షం/షాబాద్ : క్రీడల్లో రాణిస్తే ప్రత్యేక గుర్తింపు ఉంటుందని గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ కావలి చంద్రశేఖర్ ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హైతాబాద్ మైక్రోసాఫ్ట్, యునైటేడ్ వారి ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం , మేజర్ ధ్యాన్ చంద్ జన్మ దినం సందర్భంగా చెస్ క్రీడ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో షాబాద్, నందిగామ, కొత్తూర్, మండలాల నుండి యువత పాల్గొన్నారు. విజయం సాధించిన వారికి ఎంపిడిఒ అపర్ణ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడలకు ప్రాధ్యానత ఇవ్వాలని చెప్పారు. క్రీడా రంగంలో యువత రాణించినపుడే గ్రామ స్థాయి నుండి దేశం వరకు అన్ని రంగాల్లో గుర్తింపు లభిస్తుందన్నారు. రాష్ట ప్రభుత్వం యువతలో చైతన్యం తెచ్చేందుకు ప్రత్యేక క్రీడ శాఖ ద్వారా తగిన చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వీల్ చైర్ క్రికెట్ అసోసియోషన్ కెప్టెన్ అరుంజై పంచాయతీ కార్యదర్శి మహేందర్, సంస్థ మేనేజర్ రాములు, సిబ్బది రమేష్, సతీష్, మధు, క్రీడకారులు కృష్ణ మైర్య, క్రాంతి చరణ్, సాయి నితీష్, మాధవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్ర సాంకేతిక రంగాలలో యువత ముందుండాలి : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



ప్రజాపక్షం/హయత్ నగర్ : శాస్త్ర సాంకేతిక రంగాలలో యువత ముందు ఉండాలని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చైతన్యపురి డివిజన్ పరిధిలోని దిల్‌సుఖ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఓంనీ ట్రీస్ ఇంటిగ్రేటెడ్ లాబ్స్ ఆధ్వర్యంలో సైన్స్ కల్చర్ ప్రదర్శనను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్, డివిజన్ యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## గ్రామీణ యువతను క్రీడాకారులుగా చేయడమే లక్ష్యం : మధుయాష్కీ



ప్రజాపక్షం/హయత్‌నగర్ : గ్రామీణ యువతను క్రీడాకారులుగా తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని టిపిసిసి ప్రచార కార్యదర్శి మధుయాష్కీ గౌడ్ అన్నారు. మేరా యువ భారత్ ఆధ్వర్యంలో నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలను శుక్రవారం హయత్ నగర్ లోని ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తూ క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అధిక నిధులు ఖర్చు పెడుతుందని వివరించారు. ఈ సందర్భంగా అడ్వెంచర్ క్రీడలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ టి. ఐజయ్య, అబ్దుల్లాపూర్మెట్ ఎంపిడిఒ శ్రీవాణి, అడ్వెంచర్ క్లబ్ ఆఫ్ తెలంగాణ సెక్రెటరీ రంగారావు, మేరా యువ భారత్ జిల్లా అకౌంట్ ఆఫీసర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సురవరం ఆశయసాధనకు కృషి



ప్రజాపక్షం/సరూర్‌నగర్ : నిరుపేదల కోసం అలుపెరగని పోరాటాలు చేసిన మహనీయుడు సురవరం సుధాకర్‌రెడ్డి ఆశయాల సాధనకు కృసి చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారగోని ప్రవీణ్‌కుమార్‌గౌడ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎం.డి.ఫైమిదా, ఇస్కఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.గోపాల్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఐ సరూర్‌నగర్ మండల సమితి సమావేశం కార్యదర్శి బాతరాజు నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30న రవీంద్రభారతిలో జరిగే సురవరం సంతాప సభను సిపిఐ శ్రేణులు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కమలమ్మ, జిల్లెల కృష్ణ, ఎండి.మహబూబ్, రమావత్ సక్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శరీర దృఢత్వానికి క్రీడలు




ప్రజాపక్షం/సరూర్‌నగర్ : క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, శరీర దృఢత్వానికి దోహదపడతాయని విద్యావేత్త లయన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ప్రాంగాణంలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ (టీసిసి) గోపాల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్‌సిసి శిక్షణ పాఠశాల స్థాయిలో అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణ గల నైపుణ్యం కలిగిన యువతను తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

## పార్టీ బలోపేతానికి కార్యకర్తల కృషి

### అందెల ఇంటికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



ప్రజాపక్షం/సరూర్‌నగర్ : కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు నివాసానికి విచ్చేశారు. ఈ మేరకు నాదర్‌గుల్‌లోని అందెల నివాసానికి విచ్చేసిన కిషన్‌రెడ్డిని నియోజకవర్గం బిజేపి నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త పనిచేసి పార్టీ బలోపేతానికి పాటుపడాలని పార్టీ నేతలకు సూచించారు. నంతరం కిషన్‌రెడ్డిని అందెల శ్రీరాములుయాదవ్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రంగారెడ్డి బిజేపి అధ్యక్షులు పంతంగి రాజ్‌భూపాల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు గంగాపురం వెంకట్‌రెడ్డి, బొక్క నర్సింహారెడ్డి, దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు ఓటర్లు, పోలింగ్ స్టేషన్లపై

# అభ్యంతరాలు స్వీకరిస్తాం

### రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్




ప్రజాపక్షం/రంగారెడ్డి: స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి గ్రామ పంచాయితీలలో ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్‌ల జాబితాలలో అభ్యంతరాలు ఉంటే ఈనెల 30వ తేదీ వరకు స్వీకరిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం జిల్లాస్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్‌ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ 2025 జూలై 1న అందుబాటులోకి వచ్చిన అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితాను సరిచేసి గ్రామ పంచాయితీ, వార్డుల వారిగా ఓటరు జాబితా సిద్ధం చేయడం జరిగిందని, వీటిలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే సరిచేసుకోవచ్చని చెప్పారు. అదేవిధంగా పోలింగ్ బూత్‌ల జాబితాలో అభ్యంతరాలు వున్నా తెలియజేయవచ్చని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. అంతేకాకుండా ఈ నెల 30న జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఎంపిడిఒలు నిర్వహించే రాజకీయ పార్టీల సమావేశంలో కూడా అభ్యంతరాలు తెలుపవచ్చని ఆయన తెలిపారు. దీని ఆధారంగా ఈనెల 31న ఆయా అభ్యంతరాలను జిల్లాలోని జిల్లా పంచాయితీ అధికారులు పరిష్కరిస్తారని తెలిపారు.ఈ నెల 2న అన్ని గ్రామ పంచాయితీలలో వార్డుల వారిగా ఫోటోలతో కూడిన తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ కొన్ని తాండాలలో పోలింగ్ బూత్‌లు దాదాపు 5 కిలో మీటర్ల దూరంలో వున్నాయని, కొత్తూరు తదితర ప్రాంతాలలో పరిశ్రమలలో పనిచేస్తున్న వారికి అందుబాటులో ఉండే చోట పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి(డిపిఒ) సురేష్ మోహన్, జెడ్‌పి సిఇఒ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, జిల్లా నాయకులు పానుగంటి పర్వతాలు, సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, నిట్టు జగదీశ్వర్, బిజెపి జిల్లా అధ్యక్షులు రాంభూపాల్ గౌడ్, బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు సత్తు వెంకట రమణరెడ్డి, వివిధ పార్టీల జిల్లా నాయకులు బి.సామ్యేల్, బోసుపల్లి ప్రతాప్, ఎన్.మల్లారెడ్డి, జె.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా పారిశుద్ధ్య చర్యలు

### రంగారెడి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



ప్రజాపక్షం/రంగారెడ్డి: వర్షాలకు సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న నేపథ్యంలో అన్ని మున్సిపాలిటీలు, గ్రామాలలో కీటక జనిత డెంగీ, మలేరియా, చికున్ గున్యా వంటి వ్యాధుల నియంత్రణకు పారిశుద్ధ్య చర్యలు విస్తృతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలో డెంగీ కేసులు ప్రబలే హాట్స్పాట్లను గుర్తించి డెంగీ, మలేరియా, చికున్ గున్యా నివారణకు వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్, పంచాయితీ అధికారులు సమన్వయంతో పారిశుద్ధ్య చర్యలు, ఫాగింగ్, రెసిడ్యుయల్ స్ప్రే చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఖాళీ స్థలాల యజమానులకు చెత్త తొలగించాలని, ఒక వేళ శుభ్రం చేయకుంటే నోటీసులు జారీ చేసి జరిమానాలు విధించాలని మున్సిపల్ కమిషనర్లు, పంచాయితీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆశావర్కర్లు ప్రతిరోజు 50 ఇండ్లను సందర్శించి జ్వర సర్వే, యాంటీ లార్వా ఆపరేషన్ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సెప్టెంబరు వరకు ప్రతి ఇంటిని నాలుగుసార్లు సందర్శించాలన్నారు. మున్సిపాలిటీల్లో స్వచ్ఛ ఆటోలు ద్వారా, గ్రామాలలో పంచాయితీల కార్యదర్శులు ట్రాక్టర్ల ద్వారా ఆడియో క్లిప్ ప్లే చేసి కిటక జనిత వ్యాధుల నివారణ, పారిశుద్ధ్యంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.

**ప్రతి శుక్రవారం డ్రైడే...** ప్రతి శుక్రవారం డ్రైడే రోజున ఉదయం 10 గంటలకు ప్రతి ఇంటిని పరిశుభ్రం చేసుకోవాలని, దోమలు వృద్ధి చెందకుండా చెత్త,నీరు నిల్వకుండా చూసుకోవడంతో పాటు కూలర్లు, కొబ్బరి చిప్పలు, కుండీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి ప్రజలకు సూచించారు.

## డిజెలు వినియోగిస్తే కఠిన చర్యలు

### ఎల్‌బి నగర్ జోన్ డిసిపి సిహెచ్.ప్రవీణ్ కుమార్

ప్రజాపక్షం/హయత్ నగర్ : వినాయక చవితి ఉత్సవాలను సంప్రదాయ పద్ధతిలో జరుపకోవాలని, నిమజ్జనంలో డిజెలను వినియోగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎల్ బి నగర్ జోన్ డిసిపి సి హెచ్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం ఎల్‌బి నగర్ జోన్ పరిధిలో గల మంటప నిర్వహకులతో తన కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజె నిర్వాహకులకు గణేశ్ నిమజ్జనం సందర్భంగా డిజె కార్యక్రమాలు నిర్వహించడానికి ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు. నిబంధనలు ఉల్లఘించి ఎల్ బి నగర్ జోన్ పరిధిలో డిజె నిర్వహిస్తు సిజ్ చేసి కేసు నమోదు చేస్తామని తెలిపారు. కార్యక్రమానికి సుమారు 50 మంది డిజె నిర్వాహకులు, ఎల్ బి నగర్ జోన్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## స్థానిక సమరంలో విజయమే లక్ష్యం

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రజాపక్షం/షాద్‌నగర్: స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు పనిచేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం కేశంపేట మండల కేంద్రంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశాన్ని అధ్యక్షుడు వీరేష్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ శాసన సభ ఎన్నికల్లో తన గెలుపు కోసం ఎలా పని చేశారో అదే తరహాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. బూత్ స్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రతి అభ్యర్థిని గెలిపించుకునేందుకు ప్రణాళిక బద్దంగా పని చేయాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకువెళ్ళేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వరప్ప, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ బాబర్‌ఖాన్, మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి, మాజీ ఎంపిపి శివకుమార్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, డైరెక్టర్ కరుణాకర్, నేతలు కృష్ణారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మహ్మద్ ఇబ్రహీం, రఘునాయక్, జంగ నర్సింహ్మా యాదవ్, భాష్కర్ గౌడ్ పాల్గొన్నారు.



వాటర్ పైపులైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

మున్సిపల్ పరిధిలోని బాలాజీ టౌన్‌షిఫ్‌లో అమృత్ పథకంలో భాగంగా నిర్మించనున్న పైపులైన్ పనులకు ఎమ్మెల్యే శంకర్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచినీరు, డ్రైనేజీ, సిసి రోడ్ల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో చెంది తిరుపతిరెడ్డి, శంకర్‌గౌడ్, ప్రవీణ్, శ్రీకాంత్‌రెడ్డి, ఖదీర్, మురళీ మోహన్, జయప్రకాష్, మున్సిపల్ కమిషనర్ సునీత పాల్గొన్నారు.

## పౌరుషానికి ప్రతీక సర్వాయి పాపన్నగౌడ్

### రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

ప్రజాపక్షం/శంషాబాద్: తెలంగాణ మట్టి పౌరుషానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ననాజ్‌పూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బహుజన విప్లవ వీరుడు, గోల్కొండ సింహం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ ఎంఎల్ఏ ప్రకాష్ గౌడ్ హాజరై స్థానిక మాజీ జెడ్ పి టిసి నీరటి తన్విత రాజు ముదిరాజ్, మండల గౌడ సంఘం, ననాజ్‌పూర్ గ్రామ గౌడ సంఘం ప్రతినిధులు కలిసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సమానత్వం సమాజ శ్రేయస్సుకు ఉత్తమమని, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కోసం మొఘల్ వలసవాదుల ఆధిపత్యానికి నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాడి నిలిచిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. అనేక అణచివేతల నుంచి ప్రజలను విముక్తి చేసేందుకు ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. గోల్కొండ కోటను ఏలిన మహావీరుడు, సామాజిక సమానత్వానికి



ప్రతీక. పాపన్న గౌడ్ వీరత్వం యువతకు స్ఫూర్తి” అని ఎంఎల్ఏ ప్రకాష్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు కె.చంద్రారెడ్డి,నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచులు ఇస్తారీ, రమేష్ యాదవ్, జగన్ గౌడ్, కొడావత్ రవీందర్ నాయక్, రామ్ గోపాల్, కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్, ప్రవీణ్ గౌడ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పర్వతాలు, జంగయ్యకు సన్మానం



ప్రజాపక్షం/షాద్‌నగర్: సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన పానుగంటి పర్వతాలు, బుద్దుల జంగయ్యలను శుక్రవారం షాద్‌నగర్‌లో నిర్వహించిన సమావేశంలో స్థానిక సిపిఐ నేతలు సన్మానించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనునాయక్, మండల కార్యదర్శులు వెంకటేష్, గడ్డం జంగయ్య, షకీల్, నర్సింలు, ఎం.గోవింద్ నాయక్, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం.పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



ప్రజాపక్షం/శంకర్‌పల్లి: మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ శోభారాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్కారు బడుల్లో విద్యార్థులకు మౌలిక సౌకర్యాలు



ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి

ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్: సర్కారు బడుల్లో విద్యార్థులకు మౌళిక సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్‌కుమార్‌రెడ్డి సూచించారు. శుక్రవారం కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్సీ సొంత ఖర్చులతో నిర్మించనున్న మూత్రశాలలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మూత్రశాలలు సక్రమంగా లేకపోవడంతో విద్యార్థినీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థినీలు పడుతున్న ఇబ్బందులను చూడలేకనే తన సొంత ఖర్చులతో మూత్రశాలలను నిర్మింస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తనసహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి సురేందర్, మాజీ సర్పంచులు వెంకటయ్య, జంగయ్య, తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డి, యారం శేఖర్‌రెడ్డి, బాల్‌రాజ్ గౌడ్, మాజీ ఎంపిటిసి యాదయ్య, సింగిల్ విండో డైరెక్టర్ పల్లాటి కృష్ణయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌రెడ్డి, విద్యాకమిటి చైర్ పర్సన్ అనిత తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి లిటిల్ స్టార్ హైస్కూల్‌లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

ప్రజాపక్షం/శంకర్‌పల్లి:శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని లిటిల్ స్టార్స్ హైస్కూల్ లో తెలుగు భాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సంజిత్ కుమార్ మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీ కృష్ణదేవ రాయలు చెప్పిన.. చెయ్యేతి జై కొట్టు తెలుగోడా.. గత మెంతో ఘనకీర్తి గలవోడా.. అనే వేములపల్లి గీతం ఆలపించిన తెలుగువారి రోమాలు నిక్కపొడుచుకుంటాయన్నారు. ప్రతి యేటా ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకొంటామని విద్యార్థులకు చెప్పారు. అనంతరం తెలుగు బోధించే ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## అంటువ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

### ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో కమిషనర్ బి.శరత్‌చంద్ర

ప్రజాపక్షం/గండిపేట: వర్షాకాలంలో ఎక్కడపడితే అక్కడ నీటిని నిల్వ ఉంచకూడదని, అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కమిషనర్ బి శరత్ చంద్ర అన్నారు.బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలోని 22 వార్డులలో అధికారులు ఫ్రై డే డ్రై డే కార్యక్రమనీ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి.శరత్ చంద్ర అధికారులతో కలిసి హాజరయ్యారు.ఇందులో భాగంగా దోమ వల్ల కలిగే మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు నివారించేందుకు పూలా కుండీలు, కులర్లు, కొబ్బరి బొండాలు, పాత టైర్లలో నిల్వ ఉన్న నీటిని ల్వలను పారవేశారు. దీని వల్ల దోమ యొక్క లార్వ దశ విచ్చినం అయి దోమల ఎదుగుదల నశిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం వారానికి ఒక సారి ప్రతి శుక్రవారం జరుగుతుందని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ డీ.చంద్రశేఖర్



రెడ్డి,డీప్యూటీ ఈఈ జి.యాదయ్య,అసిస్టెంట్ ఈఈ వి.రాజ్ కుమార్, ఆర్ఓ కె. శివకుమార్, సూపర్ వైజర్ అధికారులు, వార్డు అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడ

## పది రోజుల్లో ఆసియాకప్

### ఫిట్‌నెస్ టెస్టుకు సిద్ధమైన గిల్..!

ఆసియా కప్ కోసం భారత టెస్టు సారథి శుభ్‌మన్ గిల్ సిద్ధమవుతున్నాడు. మెగా టోర్నీ స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్న గిల్ శుక్రవారం సాయంత్రం ఫిట్‌నెస్ టెస్టు కోసం బెంగళూరు చేరుకున్నాడు. అక్కడి జాతీయ క్రికెట్ అకాడమీలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో అతడు ఫిట్‌నెస్ పరీక్షకు హాజరుకానున్నాడు. ఆసియా కప్ బృందంలోని ప్రతి ఒక్కరికి ఫిట్‌నెస్ టెస్టు తప్పనిసరి అని బీసీసీఐ స్పష్టం చేసినందున.. ఆరోగ్యం మెరుగవ్వడంతో ఈ వైస్ కెప్టెన్ ఫిట్‌నెస్ చాటుకునేందుకు రెడీ అయ్యాడు. ఆసియా కప్ టోర్నీకి పది రోజులే ఉన్నందున భారత క్రికెటర్లు ఫిట్‌నెస్ మీద దృష్టి సారించారు. అనారోగ్యం కారణంగా దులీప్ ట్రోఫీకి దూరమైన గిల్‌కు సైతం ఈ పరీక్ష నిర్వహించనున్నారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో అతడు ఏరోజు యో యో టెస్టులో పాల్గొంటాడనేది తెలియాల్సి ఉంది. ఆసియా కప్ కోసం భారత బృందం దశలవారీగా దుబాయ్‌కు చేరుకోనుంది.

సెప్టెంబర్ 4న అందరూ కలిసి.. తమకు కేటాయించిన హోటల్‌కు వెళ్తారు. మరుసటి రోజు ఐసీసీ అకాడమీలో నెట్స్‌లో సాధన మొదలు పెడుతారు. అయితే.. వైస్ కెప్టెన్ బెంగళూరు నుంచే యూఏఈకి వెళ్తాడని సమాచారం. ఇంగ్లాండ్ పర్యటనలో టెస్టు సారథిగా మెప్పించిన గిల్ పొట్టి ఫార్మాట్‌లోనూ చెలరేగిపోవాలని భావిస్తున్నాడు.



#### భారత్ ఫేవరెట్‌గా

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా జరుగబోయే పదిహేడో సీజన్ ఆసియా కప్‌లో భారత్ ఫేవరెట్‌గా ఆడనుంది. ఇప్పటి వరకూ ఎనిమిది సార్లు (ఏడుసార్లు వన్డే ఫార్మాట్‌లో, ఒకసారి టీ20 ఫార్మాట్‌లో) ఆసియా ఛాంపియన్‌గా నిలిచిన టీమిండియా తొమ్మిదో ట్రోఫీపై గురి పెట్టింది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని టీమిండియా బృందం సెప్టెంబర్ 4న దుబాయ్‌కు చేరుకోనుంది. తొలి పోరులో భాగంగా ఆతిథ్య యూఏఈతో తలపడనుంది. అనంతరం సెప్టెంబర్ 14న పాకిస్థాన్ జట్టును, సెప్టెంబర్ 19న పసికూన ఒమన్ టీమ్‌ను టీమిండియా ఢీకొట్టనుంది.



## టీమిండియా చేతుల్లో చైనా చిత్తు

### హర్మన్‌ప్రీత్ హ్యాట్రిక్

స్వదేశంలో జరుగుతున్న హాకీ ఆసియా కప్‌లో భారత జట్టు బోణీ కొట్టింది. ఆరంభ పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ చైనాకు షాకిస్తూ పాయింట్ల ఖాతా తెరిచింది టీమిండియా. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ హ్యాట్రిక్ గోల్స్‌తో చెలరేగగా ప్రత్యర్థిని చిత్తుగా ఓడించింది. సారథి జోరుకు జుగురాజ్ సింగ్ గోల్ కూడా తోడవ్వడంతో 4–3తో మ్యాచ్‌ను ముగించిన టీమిండియా గ్రూప్ ఏ నుంచి అగ్రస్థానంలో నిలిచింది. రాజ్‌గిర్ వేదికగా ప్రారంభమైన ఆసియా కప్‌లో భారత పురుషుల హాకీ జట్టు అదిరే ఆటతో చైనాను మట్టికరిపించింది. గ్రూప్ దశలోని తొలి పోరులో ఆట మొదలైన కాసేపటికే ప్రత్యర్థి జట్టు తొలి గోల్ చేసి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అయినా సరే ఒత్తిడికి లోనవ్వని భారత బృందం టాప్ గేర్‌లో ఆడింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ చైనా డిఫెన్స్‌ను ఛేదిస్తూ హ్యాట్రిక్ గోల్స్ చేశాడు.

చైనా ఆటగాళ్లు సైతం మరో రెండు గోల్స్ చేయడంతో స్కోర్లు సమం అయ్యాయి. ఉత్కంఠ నెలకొన్న వేళ.. జుగ్‌రాజ్ సింగ్ బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపడంతో టీమిండియా ఆటగాళ్లు సంబురాలు చేసుకున్నారు. ఈ మెగా టోర్నీలో భారత జట్టు ఛాంపియన్‌గా నిలిస్తే ఈ ఏడాది జరుగబోయే ఎఫ్ఐహెచ్ హాకీ వరల్డ్ కప్ బెర్తు కైవసం చేసుకుంటుంది.

### వైదొలిగిన రోజర్ బిన్నీ..

## బిసిసిఐ తాత్కాలిక బాస్ రాజీవ్ శుక్లా!


భారత క్రికెట్ నియంత్రణ మండలి అధ్యక్షుడిగా రోజర్ బిన్నీ వైదొలిగాడు. వయసు పరిమితి కారణంగా ఈ వరల్డ్ కప్ హీరో తన బాధ్యతల నుంచి తప్పుకొన్నాడు. దాంతో, ప్రస్తుతం ఉపాధ్యక్షుడిగా ఉన్న రాజీవ్ శుక్లా మధ్యంతర నాయకుడిగా బాధ్యతలు చేపట్టనున్నాడు. కొత్త ప్రెసిడెంట్ కోసం ఎన్నికలు జరిగేంత వరకూ శుక్లా బీసీసీఐ బాస్‌గా కొనసాగనున్నాడు. అంతేకాదు ఐపిఎల్ ఛైర్మన్‌గానూ శుక్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు.



సౌరవ్ గంగూలీ తర్వాత 2022 అక్టోబర్‌లో బిసిసిఐ బాస్‌గా పగ్గాలు చేపట్టాడు రోజర్ బిన్నీ. తొలిసారి వన్డే వరల్డ్ కప్ గెలుపొందిన భారత జట్టులో సభ్యుడైన బిన్నీ జూలైలో 70వ వసంతంలో అడుగుపెట్టాడు. బీసీసీఐ నిబంధనల ప్రకారం అధ్యక్ష, ఉపాధ్యక్షులకు, సెక్రటరీ, కోశాధికారి.. అందరికీ వయోపరిమితి 70 ఏళ్లు. దాంతో, బిన్నీ తన పదవి నుంచి వైదొలగాల్సి వచ్చింది. కొత్త ప్రెసిడెంట్ ఎంపిక కోసం వచ్చే నెలలో (సెప్టెంబర్) ఎలక్షన్స్ జరుగుతాయి. అప్పటివరకూ రాజీవ్ శుక్లా మధ్యంతర నాయకుడిగా కొనసాగుతాడు. 2020 డిసెంబర్ 18న శుక్లా బిసిసిఐ ఉపాధ్యక్షుడిగా ఎంపికయ్యాడు. బిసిసిఐ అధ్యక్ష ఎన్నికల విషయానికొస్తే.. 30మంది సభ్యులు ఓటు హక్కును వినియోగించుకొని బరిలో ఉన్న అభ్యర్థుల్లో ఒకరిని మూడేళ్ల కాలానికి ఎన్నుకుంటారు. బిసిసిఐ వార్షిక సమావేశంలో కొత్త ప్రెసిడెంట్ పేరును ప్రకటిస్తారు.

# ఫోకస్ సైన్స్

## ఊహాతీతమైన బ్లాక్‌హోల్




అత్యంత విస్తారమైన బ్లాక్‌హోల్‌ను 'కాస్మిక్ బెహెమోత్'గా పేర్కొంటారు. అలాంటి ఒక అతిపెద్ద బ్లాక్‌హోల్‌ను కనుగొన్నట్టు ఇంగ్లాండ్‌లోని పోర్ట్స్‌మౌత్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు ప్రకటించారు. వారి అధ్యయన వివరాలను అనుసరించి, కొత్తగా కనిపెట్టిన ఈ బ్లాక్‌హోల్ ఊహాతీతమైనది. ఎందుకంటే, ఇది 36 బిలియన్ సూర్యుల ద్రవ్యరాశి కలిగి ఉంది. ఈ భారీ కాల రంధ్రం పరిమాణం విశ్వంలో సాధ్యమయ్యే సైద్ధాంతిక భారీ కృష్ణ బిలాల పరిమితికి చాలా దగ్గరగా ఉంది. ఈ కొత్త కృష్ణ బిలం మన పాలపుంత గెలాక్సీ మధ్యలో ఉన్న కృష్ణ బిలం కంటే 10,000 రెట్లు బరువుగా ఉంటుంది. ఈ సూపర్ మాసివ్ కృష్ణ బిలం భూమి నుండి ఐదు బిలియన్ కాంతి సంవత్సరాల దూరంలో ఉంది. కాస్మిక్ హార్స్‌షూ వ్యవస్థలోని ఒక పెద్ద గెలాక్సీ మధ్యలో దీనిని గుర్తించారు. గురుత్వాకర్షణ లెన్సింగ్ ద్వారా ఏర్పడిన దాని అద్భుతమైన గుర్రపు నాడా ఆకారపు కాంతి వలయానికి కాస్మిక్ హార్స్‌షూ అని పేరు. 'ఇది ఇప్పటివరకు శాస్త్రవేత్తలు గుర్తించిన టాప్ 10 అత్యంత భారీ బ్లాక్ హోల్స్‌లో ఇది ఒకటి. బహుశా ఇది మిగతా వాటి కంటే అత్యంత భారీది కూడా కావచ్చు' అంటున్నారు పోర్ట్స్‌మౌత్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ థామస్ కోల్లెట్. ఆయన అభిప్రాయాన్ని అనుసరించి, ఇతర కృష్ణ బిల ద్రవ్యరాశి కొలతలు చాలావరకు పరోక్షంగా ఉంటాయి. ఎక్కువ శాతం అనిశ్చితుల మధ్య వాటి అంచనాలు కొనసాగుతాయి. కాబట్టి, ఏ కృష్ణ బిలం అతి పెద్దదో ఖరారు చేయడానికి సరైన ఆధారాలు లేవు. అయితే, అధునాతన పరికరాలను ఉపయోగించి జరిపిన అధ్యయనంలో పరిశోధకులు 'కాస్మిక్ బెహెమోత్'ను కనుగొనగలిగారని అనుకోవచ్చు. గురుత్వాకర్షణ లెన్సింగ్, నక్షత్ర కైనమాటిక్స్ (గెలాక్సీలలోని నక్షత్రాల కదలిక, అవి కాల రంధ్రాల చుట్టూ తిరిగే వేగం యొక్క అధ్యయనం) కలయికను ఉపయోగించి పరిశోధకులు కొత్త బ్లాక్‌హోల్‌ను అతిపెద్దదిగా భావిస్తున్నారు. కాగా, విశ్వంలోని ప్రతి గెలాక్సీ మధ్యలో ఒక సూపర్ మాసివ్ బ్లాక్ హోల్ ఉంటుందని, పెద్ద గెలాక్సీలు సూపర్ మాసివ్ బ్లాక్ హోల్స్ అని పిలిచే పెద్ద వాటిని కలిగి ఉంటాయని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుత సిద్ధాంతాలు విశ్వంలోని మొదటి నక్షత్రాల (కాంతి విత్తనాలు) కూలిపోవడం ద్వారా లేదా ప్రత్యక్ష వాయు మేఘాల కూలిపోవడం (భారీ విత్తనాలు) ద్వారా ఏర్పడిన ప్రారంభ 'సీడ్స్' నుండి సూపర్‌మాసివ్ బ్లాక్ హోల్‌లు ఉద్భవించాయి. అయితే, ఈ సిద్ధాంతాలకు ఇప్పటివరకు ప్రామాణికమైన లేదా పరిశీలనాత్మక ధ్రువీకరణ లేదు. ఇలావుంటే, గత సంవత్సరం నవంబర్‌లో, శాస్త్రవేత్తలు ఒక సూపర్ మాసివ్ బ్లాక్ హోల్‌ను కనుగొన్నారు. ఇది అసాధారణ రేటుతో పదార్థాన్ని మింగివేస్తోందని గుర్తించారు. ఎడింగ్టన్ పరిమితి అని పేర్కొనే సైద్ధాంతిక పరిమితికి ఇది 40 రెట్లు ఎక్కువ.

## విశ్వం విస్తరణ

విశ్వం విస్తరణకు కృష్ణ శక్తి కాదు... కృష్ణ బిలాలు కారణమని ఇటీవల ఒక అధ్యయనం పేర్కొంది. చాలా కాలంగా, శాస్త్రవేత్తలు 'ఇన్‌ఫ్లేషన్ యూనివర్స్' సిద్ధాంతాన్ని విశ్వసిస్తున్నారు. ఇది దాదాపు 14 బిలియన్ సంవత్సరాల క్రితం, బిగ్ బ్యాంగ్ ప్రారంభంలో, చీకటి శక్తిగా నమ్ముతున్న ఒక మర్మమైన శక్తి. విశ్వం ప్రారంభ విస్తరణను ఇది వేగవంతం చేసిందని అంచనా. అయితే, ఈ కొత్త అధ్యయనం ఈ భావనను సవాలు చేస్తున్నది. డార్క్ ఎనర్జీ స్పెక్ట్రోస్కోపిక్ ఇన్‌స్ట్రుమెంట్ (డిఇఎస్ఐ) నుండి డేటాను విశ్లేషించిన తర్వాత, శాస్త్రవేత్తలు కాల రంధ్ర ద్రవ్యరాశి పెరుగుదలకు, కాలక్రమేణా పెరుగుతున్న చీకటి శక్తి సాంద్రతకు మధ్య పరస్పర సంబంధం ఉందని గుర్తించారు.



## గ్రహాల్లో ఇమిడిపోయే డార్క్ మ్యాటర్!



డార్క్ మ్యాటర్ కణాలు ఒకదానితో ఒకటి ఢీకొట్టుకొని, నాశనం కాకపోతే, అవి క్రమంగా ఒక గ్రహం అంతర్భాగంలో ఇమిడిపోతాయి. కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం పరిశోధకులు తాజా నివేదికను అనసరించి కొన్ని భారీ ఎక్సోప్లానెట్లలో అత్యంత బలమైన, అద్వితీయ శక్తిగల గురుత్వాకర్షణను కలిగి ఉండవచ్చు. అది కృష్ణ పదార్థం లేదా డార్క్ మ్యాటర్‌తో ఘర్షణ పడినప్పుడు కృష్ణబిలాలు (బ్లాక్ హోల్స్) ఏర్పడతాయి. భారీ ఎక్సోప్లానెట్స్‌లో డార్క్ మ్యాటర్ కణాలు పేరుకుపోతూ, ఒక దశలో గురుత్వాకర్షణకు లొంగిపోయి, చిన్న కృష్ణ బిలంలా కుప్పకూలుతాయి. తర్వాత, అదే కృష్ణ బిలం క్రమంగా ఆ ఎక్సోప్లానెట్‌ను కబళించడం మొదలుపెడుతుంది. అయితే, ఈ సిద్ధాంతాన్ని పూర్తిగా సత్యమని అనుకోవడానికి వీల్లేదు. ఎందుకంటే, డార్క్ మ్యాటర్ కణాలు ఒకదానితో ఒకటి కలిసినప్పుడు నాశనమైతే, అవి తగినంత సంఖ్యలో ఒకే దగ్గర చేరవు. అప్పుడు, ఎక్సోప్లానెట్‌లోకి డార్క్ మ్యాటర్ కుప్పకూలే ప్రక్రియ జరగదు. అంతేకాదు, ఈ ప్రయాణం ఏదో ఒక రకమైన విధ్వంసం కారణంగా, నిరంతరం కొనసాగే అవకాశాలు కూడా ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో, కొత్తగా ఏర్పడిన కృష్ణబిలం హాకింగ్ వికిరణం ద్వారా ఆవిరైపోతుంది. మరికొన్ని సందర్భాల్లో మాత్రం, గ్రహం లోతుల్లో రహస్యంగా కొనసాగుతుంది. దీనిని బట్టి, తాజా పరిశోధన డార్క్ మ్యాటర్‌పై ఒక కొత్త దారిని మాత్రమే చూపిస్తుంది. ఎక్సోప్లానెట్ల శాస్త్రానికి ఒక విశ్వ గూఢమయమైన ఉన్నదనే ఆలోచనకు బీజం వేస్తున్నది. అంటే దూరమైన కొన్ని ప్రపంచాలు ఇప్పటికే కృష్ణబిలాలుగా మారి ఉండవచ్చని సూచిస్తుంది. భవిష్యత్తులో, శాస్త్రవేత్తలు టెలిస్కోపులు, ఇతరత్రా సర్వేల ద్వారా ఈ సిద్ధాంతాన్ని పరిశీలించి, నిర్ధారించుకోవాలి. ఉదాహరణకు, దూరంలోని వాయు మహాగ్రహాలలో కనిపించని గమనప్రవేశాలు లేదా అసాధారణంగా పెరిగిన తాపన వంటి సంకేతాలను గుర్తించడం ద్వారా పరీక్షించవచ్చు.

# ఆదివాసీ ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాలు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్ డిమాండ్




**ప్రజాపక్షం/మంచిర్యాల :** ఆదివాసీ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్యం అందక విద్యార్థి ప్రాణాలు కోల్పోవడం పాలకులు తలవంచుకునే పరిస్థితి అని ఆయప అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతాల్లో విద్యార్థుల ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్షాకాలంలో కలుషిత నీరు, దోమల కారణంగా డెంగ్యూ వంటి విషజ్వరాలు విస్తరిస్తున్నాయని, ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపులు నిర్వహించకపోతే పరిస్థితి మరింత తీవ్రం అవుతుందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే ఉమ్మడి ఆసిఫాబాద్ జిల్లాలోని తిర్యాని మండలం పంగిడి మాదార గ్రామం ఆశ్రమ పాఠశాలలో 6వ తరగతి చదివే ఆత్రం అనురాగ్ ఎంజిఎం ఆసుపత్రిలో డెంగ్యూ జ్వరంతో మృతి చెందాడని, అతని తమ్ముడు ఆత్రం అబెడ్నిగో (3వ తరగతి) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని వివరించారు. వైద్యం అందక విద్యార్థి మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ తరహా మరణాలు పునరావృతం కాకుండా మంచిర్యాల జిల్లాలోని అన్ని గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని, ఇంటింటా సర్వే చేసి వ్యాధులను అరికట్టే చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. వర్షాలతో వాతావరణ మార్పులతో ఆదివాసీ గ్రామాలలో విషజ్వరాలు విజృంభిస్తున్నందున ఆశ్రమ పాఠశాలలో చదివే పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. మెనూ ప్రకారం పౌష్టికారమైన ఆహారాన్ని అందించాలన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు చేయించాలని, వారికి అవసరమైన మందులు అందజేయాలన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, సరిపడా మందులు సరఫరా చేయాలని కలవేన శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, మేకల దాసు, ఖలిందర్ అలీఖాన్, రేగుంట చంద్రశేఖర్, ఇప్పకాయల లింగయ్య, జోగుల మల్లయ్య, లింగం రవి, మిరియాల రాజేశ్వర్‌రావు, ముస్కే సమ్మయ్య, మిట్టపల్లి పౌలు, చాడా మహేందర్ రెడ్డి, కొత్తపల్లి మహేష్, మొగిలి లక్ష్మణ్, నర్సయ్య, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## సురవరం మరణం ప్రజాతంత్ర శక్తులకు తీరని లోటు



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట:** సిపిఐమాజీ జాతీయ ప్రధానకార్యదర్శి, మాజీ ఎంపి సురవరం సుధాకర్‌రెడ్డి సంతాప సమావేశం శుక్రవారం యాదగిరిగుట్ట పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు గోదా శ్రీరాములు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుధాకర్‌రెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీలకు, కార్మిక, కర్షక, ప్రజాతంత్రశక్తులకు, పేదప్రజలకు తీరనిలోటు అన్నారు. నల్లగొండ ఎంపిగా సుధాకర్‌రెడ్డి దేశస్థాయిలో చేనేత కార్మికుల సమస్యలపైన మాట్లాడారని ముఖ్యంగా ఫ్లోరైడ్ రైతు జిల్లాగా ఇక్కడ పరిస్థితులను పార్లమెంటుకు తీసుకుపోయి ఫ్లోరైడ్ సమస్యకు పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఆలేరు నియోజకవర్గంలో నాటి తాగునీటి సమస్య పరిష్కారం కోసం గ్రామాలలో ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్లను ఏర్పాటు చేయించి ఒక్క రూపాయికి నీటిని అందించారన్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, పేరబోయిన మహేందర్, బబ్బూరి శ్రీధర్, సిపిఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, పేరబోయిన పెంటయ్య, ఆరె పుష్ప, పేరబోయిన బంగారి మాటూరి మల్లయ్య, మునుకుంట్ల నరసమ్మ, గోపగాని రాజు, పాకలపాటి రాజు, కంబాల వెంకటేష్, చందు నాయక్, లక్ష్మి, శ్రీను, రాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

### 42 శాతం బిసి రిజర్వేషన్లతోనే

# స్థానిక సంస్థల ఎన్నికలు

### సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి డిమాండ్

**ప్రజాపక్షం/హనుమకొండ :** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి డిమాండ్ చేశారు. శుక్రవారం కాజీపేట మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి సిపిఐ మండల కార్యదర్శి మాలోత్ శంకర్ నాయక్ అధ్యక్షత వహించగా భిక్షపతి హాజరై మాట్లాడారు. 42శాతం స్థానిక ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదించిన విషయం అందరికీ తెలిసిన దేననీ, కానీ వచ్చే నెల 30వ తేదీ వరకు స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో గతంలో అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డి బిసి డిక్లరేషన్ 42 శాతం రిజర్వేషన్ స్థానిక సంస్థల ఎన్నికలకు కల్పిస్తామన్న హామీ అమలు చేయాలన్నారు. జనాభాలో అత్యధిక శాతం బిసిల జనాభా ఉన్నందున తప్పకుండా స్థానిక సంస్థల ఎన్నికలలో వారికి అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**హైదరాబాదులో సురవరం సంతాప సభ...**

ఈనెల 30న హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగే సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపి సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ జరుగుతుందని భిక్షపతి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఎం రేవంత్‌రెడ్డితో పాటు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె.నారాయణ, సయ్యద్ అజీజ్ పాషా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పాల్గొంటున్నారని తెలిపారు. పార్టీ, ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయనకోరారు. సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మునగాల బిక్షపతి, మండల కార్యదర్శి మాలోతు శంకర్‌నాయక్, కుడి స్వామి, రాసమల్ల దీన, స్వరూప తదితరులు పాల్గొన్నారు.




# కేంద్రం నిర్లక్ష్యంతోనే యూరియా కొరత



### సరిపడా యూరియా రైతాంగానికి సరఫరా చేయాలి

### సిపిఐ, రైతు సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

**ప్రజాపక్షం/దేవరకొండ :** కేంద్రప్రభుత్వం నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడే ఎండి. మైనోద్దిన్ విమర్శించారు. యూరియా అందుబాటులో ఉంచి రైతులను ఆదుకోవాలని శుక్రవారం దేవరకొండ ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట సిపిఐ, రైతుసంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం ఆర్‌డిఒ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో యూరియా ఉంచాలని, వర్షాకాలం అదును సమయంలో యూరియా లేకపోవడం వల్ల రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాకు గాను 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా రావడం రైతులకు సరిపోవడంలేదని, మిగిలిన 15వేల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే అందించి రైతులకు ఇబ్బందులను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. యూరియా బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్న దళారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అధికారుల నిర్లక్ష్య వైఖరి వీడనాడాలన్నారు. బ్లాక్ మార్కెట్లో యూరియా అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకొని ఎడల రైతు సంఘం ఆధ్వర్యంలో పోలీసులకు పట్టించి కేసులు పెట్టిస్తామని ఆయన హెచ్చరించా రు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకు లు సుదర్శన్‌రెడ్డి, పల్లా రంగారెడ్డి, సిపిఐ నాయకులు వెంకటయ్య, పాండురంగారెడ్డి, రామస్వామి, వెంకట్రాములు, మహీనుద్దీన్, వెంగళయ్య, యాదయ్య, కృష్ణారెడ్డి, యాదవరెడ్డి, గోవర్ధన్, మహేష్, మల్లేష్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.




### యూరియా సకాలంలో అందించాలి

### ఉజ్జిని డిమాండ్

**చింతపల్లి :** గ్రామాలలోని రైతులకు యూరియా సకాలంలో అందించాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులకు యూరియా సకాలంలో అందించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడు తూ గ్రామాలలో రైతన్నకు యూరియా దొరకని పరిస్థితి నెలకొందని దుయ్యబట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సమస్యల పరిష్కారంలో పూర్తిగా వైఫల్యం చెందాయని ఆయన మండిపడ్డారు. గ్రామాలలో ప్రస్తుతం వరి, పత్తి సాగు చేసిన రైతన్నకు యూరియా దొరకకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కోసం రైతులు చెప్పులు లైన్‌లో పెట్టే దుస్థితి దాపురించిందని విమర్శించారు. యూరియా కొరత కారణంగా రైతుల పంటలు దెబ్బతినే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. లక్షల రూపాయలు వెచ్చించి రైతులు పంటలు సాగు చేస్తుంటే ప్రభుత్వాలు యూరియా అందించకపోవడం సిగ్గుచేటన్నారు. అధికారులు నిర్లక్ష్య వైఖరి వీడి యూరియాను బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్న దళారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణమే ప్రభుత్వాలు స్పందించి రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని ఉజ్జిని యాదగిరిరావు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, మండల సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్‌రావు, ప్రజానాట్యమండలి నాయకులు పాండురంగారావు, మండల కార్యవర్గ సభ్యులు మల్లోజు శేఖరాచారి, యాచారం శ్రీశైలం, కొలుకులపల్లి కొండల్, జోగు శ్రీరాములు, మిడొదొడ్డి వెంకటయ్య, నరసింహ, రామకృష్ణ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్

## పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి



**ప్రజాపక్షం/వంగూర్ :** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్ అదనపు తరగతిగదులు మండల పరిధిలోని తిప్పారెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతిగదుల నిర్మాణాలకు భూమి పూజచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విద్యావ్యవస్థకు పునర్జీవం పోస్తుందని, విద్యావ్యవస్థ బలోపేతానికి కృషిచేస్తుందన్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, డిఇఓ రమేష్‌కుమార్, తహసీల్దార్ మురళిమోహన్, ఎంపిడిఓ బ్రహ్మచారి, ఎంఈవో మురళిదాచారి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**ప్రజాపక్షం/జడ్చర్ల :** జడ్చర్ల మండలంలోని గొల్లపల్లి గ్రామంలో 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబోయే సిసి రోడ్ల పనులకు జడ్చర్ల శాసనసభ్యులు జానంపల్లి అనిరుధ్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వంటి ప్రాథమిక వసతుల పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు. గతంలో గొల్లపల్లి గ్రామానికి ఎప్పుడు నిధులు రాలేదని, ఇప్పుడే నేను 35 లక్షల నిధులు తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. విద్యావ్యవస్థ అభివృద్ధి చేయుట కోసం ట్రిబుల్ ఐటీ కళాశాల, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, నవోదయ విద్యాలయం ను మంజూరు చేయించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



అవగాహన కల్పించిన కలెక్టర్ విజయేందిర బోయి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్/జడ్చర్ల:** శుక్రవారం డ్రైడే సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో పలు కాలనీలు కలెక్టర్ విజయేందిర బోయి పర్యటించారు. పరిశుభ్రత కార్యక్రమాలు పరిశీలించిన కలెక్టర్ మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే సందర్భంగా పరిశుభ్రత కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శుక్రవారం డ్రైడే సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి వినాయక నగర్, ఎదిర, శేషాద్రి నగర్‌లలో పర్యటించి పారిశుద్ధ్య కార్యక్రమాలు పరిశీలించారు. బికె రెడ్డి కాలనీలో మైనార్టీ గురుకుల బాలుర పాఠశాల ను సందర్శించారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలలో చెత్త, నీరు నిల్వ లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎదిరలో ఓపెన్ ప్లాట్‌లలో వర్షపు నీరు గమనించిన కలెక్టర్ వర్షం నీరు ఆగడం వల్ల దోమల లార్వా వృద్ధి చెంది దోమ కాటు వలన డెంగ్యూ, మలేరియా కీటక జనిత వ్యాధులు కేసులు ప్రబలుతాయని, ఓపెన్ ప్లాట్ యజమానులకు నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అనంతరం శేషాద్రి నగర్‌లో డెంగ్యూ కేసు నమోదు అయిన ఇంటిని పరిశీలించారు. అనంతరం బికె రెడ్డి కాలనీ లో తెలంగాణ మైనార్టీ రెసిడెన్సియల్ బాలుర పాఠశాల 1ను సందర్శించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇంచార్జి ప్రిన్సిపాల్‌ను తొలగించాలని జిల్లా మైనార్టీ అధికారికి ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ కమిషనర్ ప్రవీన్ కుమార్ రెడ్డి, డిప్యూటీ డిఎం హెచ్‌ఓ డా.శశికాంత్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

**ముంపు బాధితులందరికి అండగా ఉంటాం**

జడ్చర్ల మండల పరిధిలోని ఉదండాపూర్ రిజర్వాయర్ ముంపు బాధితులకు తామంతా అండగా ఉంటామని ప్రభుత్వం తరపున ఇలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందజేస్తామని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం చిన్నగుట్టపల్లి తండా ఉదండాపూర్ పిల్లలు పర్యటించిన పట్టాల స్థలాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదండాపూర్ రిజర్వాయర్ ముంపు తండాల భూ నిర్వాసితులకు జడ్చర్ల మండలం చిన్న గుట్ట తండాలో ఇండ్ల పట్టాల సర్టిఫికెట్లు పంపిణీ చేసిన జడ్చర్ల శాసనసభ్యులు జె.అనిరుధ్‌రెడ్డి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## బోధన అభ్యాసన సామాగ్రి మేళా



**ప్రజాపక్షం/బిజినేపల్లి :** బిజినేపల్లి జడ్పిహెచ్‌ఎస్ బాలుర హైస్కూల్‌నందు జరిగిన బోధన అభ్యాసన సామాగ్రి మేళా 1నుండి 5వతరగతి వరకు బోధన అభ్యసన సామగ్రి మేళాను మండల విద్యాధికారి రఘునందన్‌శర్మ, ఎంపిడిఓ కథలప్ప ప్రారంభించారు. మండల స్థాయిలో వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు బహుమతులు పొంది జిల్లాస్థాయి బోధనభ్యసన సామాగ్రి మేళాకు ఎంపికయ్యారు. తెలుగులో ప్రథమ బహుమతి శ్రీకాంత్, ద్వితీయ బహుమతి శ్రీనివాసులు, ఆంగ్లంలో ప్రథమ బహుమతి భాగ్యలక్ష్మి, ద్వితీయ బహుమతి ఇద్రిస్, గణితంలో ప్రథమ బహుమతి అలేఖ్య, ద్వితీయ బహుమతి హైమావతి, తృతీయ బహుమతి నాగేశ్వరి ఎంపికయ్యారు.

## పోలీస్ పహారాలో యూరియా పంపిణీ

**ప్రజాపక్షం/ధన్వాడ :** ధన్వాడ మండలంలో యూరియా కొరతతో రైతులు అల్లాడిపోతున్నారు. గత కొన్ని రోజుల నుంచి రైతులు యూరియా కోసం చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. ఉదయమే సింగిల్ విండో కార్యాలయానికి ఫర్టిలైజర్ దుకాణాలకు క్యూ కడుతున్నారు. అనుకున్నంత స్థాయిలో యూరియా రాకపోవడంతో రైతులు నాన్న తిప్పలు పడుతున్నారు. శుక్రవారం ధన్వాడ సింగల్ విండో కార్యాలయంలో పంపిణీ చేశారు. రైతులు పెద్ద సంఖ్యలో యూరియా కోసం కార్యాలయం వద్ద గంటలు తరబడిగా పడిగాపులు కాశారు. పోలీసు పహారా మధ్య యూరియాను పంపిణీ చేశారు. యూరియా కొరతపై రైతులు ప్రభుత్వంపై విమర్శలు గుర్పించారు. యూరియా కొరత ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఉదయం నుంచి తిండి తిప్పలు వదిలి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా కొరతను తీర్చాలని రైతులు డిమాండ్ చేశారు. గేటు బయట రైతుల యూరియా కోసం గంటలు గంటలుగా ఎదురుచూసిన సింగిల్ విండో సిబ్బంది నిర్లక్ష్యంతో అనుకున్నంత యూరియా దొరకడం లేదని రైతులు వాపోయారు. కొంతమంది రైతులు అక్కడే ఉన్న సింగల్ విండో చైర్మన్ వెంకటరామిరెడ్డితో యూరియా కొరతపై రైతులు నిలదీశారు.

# పాఠశాల భవన నిర్మాణ పనులు పూర్తి

మంత్రి జూపల్లి కృష్ణారావు



**ప్రజాపక్షం/వీపనగండ్ల :** ఉమ్మడి వీపనగండ్ల మండలంలోని చిన్నదగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని పర్యాటక , సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఉమ్మడి వీపనగండ్ల మండలంలోని పర్యటన సందర్భంగా చిన్నదగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంత్రి ఆకస్మికంగా సందర్శించారు. వర్షం పడిన ప్రతిసారి పాఠశాల భవనం కురుస్తుందని, భవనం శిథిలావస్థకు చేరిందని, కొత్తగా మంజూరు అయి నిర్మిస్తున్న పాఠశాల భవనాన్ని కాంట్రాక్టర్ అసంపూర్తిగా వదిలేసి వెళ్లిపోయారని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించి మంత్రి పాఠశాల నిర్మాణానికి రూ.96 లక్షలు మంజూరు చేస్తే గత నాలుగు సంవత్సరాల నుండి పూర్తి చేయకుండా మధ్యలోనే అసంపూర్తిగా వదిలేసిన కాంట్రాక్టును వెంటనే రద్దు చేసి కొత్తగా టెండర్ పిలవాలని పంచాయతీరాజ్ ఎస్‌ఈని ఫోన్ ద్వారా ఆదేశించారు. పాఠశాలకు అన్ని మౌలిక వసతులతో నిర్మాణం పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీర్లను ఆదేశించారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోవిందు తదితరులు ఉన్నారు.

## విద్యాభివృద్ధికి యెన్నం చేస్తున్న కృషి అభినందనీయం



మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ :** ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మహబూబ్‌నగర్ నియోజవర్గంలో విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ నియోజకవర్గంలో పదవ తరగతి విద్యార్థులకు అందిస్తున్న డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ వాటి వినియోగించడం వలన కలిగే ఫలితాలు, వినియోగించే విధానాలు తదితర అంశాల పై మంత్రికి సుదీర్ఘంగా వివరించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గత రెండు సంవత్సరాలలో వచ్చిన పదవ తరగతి ఫలితాలు పెరుగుదల మార్పులు గురించి మంత్రికి ఎమ్మెల్యే వివరించారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలో కేవలం 60 నుంచి 55 శాతం పాస్ పర్సెంటేజ్ ఉండేదని, డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను విద్యార్థులు వినియోగించడం చేత మొదటి సంవత్సరం 21% మేరకు ఫలితాలు అధికంగా వచ్చాయని, రెండో సంవత్సరం మరింత పెరిగి 92% వరకు పాస్ పర్సెంటేజ్ చేరిందని, ఈ సంవత్సరం 100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి శతశాతం అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌తో పాటు డిజిటల్ బోర్డులో వినియోగించే డిజిటల్ స్టడీ మెటీరియల్స్ తన జిల్లాలోని విద్యార్థులకు కూడా అందుబాటులోకి తెస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా కలెక్టర్ ఐలా త్రిపాటి మాట్లాడుతూ పదవ తగరతి ఫలితాలు పెంచేందుకు ప్రభుత్వ నిధులు కేటాయించి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల్లోని అన్ని నియోజకవర్గాల్లో డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేయడానికి తాను కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**ప్రజాపక్షం/వనపర్తి :** రాష్ట్రంలో ఒకప్పుడు, ఇప్పుడు ఎప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పెద్దమందడి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల ఎమ్మెల్యే పంపిణీ చేశారు. 35 మందికి సిఎంఆర్‌ఎఫ్ లబ్ధిదారులకు రూ.7,64,500, కళ్యాణ లక్ష్మి , షాదీముబారక్ లబ్ధిదారులు 35 మందికి రూ.10,0116 చొప్పున మొత్తం రూ.3,80,4408 సంబంధించి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో సర్వతోముఖాభివృద్ధి సాధించాలని ఆర్టీసీ బస్సుల కొనుగోళ్లలో మహిళల భాగస్వామ్యం, విద్యార్థులకు పాఠశాల దుస్తుల తయారీ, వడ్డీ లేని రుణాలు, మహిళల భాగస్వామ్యంతోనే డీజిల్ బంకులు, రైస్ మిల్లులు లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు. గత పదేళ్లలో బీఆర్‌ఎస్ పార్టీ చేసిన మితిమీరిన అప్పులకు వడ్డీలు కడుతూనే ఇన్ని పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీలు వెంకటస్వామి, రమేష్ గౌడ్, గట్టు యాదవ్, మణిగిల్ల తిరుపతిరెడ్డి, టైలర్ రవి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తుది ఓటర్ జాబితా రూపకల్పనకు సహకరించాలి



జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**ప్రజాపక్షం/నారాయణపేట్/మద్దూర్ :** మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీ లు, వార్డుల వారీగా విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితా పై అభ్యంతరాలను ఈనెల 30 వరకు స్వీకరించడం జరుగుతుందని, అభ్యంతరాల పరిష్కారం అనంతరం వచ్చే నెల 2న వార్డు, గ్రామ పంచాయతీల వారీగా ఫోటోతో కూడిన తుది ఓటర జాబితాను వెల్లడిస్తామని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితాను అనుసరించి ఓటర్లు, పోలీంగ్ కేంద్రాల వివరాలను ఈ నెల 28 న ప్రదర్శించడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 2 న తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్యయాదవ్, నగర అధ్యక్షుడు పోషల్ వినోద్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు సలీం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, నగర అధ్యక్షుడు సాగర్, టిడిపి నాయకులు రాఘవ, చౌదరి పాల్గొన్నారు.

**క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదం**

జాతీయ క్రిడా దినోత్సవం సందర్భంగా మద్దూర్ జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ క్రీడాకారులకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ జాయింట్ కలెక్టర్, జిల్లా యువజన క్రీడా అధికారి శెట్టి వెంకటేష్, వ్యాయమ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు వెంకటప్ప, వివిధ క్రిడా సంఘాల కోచ్‌లు, వ్యాయమ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు సమానంగా యూరియా

జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ :** వానాకాలం పంటసాగుకు అవసరమైన యూరియా ప్రతి రైతు వ్యవసాయ అవసరాలకు రైతులకు చేరేలా వ్యవసాయ అధికారులు ప్రత్యేక దృష్టిసారించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయం నాగర్‌కర్నూల్ నియోజకవర్గపరిధిలోని బిజినేపల్లి, తాడూరు, నాగర్‌కర్నూల్, తెలకపల్లి, తిమ్మాజిపేట మండలాలపరిధిలోని మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు, సింగిల్ విండో చైర్మన్లు, సింగిల్‌విండో సిఈఓలు, వ్యవసాయ ఎరువుల విక్రయ డీలర్లతో నియోజకవర్గంలో యూరియా సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ నియోజకవర్గపరిధిలో వ్యవసాయ రైతులందరికి యూరియా పంపిణీ సరఫరాను ప్రతి ఒక్కరికి అందేలా అన్ని మండలాల పరిధిలోని ఎరువుల దుకాణాల్లో అందుబాటులో ఉంచేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్‌కమిటి చైర్మన్ రమణరావు, జిల్లా వ్యవసాయఅధికారి యశ్వంత్‌రావు, తాడూరు పిఎసిఎస్‌చైర్మన్ రామచంద్రారెడ్డి, నాగర్‌కర్నూల్ పిఎసిఎస్ చైర్మన్ బండారు శ్రీనివాస్ రెడ్డి, తెలకపల్లి పిఎసిఎస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ నియోజకవర్గం వ్యవసాయ అధికారి పూర్ణచందర్‌రెడ్డి పాల్గొన్నారు.

**సెప్టెంబర్ 2వతేదిన ఓటర్ల తుది జాబితా**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ జిల్లాలోని 460 గ్రామ పంచాయతీల వారిగా ఫోటోలతో కూడిన ఓటరు జాబితాను సిద్ధం చేసి 4102 వార్డుల వారిగా గురువారం ప్రచురించడం జరిగిందని, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీతోపాటు అవసరమైన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ రాజకీయపార్టీల ప్రతినిధులను కోరారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశమందిరంలో వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల ఎన్నికల ఓటరుజాబితా షెడ్యూల్ అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదలచేసిన షెడ్యూల్‌ను కలెక్టర్ వివరిస్తూ ఈనెల 29న జిల్లాస్థాయి రాజకీయ పార్టీనేతలతో భేటి, 30న మండలస్థాయి రాజకీయపార్టీనేతలతో ఎంపిడిలో భేటీ, ఈనెల 28నుంచి 30వరకు అభ్యంతరాల స్వీకరణ, సెప్టెంబర్ 2న తుది ఓటరుజాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో హడావిడి చేయకుండా ముందుగానే ఓటర్లజాబితా అభ్యంతరాలను నేటినుంచి 31వ తేదివరకు అభ్యంతరాలను తెలియపర్చాలన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 460 గ్రామపంచాయతీలు, 4102 వార్డులు, 4102 పోలింగ్‌కేంద్రాలు ఉన్నాయని, జిల్లావ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రకారం 6,47,342 ఓటర్లు ఉన్నారని, అందులో 3,23,015 మంది పురుషులు, 3,24316మంది మహిళా ఓటర్లు, 11మంది ఇతరులు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. సెప్టెంబర్ 2వతేదిన ఓటర్ల తుది జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు.



**గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలి**

గ్రామాల్లో పారిశుద్ధ్యపనులు, మంచినీటి సౌకర్యం, ప్రజలకు వచ్చే సమస్యలు పరిష్కరించేదిశగా కృషి చేయాలని, ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు, మలేరియా నివారణచర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ ఆదేశించారు. భారీవర్షాలు, తాగునీటి నిర్వహణ, మొక్కల పెంపకం, వన మహోత్సవం, గ్రామపంచాయతీ, ఆర్థిక నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్లు ప్రోగ్రేస్‌రిపోర్టు, గ్రామపంచాయతీల 2వ సాధారణ ఎన్నికలు ముందస్తు ఏర్పాట్లపై డివిజనల్ పంచాయతీ అధికారులు, మండలప్రజాపరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ అధికారులు, గ్రామపంచాయతీల కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కురిసిన భారీవర్షాల కారణంగా గ్రామాల్లో అత్యంత జవాబుదారితనంగా పనిచేయాల్సిన బాధ్యత ప్రతి పంచాయతీకార్యదర్శులపైనే ఉందన్నారు. దోమలపెంపకం జరగకుండా నీటి నిల్వలను తొలగించడం, గ్రామాల్లో ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించడం, ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి చర్యలు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ దేవరాయలు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, డిప్యూటి సిఇఓ గోపాల్‌నాయక్, పిడి డిఆర్‌డిఎ చిన్న ఓబులేసు పాల్గొన్నారు.



## కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** వ్యవసాయ సీజన్ పూర్తయ్యే వరకు యూరియా సరఫరాపై కృత్రిమ కొరత సృష్టించిన, అధికధరలకు విక్రయించిన, ఇతర ఎరువులతో ముడిపెట్టి అమ్మేందుకు యత్నించిన డీలర్లపై కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కల్వకుర్తి, వెల్దండ, చారగొండ మండలాలకు సంబంధించిన డీలర్లు, పిఎసిఎస్ అధికారులు, వ్యవసాయశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏ డీలరైన సొసైటి నిర్వాహకులైన యూరియాబస్తాను నిర్ణీతధరలకే ఎలాంటి లింకు లేకుండా విక్రయించాలని తెలిపారు. ఎరువులు, యూరియా సరఫరాలో ఎలాంటి అవకతవకలు జరిగిన, దాచిపెట్టి కృత్రిమకొరత సృష్టించిన, అధికధరలకు విక్రయించిన ఆడీలర్లపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎడిఎ కిరణ్‌కుమార్, తహసీల్దార్ ఇబ్రహీం, మండల వ్యవసాయ అధికారులు సురేష్, శోభ, మార్కెట్ చైర్మన్ వినీల సంజీవ్‌కుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, మాజీ జడ్పిటిసి అశోక్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్‌కుమార్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు కొండల్, రమాకాంత్‌రెడ్డి, కృష్ణ, ఫర్టిలైజర్స్ డీలర్స్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఎఎస్ఐ మృతి

**ప్రజాపక్షం/అచ్చంపేట :** అచ్చంపేట పరిధిలోని లింగాల పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్‌ఐగా పనిచేస్తున్న శ్రీనివాసులు ఆకస్మికంగా మృతి చెందారు. బల్మూర్ మండలం కొండనాగుల గ్రామంలో నివాసముంటున్నాడు. శుక్రవారం ఉదయం ఊపిరి ఆడకపోవడంతో వెంటనే అచ్చంపేట ఆస్పత్రికి తీసుకువస్తుండగా మృతి చెందాడు.

## అన్నదానం ప్రారంభించిన ఎస్పీ



**ప్రజాపక్షం/నారాయణపేట్ :** నారాయణపేట ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం దగ్గర జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం విగ్రహం దగ్గర పోలీసులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలంతా వినాయక చవితి ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని అందరూ సుఖశాంతోషాలతో సంతోషంగా ఉండాలని ప్రజలకు, పోలీసులకు అంతా మంచి జరగాలని ఆ దేవుడిని పార్థించానన్నారు. జిల్లాలో ఎక్కడ ఎలాంటి సమస్యలున్న వెంటనే సంబంధిత పోలీసులకు లేదా డయల్ 100కి, 24/7 పోలీస్ కంట్రోల్ రూమ్ 8712670399కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ యండి, రియాజ్ హుల్ హక్, సిఐ శివశంకర్, ఆర్ఐ నరసింహ, ఎస్సైలు వెంకటేశ్వర్లు, నరేష్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్, ఎస్‌బి, డిసిఆర్‌బి, డిపిఓ స్టాఫ్, హోం గార్డ్స్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి సహకరిస్తా




**ప్రజాపక్షం/జడ్చర్ల :** జర్నలిస్టుల సంక్షేమానికి అన్ని విధాలుగా సహకారం అందిస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జానంపల్లి అనిరుద్‌రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జడ్చర్ల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆయన సన్మానించి అభినందించారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర చాల కీలకమని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా పాత్రను సమర్ధవంతంగా పోషించాలన్నారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. ముఖ్యంగా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం స్థలం ఎంపిక చేసుకోవాలని, భవన నిర్మాణ బాధ్యత తనదని స్పష్టం చేశారు. అదే విధంగా పెండింగులో ఉన్న డబుల్ బెడ్‌రూమ్‌ల నిర్మాణాలు పూర్తి చేయిస్తానన్నారు. సన్మానం అందుకున్న వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వి.కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి సుల్తాన్, ఉపాధ్యక్షుడు శేఖర్ , కోశాధికారి ప్రభాకర్, తాంబూలం శ్రీనివాస్, ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, వార్డు కౌన్సిలర్లు వంశీచారిలు పాల్గొన్నారు.



# స్థానికం REGIONAL NEWS

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రి, గద్వాల

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



**ప్రజాపక్షం/డిండి:** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యంగా ప్రజా పాలన సాగుతుందని, అభివృద్ధి, సంక్షేమం దిశగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం డిండి మండల కేంద్రంలో జనహిత ఎంఎల్‌ఏ మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలలో ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులతో కలిసి పర్యటించి, గ్రామప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అక్కడికక్కడే సంబందిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించారు. డిండి మండల కేంద్రంలోని దర్గా వీధిలో నూతనంగా 13లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్ వాడీ పూర్వ ప్రాథమిక పాఠశాల పనులకు శంకుస్థాపన చేశారు. మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుచ్చిరెడ్డి, మండల సహాయ కార్యదర్శులు శైలేష్ పాల్గొన్నారు.



## యూరియా అందించే బాధ్యత కేంద్రానిదే

### సిపిఐ ఆధ్వర్యంలో పలుచోట్ల తహసీల్దార్‌కు వినతులు

**ప్రజాపక్షం/మునుగోడు:** రైతులకు యూరియా అందించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అని సిపిఐ తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురజా రామచంద్రం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తీరుపారి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లో సిపిఐ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు రైతులకు యూరియా సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిపై అంబేద్కర్ చౌరస్తాలో భారీ ఎత్తున ధర్నా చేపట్టి కేంద్ర ప్రభుత్వం పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొల్గూరి నరసింహ, మండల కార్యదర్శి చాపల శ్రీను,జిల్లా కౌన్సిల్ సభ్యులు బి.లాలు, సురిగి చల పతి,రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బండమీది యాదయ్య, మందుల పాండు పాల్గొన్నారు.



### రైతులకు యూరియా సరఫరా చేయాలని ధర్నా

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందు చూపు లేకుండా యూరియా సరఫరా చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం మూలంగా యూరియా కొరత తీవ్రంగా నెలకొందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. రైతులకు సకాలంలో యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్, అగ్రికల్చర్ కార్యాలయల ముందు సిపిఐ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పెండ్యాల శంకర్, వంగాల నాగయ్య, దశరథ,ఆలకుంట నరసింహ శ్రీపతి స్వామి,జిల్లా సత్యం,వెంకటాచారి ఎనుగుల యోగేంద్ర రెడ్డి బోడ మల్లేష్, దుబ్బ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలి



**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉంచి సరైన సమయానికి యూరియా సరఫరా చేయాలని సిపిఐ మండల కార్యదర్శి సూదన బోయిన రమేష్, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి నేతల రాజు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మండల కార్యదర్శి నేరెళ్ల సైదయ్య, కానుగుల మహేష్, కోరె సత్తయ్య, కోరే అంజయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

### రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆదేశాలతో తహసిల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు.జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు బుర్ర శేఖర్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని వ్యవసాయ రంగంపై నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అనంతరం తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసుకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమానికి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అంజయ్య, జిట్టా బాలకృష్ణ,కృష్ణయ్య, అంజయ్య, యాదయ్య,నరసింహ,నజీర్‌లు పాల్గొన్నారు.

## రెండోసారి నేరం చేస్తే పిడియాక్ట్



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ సబ్ డివిజన్ వ్యాప్తంగా ఉన్న రౌడి షీటర్లు, గంజాయి సేవించేవారు అమ్మ కరవాణదారులు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ప్రతి ఒక్కరు తమ పాత అలవాట్లను మానుకొని సత్ప్రవర్తనతో ఆదర్శంగా జీవించాలని జిల్లా ఎస్‌పి కె.నర్సింహా హితవు పలికారు. శుక్రవారం కోదాడ పబ్లిక్ ఆడిటోరియంలో కోదాడ సబ్ డివిజన్ వ్యాప్తంగా ఉన్న రౌడిషీటర్లు మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన యువతకు నిర్వహించిన కౌన్సిలింగ్ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తాత్కలికంగా సుఖం కోసం చెడు అలవాట్లకు లోనై కుటుంబ సభ్యులను ఇబ్బంది పెడుతూ తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. తెలిసి తెలియక చేసిన తప్పులను సరిదిద్దేందుకు తామిచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెండోసారి నేరం చేస్తే అనివార్యంగా పిడియాక్టివ్ కేసును బనాయించాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం డిఎస్‌పి శ్రీధర్‌రెడ్డి వారితో ఏలాంటి నేరాలు చేయబోమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కోదాడ డిఎస్‌పి శ్రీధర్‌రెడ్డి, సిఐలు చరమందరాజు, ప్రతాపలింగం, శివశంకర్‌నాయక్, రామకృష్ణారెడ్డి, ఎస్ ఐలు పాల్గొన్నారు.

## అర్హతలు లేకున్నా వైద్యం చేస్తే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/కోదాడ :** అర్హత లేకుండా నకిలీ వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పి చంద్రశేఖర్ హెచ్చరించారు. గతంలో వైద్యాధికారులు చేసిన తనిఖీలలో భాగంగా అర్హత లేకుండా కోదాడ పట్టణంలో లక్ష్మి నవీన్ హాస్పటల్‌లో ఎండి పిజిషియన్ పి నవీన్ కుమార్ నకిలీ వైద్యం చేస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఇట్టి విషయమై పలుమార్లు నోటీసు అందజేసిన ఎలాంటి స్పందన లేకపోవడంతో పాటు నేటికి అలాగే నకిలీ వైద్యం చేస్తున్నట్లు గుర్తించి శుక్రవారం అట్టి హాస్పటల్‌ను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా హాస్పటల్ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

# భవన నిర్మాణ పనుల నాణ్యతపై దృష్టి

### జిల్లా కలెక్టర్ కార్యాలయ నిర్మాణ పనులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆకస్మికంగా తనిఖీ



**ప్రజాపక్షం/నల్లగొండ :** కొత్త జిల్లా కలెక్టర్ కార్యాలయ భవనం గ్రౌండ్ ఫ్లోర్‌ను డిసెంబర్ లోగా,మొత్తం భవనాన్ని వచ్చే సంవత్సరం జూన్ 2 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. శుక్రవారం అయన పాత కలెక్టర్ కార్యాలయం వెనకవైపు నిర్మిస్తున్న నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.82 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు అంతస్తులతో నిర్మిస్తున్న ఈ భవనంలో పూర్తిగా రెవెన్యూ విభాగం, జిల్లా కలెక్టర్ ,అదనపు కలెక్టర్ల ఛాంబర్లు, మంత్రి ఛాంబర్, ఉండేలా ఏర్పాటు చేయాలని, పాత కలెక్టర్ కార్యాలయంలో పూర్తిగా జిల్లాలోని అన్ని శాఖల అధిపతుల కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, ఇందుకుగాను పాత కలెక్టర్ కార్యాలయాన్ని పూర్తిగా ఆధునీకరించాలని ఆదేశాలు జారీ చేశారు. కొత్త కలెక్టర్ కార్యాలయంలో మీటింగ్ హాల్ ను ఫాల్ సీలింగ్,ఎల్ఈడి స్క్రీన్లు, అన్ని సౌకర్యాలతో తో నిర్మించాలని చెప్పారు. కొత్త కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణ అంచనాలను ఎట్టి పరిస్థితులలో మార్చకూడదని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. గ్రౌండ్ ఫ్లోర్‌ను డిసెంబర్ నాటికి పూర్తి చేసి ఇవ్వాలని, కార్యాలయ భవనం మొత్తాన్ని జూన్ 2 నాటికి పూర్తి చేసి అప్పగించాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. భవన నిర్మాణ పనులు, నాణ్యత పై ప్రత్యేక దృష్టి నిలపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కోరారు. ఈ కార్యాలయం మొత్తం పూర్తి అయితే బయట ఉన్న డిఈఓ ,డిఎంహెచ్ఓ కార్యాలయాలను ఇక్కడికి తీసుకురావడం జరుగుతుందని మంత్రి వెల్లడించారు.ఈ సందర్భంగా మంత్రి బ్రహ్మంగారి గుట్ట, లతీఫ్ సాబ్ దర్గా గుట్టలపై నిర్మిస్తున్న ఘాట్ రోడ్ల నిర్మాణ పనులపై ఆర్ అండ్ బి అధికారులతో సమీక్షించారు. రెండు గుట్టలపై నిర్మిస్తున్న ఘాట్ రోడ్లకు సంబంధించి ఇప్పటివరకు 5 కిలోమీటర్ల రోడ్డు పూర్తయిందని ఆర్ అండ్ బి అధికారులు మంత్రికి తెలిపారు. సాధ్యమైనంత త్వరగా ఘాట్ రోడ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్ అండ్ బి సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి,ఆర్ఓ వై.అశోక్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతి లాల్, కాంట్రాక్టర్ రామ్ ప్రసాద్ ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలపై అవగాహన

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ వైద్య సిబ్బందికి ఆదేశం



**ప్రజాపక్షం/సూర్యాపేట :** ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం సూర్యాపేటలోని గిరినగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓపి సేవలు ఎన్ని, మలేరియా, డెంగ్యూ ర్యాపిడె టెస్ట్ కిట్‌లు ఎన్ని ఉన్నాయి, సీజనల్ వ్యాధులకు సంబంధించి డెంగ్యూ, మలేరియా కేసులు ఏమైనా నమోదు అయినాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏఎన్‌సి రిజిష్టర్, ఫార్మసి స్టాక్ రిజిష్టర్‌లను పరిశీలించారు. అక్కడే ఉన్న ఆశా వర్కర్లని జ్వరం సర్వే చేస్తున్నారా, డెలవరీలు చేసేటప్పుడు జిజిహెచ్ నందు ఏమైనా సమస్యలు ఏర్పడుతున్నాయా, ప్రభుత్వ హాస్పటల్‌లో ఎన్ని సాధారణ డెలవరీలు అయినాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల తనిఖీ సందర్భంగా 7వ తరగతిని సందర్శించి వారి మ్యాథ్స్ నోట్ బుక్‌ను పరిశీలించారు. ఏ సబ్జెక్ట్ అయినా అర్థం కాకపోతే టీచర్లను అడగాలని అదేవిధంగా ఒకటికి పది సార్లు ప్రాక్టీస్ చేస్తే ఎక్కువ రోజులు గుర్తు ఉంటుందని విద్యార్థులకు సూచించారు. మధ్యాహ్న భోజనం బాగుంటుందా, టీచర్లు మంచిగా అర్థం అయ్యేలా చెప్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం ఎక్కువ నమోదయ్యేలా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలని హెడ్‌మాస్టర్‌ని ఆదేశించారు. తహశీల్దార్ కృష్ణయ్య, మెడికల్ అధికారి శ్యామ్, ప్రధాన ఉపాధ్యాయులు యతిపతిరావు, ఉపాధ్యాయులు నరసింహారావు, స్టాఫ్‌నర్సు నాగమణి, ల్యాబ్ టెక్నిషియన్ సుష్మ, ఏఎన్ఎం అరుణ, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్‌సి బాలికల వసతిగృహంలో ఎసిబి అధికారుల సోదాలు

**ప్రజాపక్షం/ రామన్నపేట:** స్థానిక ఎస్సీ బాలికల వసతిగృహాల్లో నల్లగొండ రేంజ్ ఏసీబీ డీఎస్పీ జగదీష్ చందర్ ఆధ్వర్యంలో శుక్రవారం సోదా నిర్వహించారు. వసతిగృహంలో అవినీతి జరుగుతుందని సమాచారం మేరకు సోదాలు చేసినట్లు తెలిపారు. వసతిగృహంలో రికార్డుల ప్రకారం 40 మంది విద్యార్థినిలు ఉండగా 20 మంది మాత్రమే విద్యార్థులు ఉంటున్నారని తనిఖీలో తేలిందని తెలిపారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించడంతో పాటు భోజనశాలలోని వంట సామాగ్రి, నూనె, పప్పు తదితర వస్తువులను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఏ ఒక్క రికార్డు సరిగా లేవని, వార్డెన్ రాజోల్‌భాయ్‌ను అడిగినా ఎలాంటి సమాధానం చెప్పడం లేదన్నారు. వసతిగృహంలో ఇంత అవినీతి జరుగుతున్నా ఏ నెలా ఆ నెలా ఎందుకు తనిఖీలు నిర్వహించడం లేదని అధికారి ఇన్‌చార్జి ఏఎస్‌డబ్లుఓ ఆర్.భిక్షంను ప్రశ్నించగా ఎలాంటి సమాధానం చెప్పలేదని ఏసీబీ డీఎస్పీ జగదీష్‌చందర్ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి చేస్తున్నట్లు తెలిస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందిస్తే వారి పేరు గోప్యంగా ఉంచుతామని, అంతేకాకుండా ఏసీబీ తెలంగాణ ట్విట్టర్, ఫేస్‌బుక్ ద్వారా తెలపాలని అన్నారు. ఆయన వెంట ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ నిమ్మల శివశంకర్‌రెడ్డి, జిల్లా లీగల్ మెట్రాలజి అధికారి వల్లపు శ్రీనివాసులు, జూనియర్ ఆడిటర్ పెరిక ప్రసన్నకుమార్, శానిటరి ఇన్‌స్పెక్టర్ నంద్యాల ప్రదీప్‌రెడ్డిలు ఉన్నారు.

## అమ్మవారి సేవలో కర్ణాటక మంత్రి



**ప్రజాపక్షం/ఉండవెల్లి:** దక్షిణ కాశిగా ప్రసిద్ధిగాంచిన జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను శుక్రవారం ఉదయం 11 గంటలకు కర్ణాటక రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రివర్యులు ఎన్ఎస్ బోసురాజు దంపతులు ఆలయాలను దర్శించుకున్నారు. దేవాలయము కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి కార్యనిర్వాహణాధికారి దీప్తి, మంత్రివర్యులకు మాజీ ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఆలయాలోను అభిషేకాలు చేపట్టి పూజా కార్యక్రమాలు ఘనగా నిర్వహించారు. కర్ణాటక మంత్రివర్యులు ఎన్ ఎస్‌బోసురాజు దంపతులను మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ దంపతులను మార్కెట్ యార్డు చైర్మన్ దొడ్డి స్వామి, వైస్ చైర్మన్ కుమార్ కార్యకర్తలు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆలయాల విశిష్టత ప్రత్యేక శిల్పాలను గూర్చి అర్చకులు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేష్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే సంపత్ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బంగారం చోరీ కేసులో మరో నిందితుడి అరెస్టు

### 25తులాల బంగారు ఆభరణాలు.. రూ.4,84,500 నగదు స్వాధీనం.. పశ్చిమబెంగాల్‌లో నిందితుడిని అరెస్టు జిల్లా ఎస్‌పి నరసింహ వెల్లడి



**ప్రజాపక్షం/సూర్యాపేట :** సూర్యాపేట పట్టణంలోని సాయి సంతోషి జ్యూలరీ షాపులో జరిగిన దొంగతనం కేసులో మరో నింధితుడిని పశ్చిమ బెంగాల్‌లో పోలీసులు అరెస్టు చేసి అతని నుండి 25తులాల బంగారు ఆభరణాలు, రూ.4,84,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను జిల్లా ఎస్‌పి కె నరసింహ శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. జూలై 21వ తేదీన సాయి సంతోషి జ్యూలరీ షాపులో బంగారం దొంగతనం జరగగా 2.5 కేజీల బంగారం, కొంత నగదు దొంగతనానికి గురైనట్లు షాపు యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దొంగతనంలో ఏడుగురు నింధితులు ఉన్నట్లు గుర్తించారు. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు నలుగురు నింధితులను అరెస్టు చేశారు. పట్టుబడ్డ వారి నుండి బంగారం, డబ్బులను రికవరీ చేస్తూ వస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే ఖమ్మంకు చెందిన యశోద నుండి 14 తులాల బంగారం, పశ్చిమ బెంగాల్‌లో మాలిక్ మొల్ల నుండి సుమారు రూ.55లక్షల విలువైన 554 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.87 వేల నగదు, ఖమ్మంలో అమర్‌బట్ నుండి రూ.5వేల నగదుతో పాటు పశ్చిమ బెంగాల్‌లో జహీముద్దీన్ నుండి రూ.25లక్షల విలువైన 25 తులాల బంగారు ఆభరణాలు, రూ.4,85,500 నగదును ఇప్పటి వరకు రికవరీ చేసినట్లు వివరించారు. మిగతా నింధితులను త్వరలో అరెస్టు చేస్తామని చెప్పారు. ఈ కేసును చేధించడంలో ప్రతిభ కనబర్చిన సూర్యాపేట పట్టణ సిఐ వెంకటయ్య, సిసిఎస్ సిఐ శివకుమార్, సైబర్ సెక్యూరిటి ఇన్‌స్పెక్టర్ లక్ష్మి నారాయణ, సిసిఎస్ ఎస్ఐ హరికృష్ణ, సూర్యాపేట పట్టణ, పెన్‌పహాడ్ ఎస్ఐలు శివతేజ, గోపికృష్ణ, మిగిలిన సిబ్బందిని అభినందించి రివార్డులను అందజేశారు.

## అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం

### మాజీ మంత్రి జగదీష్ రెడ్డి



**ప్రజా పక్షం/ నల్లగొండ టౌన్:** అసెంబ్లీ సమావేశంలో ఉద్యోగుల భృతి కోసం, నిరుద్యోగుల జాబ్ క్యాలండర్ కోసం, విద్యార్థినుల స్కూటీల కోసం, రైతుల రుణమాఫీ, రైతు భరోసా, యూరియా, కరెంటు కోతలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నల్లగొండలోని కంచర్ల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ వరదలపై ప్రభుత్వానికి సోయి లేదని సియం పాత పద్ధతుల్లోనే రోత మాటలు మాట్లాడుతున్నాడని ఆరోపించారు. మంత్రులకు రివ్యూ చేయాలనే సోయి లేదని గోదావరి, కృష్ణాలో వందల టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తుందని జిల్లా కేంద్రంలోని ఉదయసముద్రం రి జర్వాయర్లలో లో నీరు లేదని జిల్లా మంత్రికి ఏమాత్రం సోయలేదు అన్నారు.ఓ వైపు భారీ వర్షాలు మరోవైపు యూరియా కోసం రైతుల పడిగాపులు కాస్తున్నారనిఅసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం అన్నారు.కాళేశ్వరం నివేదిక అసెంబ్లీలో పెడితే మాకేం ఇబ్బంది లేదని ఒరిజినల్ నివేదికను బహిరంగ పర్చాలని డిమాండ్ చేస్తున్నామని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ మోసం బైట పడటంతో మరో డ్రామాకు తెర తీస్తుందన్నారు. ఓ వైపు వర్షాలు, వరదలు వస్తుంటే సమగ్రంగా లేని ఓటర్ లిస్ట్ లను పెట్టి గందరగోళం చేస్తున్నారని అన్ని ఓటర్ లిస్టును గ్రామాల్లో బహిరంగ పరిచి అన్ని అభ్యతరాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, నలబోతు భాస్కరరావు, మాజీ కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, రావుల శ్రీనివాస్ రెడ్డి, మారగోని గణేష్, పట్టణ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# వీడిన రమేష్ హత్య కేసు... తన స్థలంలో పడుకున్నందుకే హత్య!

### కర్ణాటక రాష్ట్రానికి చెందిన షేక్ సిరాజ్ హంతకుడు 24 గంటలు గడవక ముందే హత్య కేసును ఛేదించిన వన్ టౌన్ పోలీస్ బృందం : నల్లగొండ డిఎస్‌పి



**ప్రజాపక్షం/ నల్లగొండ:** నల్లగొండ పట్టణంలో సంచలనం సృష్టించిన హత్య కేసును 24 గంటలు గడవకముందే వన్ టౌన్ పోలీసులు కేసును సేదించి నిందితుని అరెస్టు చేశారని నల్లగొండ డిఎస్‌పి కె.శివరాంరెడ్డి కేసు వివరాలను వెల్లడించారు . శుక్రవారం నల్లగొండ పట్టణంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి మాట్లాడుతూ ఈనెల 27న నల్లగొండ పట్టణంలో అర్ధరాత్రి జరిగిన హత్య సంచలనము అయిన కేసులో వన్ టౌన్ పోలీసులు 24 గంటల్లోపే నిందితుడుని సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా గుర్తించి అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 28న ఉదయం 6 గంటల సమయంలో స్థానికుల సమాచారం మేరకు, ప్రతిక్ రెడ్డి జూనియర్ కాలేజ్ పక్కన ఉన్న అన్నపూర్ణ క్యాంటీన్ వద్ద నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన చింత కింది రమేష్ నిద్రిస్తున్న సమయంలో బండరాయితో తల పై మోది చంపిన విషయంలో రమేష్ బావ భూష్పాక వెంకటయ్య పిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం మూడు బృందాలుగా ఏర్పడి మర్డర్ కేసును సేదించే క్రమంలో క్లూటిమ్స్ సిబ్బంది సాయంతో నేర స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ లభించిన సమాచారం ఆధారాలతో చుట్టుపక్కల ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌లతో నేరస్తుడిని గుర్తించడం జరిగిందని తెలిపారు.నిందితుడు కర్ణాటక రాష్ట్రానికి చెందిన షేక్ సిరాజ్(55) నెల రోజుల క్రితం ఇతనికి తెలిసిన హుస్సేన్ అనే వ్యక్తి దగ్గర లారీ క్లీనర్ గా పని చేస్తూన్నాడని ఒక రోజు లోడ్ తీసుకొని నల్లగొండ నుండి పోతున్న సమయంలో డ్రైవర్ తో గొడవపడగా, డ్రైవర్ లారీ నుండి దింపేసి వెళ్ళిపోయాడని తెలిపారు. అప్పటి నుండి నల్లగొండ పట్టణంలో ఉంటూ, అన్నపూర్ణ క్యాంటీన్ వద్ద ఐదు రూపాయల భోజనం చేస్తూ చుట్టుపక్కల అడుక్కుంటూ క్యాంటీన్ వద్దే పడుకున్నాడు. ఈనెల 27న రాత్రి 10 గంటల సమయంలో సిరాజ్ పడుకునేటటువంటి స్థలంలో చింతకింది రమేష్ నిద్రిస్తున్నడంతో తను రోజు నిద్రించే ప్లేస్ విషయంలో గొడవకు దిగి నిద్రిస్తున్న రమేష్‌ని గమనించి పక్కనే ఉన్న మొలదేలిన ఒక గ్రానైట్ రాయిని తీసుకోని రెండు చేతులతో మృతుడి తలపై బలంగా కొట్టి చంపి రాయిని దొరకకుండా కాలేజీ గోడ వెనక విసిరేసి అక్కడ నుండి పారిపోయినట్లు నిందితుడు సిరాజ్ విచారణలో నేరం ఒప్పుకున్నాడని తెలిపారు. అతడు నేరానికి ఉపయోగించిన బండ రాయిని చూపించగా అట్టి రాయి స్వాధీనం చేసుకొని అతడిని కోర్టు ముందు హాజరపరచడం జరిగిందని తెలిపారు.ఈ కేసును వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో 24 గంటల్లో సేదించినందుకు ఎస్ఐ వెంకట్ నారాయణ, ఏఎస్ఐ వెంకట్ యాదవ్,సిబ్బంది రబ్బాని, షకీల్, శ్రీకాంత్, శంకర్, జానకి రాములు, సైదులు ని అభినందించారు.

## అభ్యంతరాలు తెలపాలి : కలెక్టర్



**ప్రజాపక్షం/నల్లగొండ:** గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా రూపొందించి ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితా, ముసాయిదా పోలింగ్ కేంద్రాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 30 లోగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నీ రాజకీయ పక్షాల ప్రతినిధులతో కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో గ్రామపంచాయతీ వార్డుల వారీగా ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితా తయారీ, ప్రచురణ, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ పై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 28 న సంబంధిత ఎంపీడీవోల ద్వారా మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాలు, ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందని, ఈ ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాలపై రాజకీయ పార్టీలు అభ్యంతరాలను ఈ నెల 28 నుండి 30 వరకు సమర్పించవచ్చని, వచ్చిన అభ్యంతరాలను ఈనెల 31న పరిశీలించి, పరిష్కరించడం జరుగుతుందని, తుది ఓటరు జాబితాను సెప్టెంబర్ 2న ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 869 గ్రామ పంచాయతీలు ఉండగా, 7494 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం 10 లక్షల 73,506 మంది ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో 600 ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైతే ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసే అధికారం ఉంటుందని వివరించారు.ఈ సమావేశానికి బిఆర్ఎస్ నుండి కంచర్ల భూపాల్ రెడ్డి ,మల్లికార్జున్, పంకజ్ యాదవ్, పిచ్చయ్య, బిజెపి నుండి లింగస్వామి, బిఎస్పి నుండి యాదగిరి, టిడిపి తరపున రఫీక్, సిపిఐఎం తరపున హాజరైన నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి సైదిరెడ్డి ,ఆమ్ ఆద్మీ పార్టీ నుండి ఎస్‌కె అన్సారి పాల్గొన్నారు.

# రీల్

## 'జటాధర'లో శిల్పా శిరోద్కర్

సుధీర్ బాబు, బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. ఈ ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. ఇటీవల రిలీజ్ అయిన టీజర్ నేషనల్ వైడ్‌గా వైరల్ అయ్యింది. మూవీ మేకర్స్ ఒక కీలకమైన కొత్త క్యారెక్టర్‌ని ఇంట్రడ్యూస్ చేశారు. శోభగా శిల్పా శిరోద్కర్‌ని పరిచయం చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో ఆమె బ్లాక్ చీర కట్టుకుని, హోమగుండం ముందు కూర్చొని కనిపించారు. ఆ పోస్టర్ మొత్తం తాంత్రిక శక్తులని సింబలైజ్ చేస్తోంది. శిరోద్కర్ ఇచ్చిన ఇంటెన్స్, సీరియస్ ప్రెజెన్స్ సినిమా సూపర్‌నాచురల్, స్పిరిచువల్ టోన్‌కి పర్ఫెక్ట్‌గా సూట్ అయింది.



## తమిళంలో రాజ్ తరుణ్ ఎంట్రీ



'గోలీసోడా', గోలీసోడా2 చిత్రాల దర్శకుడు,ప్రముఖ కెమెరామెన్ విజయ్ మిల్టన్ దర్శకత్వంలో తాజాగా ఓ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ద్వి భాషా చిత్రగా తెరకెక్కుతోన్న ఈ సినిమాలో రాజ్ తరుణ్ కథానాయకుడు. ఆయన చిత్రంతో తమిళంలోకి ఎంట్రీ ఇస్తున్నారు. రఫ్ నోట్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'గాడ్స్ అండ్ సోల్జర్'గా టైటిల్‌ని ఫిక్స్ చేసి ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ టీజర్‌ను విడుదల చేశారు. ప్రముఖ తమిళ కథానాయకులు విజయ్ సేతుపతి, విజయ్ ఆంటోని, ఆర్యలతో పాటు విశ్వక్‌సేన్ తమ ఎక్స్ అకౌంట్ వేదికగా టైటిల్‌ను ట్విట్ చేసి శుభాకాంక్షలు అందజేశారు. దర్శకుడు విజయ్ మిల్టన్ మాట్లాడుతూ గోలీసోడాలోని రఫ్‌నెస్‌ను, న్యూ చాప్టర్‌లో ఈ సినిమాలో ఆడియన్స్ చూడబోతున్నారు. ఈ టైటిల్ టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



## రాజేశ్వరి కుటుంబానికి ఆపద్బాంధవుడు

**మెగాస్టార్ చిరంజీవిని కలవడానికి సైకిల్‌పై వచ్చిన అభిమాని**

మహోన్నతమైన వ్యక్తిత్వం, యెనలేని సేవాతత్వంతో కోట్లాది మంది అభిమానుల గుండెల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించిన మెగాస్టార్ చిరంజీవి మరోసారి తన మానవత్వాన్ని చాటారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఆదోని పట్టణానికి చెందిన చిరంజీవి వీరాభిమాని రాజేశ్వరి, మెగాస్టార్‌ని కలవాలనే కోరికతో సైకిల్‌పై హైదరాబాద్‌కు సాహసోపేత ప్రయాణం చేశారు. ఎన్నో శారీరక, మానసిక సవాళ్లు ఎదురైనా చిరంజీవిపై వున్న అపారమైన అభిమానమే ఆమెను విజయవంతంగా ముందుకు నడిపింది. ఈ విషయం తెలుసుకున్న మెగాస్టార్ చిరంజీవి, రాజేశ్వరిని హృదయపూర్వకంగా నివాసానికి ఆహ్వానించారు. ఆమె అంకితభావానికి, తనను చేరుకోవడానికి చేసిన కృషికి చలించిపోయిన చిరు, ఒక చిరస్మరణీయ జ్ఞాపకాన్ని ఇచ్చారు. ఆ సందర్భంలో రాజేశ్వరి, మెగాస్టార్‌కి రాఖీ కట్టగా, ఆమెకు ఆశీస్సులు అందించి అందమైన సాంప్రదాయ చీరను బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా రాజేశ్వరి కుటుంబ విషయాలను చిరంజీవి అడిగి తెలుసుకున్నారు. రాజేశ్వరి పిల్లల విద్య కోసం, వారి భవిష్యత్‌లో వెలుగు నింపడం కోసం పూర్తి స్థాయి ఆర్థిక సహాయం అందించనున్నట్లు చిరంజీవి హామీ ఇచ్చారు. ఉన్నత చదువులు చదివిస్తానని చెప్పారు. తన అభిమానులను కేవలం అభిమానులుగానే కాక, కుటుంబ సభ్యుల్లా చూసుకునే చిరంజీవి గొప్ప మనసుకు ఇది మరొక ఉదాహరణగా నిలిచింది. సినిమాల్లోనే కాదు, నిజ జీవితంలో కూడా చిరంజీవి మెగాస్టార్ అని నిరూపించుకున్నారు.

## విశాల్, సాయి ధన్సికల నిశ్చితార్థం

విశాల్, సాయి ధన్సిక నిశ్చితార్థం శుక్రవారం ఘనంగా జరిగింది. విశాల్, ధన్సిక గత కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. విశాల్, ధన్సిక ఇద్దరూ కూడా స్టేజ్ మీదే తమ ప్రేమ, పెళ్లికి సంబంధించిన విషయాల్ని ప్రకటించారు. ముందు చెప్పినట్టుగానే ఆగస్ట్ 29న ఈ ఇద్దరి పెళ్లికి అడుగులు పడ్డాయి. కుటుంబ సభ్యుల సమక్షంలో విశాల్, సాయి ధన్సికల నిశ్చితార్థం ఘనంగా జరిగింది. కుటుంబ సభ్యుల సమక్షంలో మా ఎంగేజ్మెంట్ ఘనంగా జరిగింది.. అందరి ఆశీర్వాదం మాకు కావాలి అంటూ సోషల్ మీడియాలో విశాల్ తాజాగా సోషల్ మీడియాలో కోరారు. ఇక త్వరలోనే పెళ్లికి సంబంధించిన ఇతర వివరాల్ని విశాల్ ప్రకటించనున్నారు.



## 'వేదవ్యాస్' షూటింగ్ ప్రారంభం




తెలుగు చిత్ర పరిశ్రమలో ఎన్నో ఘన విజయాలను అందించిన దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి 43వ సినిమా 'వేదవ్యాస్' హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్‌లో ప్రారంభమైంది. తెలంగాణ ఎఫ్‌డీసి చైర్మన్, నిర్మాత దిల్ రాజు, డైరెక్టర్స్ ఎస్వీ, వివి నాయక్, అనిల్ రావిపూడి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ చిత్రాన్ని కె.అచ్చిరెడ్డి సమర్పణలో సాయిప్రగతి ఫిలింస్ బ్యానర్ పై ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ పార్టీ నేత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో సౌత్ కొరియా నటి జున్ హ్యాన్ జీ హీరోయిన్‌గా పరిచయం అవుతోంది. ఎస్వీ కృష్ణారెడ్డి. చిత్ర ప్రారంభోత్సవం సందర్భంగా హీరోయిన్ జున్ హ్యాన్ జీని ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్‌డిసి చైర్మన్ దిల్ రాజు 'హలో కంగ్రాట్యులేషన్స్ అండ్ వెల్‌కమ్ టు టాలీవుడ్ అంటూ బొకే అందించగా ఆమె 'థాంక్యూ సర్' అనటాన్ని ముహూర్తపు షాటుగా చిత్రీకరించారు. కాగా ఈ ముహూర్తపు షాట్ కు దర్శకుడు వివి వినాయక్ క్లాప్ ఇవ్వగా, దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా, ప్రముఖ నిర్మాత జెమినీ కిరణ్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ పూర్తి చేస్తామని చిత్ర సమర్పకులు అచ్చిరెడ్డి చెప్పారు. ఇది తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి అన్నారు. కృష్ణారెడ్డి సినిమాలు నచ్చి ఆయనతో సినిమా నిర్మిస్తున్నానని నిర్మాత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తెలిపారు. విలన్‌గా చాలా సెర్చ్ చేసి మంగోలియన్ ఆర్టిస్ట్‌ను సెలెక్ట్ చేసుకున్నాం అని చెప్పారు. జున్ హ్యాన్ జీ, మురళీ మోహన్, సుమన్, సాయికుమార్, మురళీ శర్మ, అజయ్ ఘోష్, రఘుబాబు, పృథ్వీ, రాజశ్రీ నాయర్, విద్యుల్లేఖ రామన్, దేవి శ్రీ, నవీనా రెడ్డి, ఐమ్యాక్స్ వెంకట్, బేబి సహస్రశ్రీ, మాస్టర్ మురారి, మాస్టర్ మోక్షజ్ఞ, మాస్టర్ రాయన్ నటిస్తున్నారు.

## ధర్మవరం పోస్టర్ విడుదల



'ధర్మవరం' చిత్రంలో రాజ్ వేంకటాచ్చ హీరోగా నటించడంతో పాటు కథ, దర్శకత్వం వహించి, ఓ విభిన్నమైన కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. కథానాయకుడిగా తన అద్భుతమైన నటనతో పాటు దర్శకుడిగా తన ప్రత్యేకమైన ముద్రను వేసేందుకు రాజ్ వేంకటాచ్చ ప్రయత్నిస్తున్నారు.ప్రధాన పాత్రల్లో అజయ్, నవీన్ రెడ్డి, సంయోగీత, ఏశాన్ ఖాన్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అనిల్ రావిపూడి మాట్లాడుతూ ధర్మవరం పోస్టర్ చాలా బాగుంది. రాజ్ వేంకటాచ్చ హీరోగా, దర్శకుడిగా చేస్తున్న ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుందని నమ్ముతున్నాను అన్నారు. ధర్మవరం సినిమాను త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

## 'గప్ చుప్ గణేశా' ఫస్ట్ లుక్ ఆవిష్కరణ

కేఎస్ ఫిలిం వర్క్స్ బ్యానర్‌పై సూరి ఎస్ దర్శకత్వంలో కేఎస్ హేమ్రాజ్ నిర్మాతగా రోహన్, రిదా జంటగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం 'గప్ చుప్ గణేశా'. ఈ చిత్రానికి శ్రీ తరుణ్ సంగీతాన్ని అందించగా అంగత్ కుమార్ సినిమాటోగ్రాఫర్ గా పని చేశారు. ఈ చిత్రంలో అంబటి శ్రీనివాస్, గద్దం నవీన్, అశోక్ వర్ధన్, సోనాలి పాణిగ్రహి, కిషోర్ మారిశెట్టి తదితరులు కీలకపాత్రలో పోషించారు. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ దామోదర్ ప్రసాద్ ఈ చిత్ర ఫస్ట్ లుక్ ట్రైలర్ లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్ర నిర్మాత హేమ్రాజ్, దర్శకుడు సూరి ఎస్, నటుడు రోహన్ పాల్గొన్నారు. రోహన్, రిదా, అంబటి శ్రీనివాస్, గద్దం నవీన్, అశోక్ వర్ధన్, సోనాలి పాణిగ్రహి, కిషోర్ మారిశెట్టి తదితరులు నటించారు.




## 'రెవెన్యూ' తిమింగలాలు

(మొదటి పేజీ తరువాయి)

ఎసిబి అధికారులు వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో దాడులు జరిపారు. ఖిలా వరంగల్ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, వీణవంక మండలం చల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి కుంభం నాగరాజు అనే అవినీతి 'రెవెన్యూ' తిమింగలాలు ఎసిబి వలకు చిక్కాయి. వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ తహసీల్దార్ బండి నాగేశ్వర్‌రావు ఇళ్లపై అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులు నిర్వహించిన దాడుల్లో పట్టుబడ్డాడు. హన్మకొండలోని చైతన్యపురి, ఆయన స్వస్థలం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఇండ్లపై ఏకకాలంలో ఎసిబి బృందాలు దాడులు నిర్వహించాయి. శుక్రవారం ఉదయం ఈ దాడులు మొదలయ్యాయి. ఖిలావరంగల్ మండల తహసీల్దార్ కార్యాలయంలోనూ సోదాలు చేపట్టారు. ఖిలావరంగల్ తహసీల్దార్ ఆఫీసులోని సిబ్బందిని విచారించడంతో పాటు రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అలాగే ఖమ్మం జిల్లాలో తహసీల్దార్ నాగేశ్వర్‌రావుకు ఒక భవనం, కోళ్ల ఫారమ్ ఉన్నట్లు చెబుతున్నారు. దీంతో అక్కడ కూడా ఎసిబి అధికారులు దాడులు జరిపారని తెలిసింది. కాగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న బండి నాగేశ్వర్ రావుపై అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించడం రెవెన్యూ శాఖలో కలకలం రేపుతోంది. ఖిలావరంగల్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న నాగేశ్వర్‌రావు గతంలో హసన్ పర్తి, కాజీపేట మండలాల తహసీల్దార్‌గా కూడా పనిచేశారు. కాగా ఈ దాడులలో తహసీల్దార్ బండి నాగేశ్వర్‌రావుకు చెందిన రూ.1.15 కోట్ల ఇల్లు, రూ.1.143 కోట్ల విలువైన 17.10 ఎకరాల వ్యవసాయ భూమి,రూ.24 లక్షల బంగారు ఆభరణాలు,రూ.35 లక్షల రెండు ఫోర్ వీలర్స్,రూ.3 లక్షల విలువైన రిస్ట్ వాచీలు సహా మొత్తం రూ.5 కోట్ల విలువైన ఆస్తులున్నట్లు ఎసిబి అధికారులు గుర్తించారు.

### రెడ్‌హ్యాండెడ్‌గా...చల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు

లంచం తీసుకుంటూ ఎసిబికి వీణవంక మండలంలోని చల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి కుంభం నాగరాజు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. నిర్మాణం జరిగిన ఇంటికి నెంబర్ ఇవ్వడానికి నాగరాజు ఒక వ్యక్తిని లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఎసిబిని ఆశ్రయించాడు. ఎసిబి డిఎస్‌పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో శుక్రవారం చల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. డిఎస్‌పి విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారి ఎవరు లంచం డిమాండ్ చేసినా '1064' నెంబర్‌కు వెంటనే సమాచారం అందించాలని , బాధితుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. చల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎసిబికి పట్టుబడ్డాడని తెలుసుకున్న గ్రామస్తులు పంచాయతీ కార్యాలయానికి చేరుకుని టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు.

## మొదటి ప్రమాద హెచ్చరిక

(మొదటి పేజీ తరువాయి)


ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచన చేశారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరికి మరో సారి వరద తాకిడి పెరిగింది. గోదావరిపై ఉన్న ప్రాజెక్టులు నిండుకుండను తలపిస్తున్నాయి. ఎగువ నుండి ప్రాజెక్టుల్లో వరద నీరు చేరుకోవడంతో దిగువకు విడుదల చేస్తున్నారు. మహారాష్ట్రాలో పెద్ద ఎత్తున వర్షాలు పడుతుండటంతో పాటు గోదావరి పరివాహకజిల్లాల్లో వర్షపు నీరు ముంచెత్తడంతో ఆ నీరంతా గోదావరిలో వచ్చి కలుస్తోంది. మరోప్రక్క ప్రాణహిత, ఇంద్రావతి నదులు సైతం పొంగి పొర్లుతూ నదిలో కలుస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో పడుతున్న వర్షాలకు తెలంగాణ రాష్ట్రంలోని చర్ల మండలంలో గల తాలిపేరు ప్రాజెక్టులోకి భారీ వర్షపునీరువచ్చి చేరుతుండటంతో ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువనున్న గోదావరి నదిలోనికి విడుదల చేస్తున్నారు. తద్వారా క్రమంగా భద్రాచలం వద్ద వరద తాకిడి పెరుగుతోంది. ఈ వరద క్రమేపీ పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలుపుతున్నారు.

ఈనెల 21వ తేది మూడవ ప్రమదాహెచ్చరిక చేరువలో51.09 అడుగుల వరద ప్రవహించినంది. అక్కడి నుండి క్రమంగా తగ్గతూ వచ్చింది. 22వ తేదిన 48 అడుగులకు ప్రవహించడంతో అధికారులు 2వ ప్రమాద హెచ్చరిక కొనసాగించారు. అదే రోజు సాయంత్రం వరకు 43 అడుగుల దిగువకు చేరుకోవడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరికతో పాటు మొదటి ప్రమాద హెచ్చరికను సైతం ఉపసంహరించారు. అక్కడ్నుండి క్రమేపీ తగ్గుతూ వచ్చిన గోదావరి నది గత గడిచిన మూడు రోజుల నుండి పడుతున్నవర్షాల కారణంగా మరోసారి పెరుగుతోంది. 29వ తేది సాయంత్రం 42 అడుగుల చేరుకుని రాత్రి కడపటి వార్తలు అందే వరకు మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 43 అడుగుల దాటి ప్రవహిస్తుండటంతో అధికారులు తొలి ప్రమాద హెచ్చరికను వారం రోజుల్లో మరో సారి ఎగురవేశారు. ఎగువన వరద ప్రవాహం పెద్ద ఎత్తున ఉడటంతో గోదావరికి మరిత వరద పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో అధికారులు లోతట్టు ప్రాంతాలను అప్రమత్తం చేస్తున్నారు. గోదావరి తీరంలో గజీతగాళ్లతో పాటు డిడిఆర్‌ఎఫ్ బృంధాలు, నాటు పడవలు సిద్ధం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో నదీ తీరంలో చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.



శాసన సభా సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చేందుకు బిఆర్‌ఎస్‌ఎల్‌పికి అవకాశం కల్పించాలని బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలు కె.పి.వివేకానంద, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ ఎంఎల్‌సి శేరిసుభాష్ రెడ్డి, బిఆర్‌ఎస్‌ఎల్‌పి కార్యాలయ కార్యదర్శి ఎం.రమేష్ కుమార్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం సమర్పించారు.

## రేపు ప్రొ.ఎస్వీకి గిడుగు జాతీయ జీవన సాఫల్య పురస్కారం



ప్రజాపక్షం/హైదరాబాద్: 'సుప్రసిద్ధ కవి, విమర్శకులు, పరిశోధకులు, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణకు తొలి తెలుగు భాషా శాస్త్రవేత్త, వ్యావహారిక భాషా ఉద్యమకారుడు గిడుగు రామ్మూర్తి పంతులు జాతీయ జీవన సాఫల్య పురస్కారాన్ని ఆదివారం రవీంద్ర భారతిలో ప్రదానం చేయనున్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా ప్రతియేటా ప్రతి భావంతులైన కవులకు, సాహితీవేత్తలకు అందజేసే గిడుగు జాతీయ జీవన సాఫల్య పురస్కారానికి ఈయేడాది ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ ఎంపిక చేసినట్లు గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ అధ్యక్షులు బిక్కి కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్‌వి అన్న సంక్షిప్త నామంతో ప్రఖ్యాతులైన ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ 30 గ్రంథాలను రచించారు. మరో 34 గ్రంథాలకు సంపాదకత్వం వహించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యక్షులుగా, ఆర్ట్స్ విభాగం డీన్‌గా, ఆర్ట్స్ కళాశాల ప్రధానాచార్యులుగా బాధ్యతలు నిర్వహించిన ప్రొఫెసర్ ఎస్వీ తెలుగు విశ్వవిద్యాలయం పదవ ఉపకులపతిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. వారి హయాంలోనే బాచుపల్లిలో అత్యాధునిక సౌకర్యాలతో బాలుర వసతిగృహం నిర్మించబడిరది. 'హలో విద్యార్థీ – చలో క్లాస్‌రూం' అంటూ ఆయన ఇచ్చిన నినాదం బహుళ ప్రజాదరణ పొందింది. గతంలో ఒక పర్యాయం కేంద్ర సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ సభ్యులుగా ఉన్న ఎస్వీ ప్రస్తుతం రెండవ పర్యాయం ఆ బాధ్యతల్లో కొనసాగుతున్నారు. సరిగమలు, జీవజ్వాల, యుద్ధం జరుగుతూనే ఉంది, జీవితం ఒక ఉద్యమం, ఉద్యమం ఉద్యమమే వంటి కవితా సంపుటులను తెలుగులో ఉద్యమ గీతాలు, దృక్పథాలు, సత్యానుశీలన మొదలైన ప్రామాణిక పరిశోధన గ్రంథాలను రచించిన ఎస్వీ; దళితవాద వివాదాలు, స్త్రీవాద వివాదాలు; గ్లోబలైజేషన్ కథలు, ప్రపంచీకరణ ప్రతిధ్వని వంటి ఉత్తమ గ్రంథాలకు సంపాదకత్వం వహించారు. అనేక మంది ప్రముఖుల జీవిత చరిత్రలను గ్రంథస్తం చేశారు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ అధ్యాపక పురస్కారం, ముఖ్దూం జాతీయ పురస్కారం, శ్రీశ్రీ స్వర్ణ పతకం, తుమ్మల పురస్కారం మొదలైన 30కి పైగా సాహితీ సత్కారాలు, పురస్కారాలు పొందిన ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ సాహిత్య, సాంస్కృతిక, పరిశోధన, పరిపాలనారంగాలకు చేస్తున్న విశిష్టమైన కృషికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నామని బిక్కి కృష్ణ తెలిపారు.

## విజిలెన్స్ డిజిగా విక్రమ్‌సింగ్ మాన్



ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ విజిలెన్స్ కొత్త డిజిగా విక్రమ్‌సింగ్ మాన్‌ను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం విజిలెన్స్ డిజిగా విధులు నిర్వహిస్తున్న కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఈ నెల 31న పదవీ విరమణ పొందనున్నారు. ఈ క్రమంలోనే విక్రమ్‌సింగ్ మాన్‌ను నియమించారు.

## పైరవీకారుల అడ్డాలు

(మొదటి పేజీ తరువాయి)

సామాన్యుల పరిస్థితి అయోమయమైంది. రాజకీయ నేతలు తమ గోడు పట్టించుకోక, అధికారులు స్పందించక ఇబ్బందిపడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు పైరవీకారులకు అడ్డాలుగా మారుతున్నాయి. పోలీస్ స్టేషన్లు కూడా ఇందుకు భిన్నంగా లేవు. సక్రమమో అక్రమమో కానీ పైరవీకారుల అవతారమెత్తిన రాజకీయ నాయకుల కనుసన్నల్లోనే ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు జరుగుతున్నాయన్నది వాస్తవం. ఏదైనా ఒక కారణం చేత పని చేయకుంటే వెంటనే పైస్థాయి నాయకుల నుంచి ఫోన్లు చేయించడం ఆనవాయితీగా మారింది. ఈ ఫోన్లకు స్పందించే అధికారులు రెండు రకాలుగా ఉన్నారు. ముందుగా అక్రమాన్ని సక్రమం చేసే క్రమంలో ఒక్కసారి ఎంఎల్‌ఎ లేదా పెద్ద నాయకునితో ఫోన్ చేయించండి ఆ ఫోన్ కాల్‌ను ఆసరాగా చేసుకుని పని చేస్తానంటూ పైరవీకారులతో ఒప్పందాలు కుదుర్చుకునే అధికారుల సంఖ్య ఇప్పుడు పెరుగుతుంది. ప్రతి పనికి ఏదో ఒక రేటు మాట్లాడుకోవడం అంతా సజావుగా జరిగిన తర్వాత పుచ్చుకోవడం అధికారులకు ఇబ్బంది లేకుండా పోతుంది. అవసరానికి తమ వద్దకు వచ్చే వారి పనుల వివరాలను తెలుసుకోవడం ఈ పనికి ఇంత ఖర్చు అవుతుందని చెప్పడం ఆ తర్వాత అధికారులతో మాట్లాడటం డీల్ ఓకే ప్రోసిడ్ అంటూ కోడ్ భాష మాట్లాడటం పరిపాటిగా మారింది. ప్రజల నుంచి వసూలు చేసిన సొమ్ము నీకు కొంత నాకు కొంత అని పంచేసుకుంటున్నారు. ఇందులో కొన్ని కార్యాలయాలను కొంత మంది అధికారులను మినహాయించాల్సి వచ్చినా వారి సంఖ్య బహు స్వల్పం. మంత్రుల కంటే ఉన్నతాధికారుల కంటే ఈ పైరవీకారులు చెప్పిన పని వెనువెంటనే అవుతుందంటే అతిశయోక్తి కాదు. ఇసుక ట్రాక్టర్లు, భూముల రిజిస్ట్రేషన్, ధృవీకరణ పత్రాలు, పోలీస్ స్టేషన్‌లో చిల్లర పంచాయతీలు ఈ పైరవీకారుల కనుసన్నల్లోనే జరుగుతుంటాయి. ఈ పైరవీకారులకు రాజకీయ ముద్ర అన్నింటికి మించి అధికార ముద్ర ఉండడంతో వీరికి ఎదురు లేకుండాపోయింది. ఏ అనుమతినైనా ఇట్టే చేస్తామంటూ చిటికెలేస్తున్నారు. కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా సామాన్యుడికి, పలుకుబడి లేని వారికి పనులు కాకపోవడంతో చివరకు పైరవీకారులనే ఆశ్రయిస్తున్నారు. ఇటీవల రిజిస్ట్రేషన్లకు సంబంధించి కంప్యూటర్ సెంటర్లే కీలక పాత్ర పోషిస్తున్నాయి. భూములైనా, ప్లాట్లు అయినా ఒప్పందమంతా కంప్యూటర్ సెంటర్లలోనే జరిగిపోతుంది. సాయంత్రానికి అధికారులకు చేరిపోతున్నాయి. ఇటీవల కాలంలో ఏసిబి దాడులు ఉధృతంగా జరుగుతుండడంతో లంచాలకు అలవాటుపడిన అధికారులు మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గడిచిన ఏడాదిగా ఈ పైరవీకారుల జోరు మరింత పెరిగింది. ఇందులో ఇందిరమ్మ ఇండ్లకు కూడా మినహాయింపు లేకుండా వసూళ్లు చేశారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఇక కొందరైతే తామే ఎంఎల్‌ఎలుగా చెలామణి అవుతూ పనులు చక్కదిద్దుతున్నారు. మిగిలిన రాజకీయ పార్టీల విజ్ఞప్తులను అధికారుల దరి చేరనివ్వడం లేదు. తాము చెప్పిందే చేయాలి లేకుంటే బదిలీయే అన్న హెచ్చరికలు తరచూ వినవస్తున్నాయి. గత ప్రభుత్వంలో కొందరు ఇదే రీతిగా వ్యవహరించి తాము ఉన్న పార్టీని ఆ పార్టీ నేతలను భ్రష్టు పట్టించారు. ఇప్పుడు అదే కథ పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంది. ఖమ్మం జిల్లాలో ఓ ప్రజాప్రతినిధి ఇటువంటి పైరవీకారులపై కొరడా ఝుళిపించడమే గాక తనతో తిరగవద్దని తన కార్యాలయానికి రావద్దని హెచ్చరిక చేసినట్లు ప్రజలు చెప్పుకుంటున్నారు. అయినా ప్రజాప్రతినిధుల ముసుగులో కుటుంబ సభ్యులు పైరవీలు కొనసాగుతున్నాయన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ విషయం సదరు ప్రజాప్రతినిధి దృష్టికి ఇంకా వెళ్లలేదని తెలుస్తుంది. కొందరు అధికారులు ఆ ప్రజాప్రతినిధి కుటుంబ సభ్యునికే భూ పరిష్కార బాధ్యతను అప్పగించినట్లు తెలుస్తుంది. మిగిలిన నియోజక వర్గాల్లో మాత్రం పైరవీల జోరు మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లుతుంది. సంక్షేమం, అభివృద్ధి, ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన పనుల విషయంలో పైరవీకారుల జోరును తగ్గించకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పకపోవచ్చు.




Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com